ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 06.06.2025 | సంపుటి :11 సంచిక : 318 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# ఉద్యోగులకు రెండు డీఏలు

- చెల్లించాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయం
- ఉద్యోగుల ఆరోగ్య బీమాకు సంబంధించి ట్రస్ట్ ఏర్పాటు
- కొత్తగూడెంలోని ఎర్త్ సైన్స్ వర్సిటీకి మన్మోహన్‌సింగ్ పేరు
- హెూమ్ విధానంలో రోడ్ల ఆధునికీకరణ
- సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు
- మీడియాకు వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన తెలంగాణ మంత్రివర్గం ఉద్యోగుల డిమాండ్లపై ప్రధానంగా చర్చించింది. దాదాపు ఐదున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో.. ఉద్యోగుల సమస్యలపై అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక, డీఏ, ఆరోగ్య భద్రత పెండింగ్ బిల్లుల కార్యాచరణపై చర్చించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

మిగతా 2లో..



# పర్యావరణాన్ని పరిరక్షించాలి

### కాలుష్య నియంత్రణకు కట్టుబడండి

### ప్లాస్టిక్ ఉపయోగం తగ్గించండి: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరపున ఒక

మిగతా 2లో..

# ప్రజాగ్రహం ఘటనలో జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసు



'జనంసాక్షి' దినపత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్

### పెద్దధన్వాడ ఘటనా స్థలిలో లేకపోయినా అక్కసుతో యాజమాన్యం ఫిర్యాదు

### ఖండించిన జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు

*హైదరాబాద్, జూన్ 5 (జనంసాక్షి):* పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పెల్లుబికిన ప్రజాగ్రహం కేసులో జనంసాక్షి పత్రికా సంపాదకులు ఎంఎం రహమాన్‌పై అక్రమ కేసు పెట్టడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గత పదినెలలుగా గ్రామస్తుల ఆందోళనలు, వారికి సంఘీభావంగా అనేక కథనాలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 'జనంసాక్షి' మద్దతు తెలిపింది. అయితే బుధవారం రోజున పనులు చేపడుతున్నారనే సమాచారంతో నిరసన తెలిపేందుకు వచ్చిన గ్రామస్తులపై ఫ్యాక్టరీ ప్రైవేటు సైన్యం (బౌన్సర్లు) దాడి చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు అక్కడి సామాగ్రి ధ్వంసం చేయడంతో పాటు కంటైనర్‌కు నిప్పుపెట్టారు. ఈ నేపథ్యంలో 40 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు 12 మందిని రిమాండ్‌కు తరలించారు. అయితే బుధవారం రోజున జనంసాక్షి ఎడిటర్ ఘటనా స్థలంలో లేరు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నారు. అయినప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం అక్కసుతో పెట్టిన తప్పుడు ఫిర్యాదు మేరకు రాజోలి పోలీసులు కేసు నమోదు చేశారు. పత్రికా సంపాదకుడిపై ఈ కేసు నమోదు చేయడాన్ని జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నేతలు తీవ్రంగా ఖండించారు.

### అక్రమ కేసులు సహించేది లేదు



పత్రిక ఎడిటర్‌పై వార్తా కథనాలు ప్రచురించినందుకు అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదు. ఎలాంటి పోరాటానికైనా టీయూడబ్ల్యూజే సిద్ధంగా ఉంటుంది.
**- విరహత్ అలీ, టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు**

# పెద్దధన్వాడ కేసులో 41 మంది రైతులపై కేసు



కంపెనీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్షం నాయకులు

### కంపెనీ అనుమతులు రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి
### అప్పటివరకు పోరాటం ఆగని గ్రామస్తుల స్పష్టం

రాజోలి(జనంసాక్షి) :ఇథనాల్ కంపెనీ రద్దు కోసం పోరాటం చేస్తున్న రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెట్టడం సరికాదని గ్రామస్తులు ఆరోపించారు. ఇథనాల్ కంపెనీ రద్దుకోసం జరిగిన నిరసన పోరాటంలో నిరసన కారుల పోరాట పటిమ, అంకితభావాలను సహించలేని కంపెనీ యజమాన్యం కుట్రపూరితంగా తమ అనుచరులు,

మిగతా 2లో..




**అల్లర్లు సృష్టించిన వారిపై కేసులు నమోదు చేశాం**
- ఎస్సై జగదీశ్వర్

వార్త 2లో

### రహమాన్‌పై కేసు సమంజసం కాదు





జనంసాక్షి ఎడిటర్ రెహమాన్‌పై రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. రెహమాన్ అక్కడ ప్రత్యక్షంగా లేకపోయినప్పటికీ అతన్ని ప్రధాన నిందితుడిగా నమోదు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. వెంటనే ఈ కేసును ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే గద్వాల ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడాం. కేసును ఎత్తేసే విషయంలో ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలి.
**- అల్లం నారాయణ, ఆస్కాని మారుతి సాగర్, టీయూడబ్ల్యూజే**

### రెహమాన్‌పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

చిన్న మధ్యతరహా పత్రికల సంఘం డిమాండ్

వార్త 2లో

# 'రఫేల్' విడిభాగాల తయారీ భారత్‌లోనే!

**డసో-టాటాల మధ్య కుదిరిన ఒప్పందం**

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత వైమానిక దళంలో కీలకంగా ఉన్న రఫేల్ యుద్ధవిమానాల తయారీ కోసం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్‌లు పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపాయి. ఇరు కంపెనీలు భారత్, ఇతర ప్రపంచ మార్కెట్ల కోసం రఫేల్ యుద్ధ విమానాలను సరఫరా చేయడానికి నాలుగు ప్రొడక్షన్ ట్రాన్స్‌ఫర్ ఒప్పందాలపై ఈమేరకు సంతకాలు చేశాయి. ఫ్రాన్స్ వెలుపల రఫేల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో ప్రపంచంలోనే ఇది తొలిసారి కావడం విశేషం. దేశ ఏరోస్పేస్ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో, ప్రపంచ సరఫరా గొలుసులకు మద్దతు ఇవ్వడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా డసో ఏవియేషన్ తెలిపింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న

మిగతా 2లో..



బెంగళూరు తొక్కిసలాట

# ఆర్సీబీ, కేఎస్‌సీఏపై కేసు నమోదు



**బెంగళూరు(జనంసాక్షి):** ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెందిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై బెంగళూరులోని కబ్బన్ పార్క్ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని భారతీయ న్యాయ సంహితలోని ఐదు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ కేసును దర్యాప్తు చేస్తుందని

మిగతా 2లో..

# మరో మావోయిస్టు అగ్రనేత మృతి

### ఎదురు కాల్పుల్లో సుధాకర్ కన్నుమూత

### నంబాల తరవాత నెలలోపే మరో ముఖ్యనేతను కోల్పోయిన పార్టీ

### సింహాచలంపై రూ.కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన





**చర్ల(జనంసాక్షి):** మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం మృతి చెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ, రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా పెదపాడు మండలం సత్యవోలు. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ లీడర్లు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని

మిగతా 2లో..

# నిధుల సమీకరణపై దృష్టి సారించాలి



**రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్(జనంసాక్షి):**నిధుల సమీకరణ పై అధికారులు తీవ్రంగా దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సబ్ కమిటీ సభ్యుడు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ప్రతి వారం జరుగుతుందని, తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ప్రగతిని వచ్చేవారం సమావేశంలో అంశాల వారీగా సమీక్షిస్తామని తెలిపారు. తాజా సమావేశంలో రెవెన్యూ రిసోర్స్ మొబిలైజేషన్ కు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు చెప్పిన అంశాలు, వాటి పురోగతిని నిరంతరం పరిశీలించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక అధికారిని నిర్మించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ,సి సి ఎల్ ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ , కమిషనర్లు హరిత, హరికిరణ్, విష్ణువర్ధన్, సురేంద్రమోహన్, బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఇలంబర్తి , ఆర్ వి కర్ణ న్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్‌పై దాడులపై ధీటుగా స్పందిస్తాం

### ట్రంప్‌కు స్పష్టం చేసిన పుతిన్

**మాస్కో(జనంసాక్షి):**ఉక్రెయిన్ డ్రోన్ల దాడికి తాము బదులుతీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ తనతో చాలా గట్టిగా చెప్పారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి

మిగతా 2లో..



### తన నివాసంలో 'సిందూర' మొక్క నాటిన ప్రధాని

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలోని తన అధికార నివాస ప్రాంగణంలో 'సిందూర' మొక్కను నాటారు. బంగ్లాదేశ్ విముక్తి కోసం 1971లో పాకిస్థాన్‌తో భారత్

మిగతా 2లో..

# ప్రజా సంక్షేమానికి కట్టుబడ్డాం

### పేదరిక నిర్మూలనకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాం: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో ప్రజలను పేదరికం నుంచి బయటపడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు ఆయన అభివర్ణించారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. "పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయటపడ్డారు" అని పేర్కొన్నారు. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తికానుంది.

మిగతా 2లో..



బీఆర్ఎస్ ఎమ్మెల్యే

### మాగంటి గోపీనాథ్‌కు తీవ్ర అస్వస్థత

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

**హాస్పిటల్ వెళ్లి పరిస్థితి ఆరా తీసిన హరీశ్**

**హైదరాబాద్(జనంసాక్షి):**హైదరాబాద్ నగరంలోని జూబ్లీ హిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని

మిగతా 2లో..

# వలసదారుల కోసం వేట ముమ్మరం



### అమెరికాలో ఒకే రోజు 2,200 మంది అరెస్ట్

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికాలో రికార్డు స్థాయిలో అరెస్టులు చోటుచేసుకొన్నాయి. ఒకేరోజు ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు 2,000 మందికి పైగా అరెస్టు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ట్రంప్ సహాయకులు స్టీఫెన్ మిల్లర్, హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నియోమ్ ఇటీవలే ఐసీఈ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రోజుకు 3,000 మంది వలసదారులను అరెస్టు చేయాలని చెప్పారు. మంగళవారం ఒక్కరోజే 2,200 మందిని అదుపులోకి తీసుకొన్నారని ఎన్‌బీసీ న్యూస్ పేర్కొంది. ఇది ఐసీఈ డిపార్ట్‌మెంట్ చరిత్రలోనే ఓ రికార్డ్. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
06.06.2025

## ప్రజా సంక్షేమానికి కట్టుబడ్డాం

దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## తన నివాసంలో 'సిందూర' మొక్క నాటిన ప్రధాని

చేసిన యుద్ధంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహిళా బృందం ఇచ్చిన ఈ మొక్కను..పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాటారు. అందుకు సంబంధించిన ఫొటోలను 'ఎక్స్‌' వేదికగా పంచుకున్న ఆయన ప్రత్యేక పోస్టు పెట్టారు.''బంగ్లాదేశ్‌ విముక్తి కోసం పాకిస్థాన్‌తో భారత్‌ చేసిన యుద్ధంలో కచ్‌కు చెందిన తల్లులు, సోదరీమణులు తమ వీర పరాక్రమాలను ప్రదర్శించారు. ఇటీవల నేను గుజరాత్‌లో పర్యటన చేసిన సమయంలో ఆ మహిళా బృందం నన్ను కలిసింది. అప్పుడే వారు నాకు ఈ మొక్కను అందించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటారు. ప్రధానమంత్రి నివాసంలో ఈ మొక్కను నాటే గొప్ప అవకాశం నాకు దక్కినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ మొక్క మన దేశ మహిళా శక్తి, శౌర్యం, స్ఫూర్తికి బలమైన చిహ్నంగా నిలుస్తుంది'' అని ప్రధాని మోదీ పోస్టు చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను జత చేశారు.కాగా.. పహల్గాంలో ఉగ్రవాదులు మహిళల నుదుటి సిందూరాన్ని తుడిపేశారు. ఈ ఘటన తర్వాత ప్రతీకారానికి సిద్ధమైన భారత్‌ 'ఆపరేషన్‌ సిందూర్‌' పేరుతో పాకిస్థాన్‌పై దాడులు నిర్వహించింది. ఈ క్రమంలోనే 1971 యుద్ధంలో భాగమైన మహిళా బృందం ప్రధానికి 'సిందూర' మొక్కను బహూకరించింది. మోదీ మొక్క నాటుతున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఆర్సీబీ, కేఎస్‌సీఏపై కేసు నమోదు

తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్‌ఐఆర్‌ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్‌ విచారణ జరుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ కమిషనర్‌, బెంగళూరు డిస్ట్రిక్ట్‌ మెజిస్ట్రేట్‌ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది.


**సామాన్యుడి ప్రాణం విలువ చాయ్‌ కప్పు కంటే చౌకనా?.. :హర్ష్‌ గోయెంకా**

స్టేడియం వద్ద 2.5లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1380 మంది సిబ్బంది, 13 కేఎస్‌ఆర్‌పీ ప్లాటూన్లు (325మంది సిబ్బంది)ని మోహరించి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది. 1, 6, 7, 17-21 గేట్ల వద్ద ప్రాణనష్టం జరిగినట్లు పేర్కొంది. వైద్య సహాయం వెంటనే అందించామని.. క్షతగాత్రుల్లో 50మంది అవుట్‌ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు పేర్కొంది.స్టేడియం వద్ద పోలీస్‌ సిబ్బందితో పాటు మూడు అగ్నిమాపక వాహనాలు, రెండు అంబులెన్స్‌లు, రెండు డి-స్వాట్‌ యూనిట్లు, ఒక నీటి ట్యాంకర్‌, కమాండ్‌ కంట్రోల్‌ వాహనం మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్షతగాత్రులకు వైద్య ఖర్చులన్నింటినీ భరించినట్లు తెలిపింది. అలాగే, కర్ణాటక రాష్ట్ర క్రికెట్‌ అసోసియేషన్‌ సైతం మృతులకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది.

**మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన ఆర్సీబీ**

రాయల్‌ ఛాలెంజర్స్‌ బెంగళూరు జట్టు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 11 మంది కుటుంబాలకు ఆర్థిక సాయం చేసేందుకు ఆ జట్టు యాజమాన్యం ముందుకొచ్చింది.ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ మేరకు తన అధికారిక ఎక్స్‌ పేజీలో పోస్టు చేసింది. అంతేకాకుండా ఈ ఘటనలో క్షతగాత్రులైన వారికి చికిత్స కోసం ఆర్సీబీ కేర్స్‌ పేరిట నిధులు సేకరించాలని నిర్ణయించింది. మరోవైపు మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున కర్ణాటక ప్రభుత్వం పరిహారం ప్రకటించిన సంగతి తెలిసిందే.'తొక్కిసలాట వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాం. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నాం. మా అభిమానులందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం. మీడియాలో వచ్చిన కథనాలతో ఈ ఘటన గురించి మాకు తెలిసింది. అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది. మాకు ప్రతి ఒక్కరి క్షేమం అత్యంత కీలకం. దీని గురించి తెలిసిన వెంటనే మా కార్యక్రమాలను రద్దు చేసుకున్నాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. స్థానిక అధికారులకు మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ సందర్భంగా మాకు మద్దతుగా నిలిచే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. అందరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాం'' అని ఆర్సీబీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

## పాకిస్థాన్‌ 'మేడమ్‌ ఎన్‌' ట్రాప్‌లో భారత్‌ ఇన్‌ఫ్లూయెన్సర్లు..!



న్యూఢిల్లీ(జనంసాక్షి):పాకిస్థాన్‌ నిఘా సంస్థ ఐఎస్‌ఐ (ఇంటర్‌ సర్వీసెస్‌ ఇంటెలిజెన్స్‌) కింద పనిచేసే.. ఓ మహిళా వ్యాపారవేత్త భారత ఇన్‌ఫ్లూయెన్సర్లను గూఢచర్యంలోకి లాగుతోంది .పాకిస్థాన్‌కు చెందిన నోషబ షెహజాద మసూద్‌ లాహోర్‌లో జయాన ట్రావెల్స్‌ అండ్‌ టూరిజం పేరిట ఓ సంస్థను నడుపుతోంది. షెహజాద భర్త పాక్‌ సివిల్‌సర్వీసెస్‌లో పనిచేసి రిటైర్‌ అయ్యాడు. షెహజాదకు నిఘా సంస్థ ఐఎస్‌ఐతో బలమైన సంబంధాలున్నాయి. భారత్‌కు చెందిన జ్యోతి మల్హోత్రా వంటి సోషల్‌ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు పాకిస్థాన్‌లో పర్యటించేందుకు ఆమె సాయం చేస్తోంది. ఐఎస్‌ఐ ఆమెకు పెట్టిన కోడ్‌ నేమ్‌ 'మేడమ్‌ ఎన్‌'. హిందూ, సిక్కు యాత్రికులకు పాకిస్థాన్‌లో పర్యటనలు ఏర్పాటు చేయించేది షెహజాదకు చెందిన సంస్థ ఒక్కటే. ఇది అక్కడి ప్రభుత్వానికి చెందిన ఎవాక్యూ ట్రస్ట్‌ ప్రాపర్టీ బోర్డ్‌తో కలిసి పనిచేస్తోంది. దీనిని బట్టే ఆమెకు ఆ దేశ సైన్యం, ఐఎస్‌ఐతో ఉన్న బలమైన సంబంధాలు తెలుస్తాయి. ఈమె సంస్థ భారత్‌లోని దిల్లీ వంటి చోట్ల ట్రావెల్‌ ఏజెంట్లను నియమించుకొన్నట్లు తెలుస్తోంది.తాజాగా భారత్‌లో గూఢచర్యం ఆరోపణలపై పలువురు ఇన్‌ఫ్లూయెన్సర్లు అరెస్టయ్యారు. వారిని ఇంటరాగేషన్‌ చేయగా.. షెహజాద పాత్ర వెలుగు చూసింది. భారత్‌లో ఆమె దాదాపు 500 మందితో స్లీపర్‌ సెల్‌ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి పాక్‌ ఐఎస్‌ఐ, ఆర్మీ నుంచి ఆమెకు స్పష్టమైన సూచనలు వచ్చాయి.పాక్‌కు వచ్చిన భారత ఇన్‌ఫ్లూయెన్సర్లను పాక్‌ సైనిక అధికారులు, ఐఎస్‌ఐకు షెహజాదనే పరిచయం చేస్తోంది. భారత్‌లోని 3వేల మంది ఈ సంస్థ నుంచి సాయం పొందినట్లు తెలుస్తోంది. వీరిలో దాదాపు 1500 మంది ఎన్నారైలు గత ఆరు నెలల్లోనే ఆ దేశాన్ని సందర్శించారు.న్యూదిల్లీలోని పాకిస్థాన్‌ దౌత్యకార్యాలయంలో వీసా విభాగంలో ఈమెకు విశేషమైన పలుకుబడి ఉంది. అక్కడి ఫస్ట్‌ సెక్రటరీ సుహైల్‌ కమర్‌ , కౌన్సిలర్‌ ఉమర్‌ షేయర్‌తో బలమైన సంబం ధాలున్నాయి. ఆమె నుంచి వచ్చే ఒక్క ఫోన్‌కాల్‌తో కోరుకున్న వారికి పాక్‌ వీసా లభించేది. అదే కార్యాలయంలో వీసా ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎహసాన్‌ ఉర్‌ రెహ్మాన్‌ అలియాస్‌ డానిష్‌తో బలమైన పరిచయం ఉంది. 'మేడమ్‌ ఎన్‌' రికమండేషన్‌ ఉంటే భారతీయులకు విజిటర్‌ వీసా వచ్చేసేది. జ్యోతి వ్యవహారం వెలుగు చూడటంతో డానిష్‌ను భారత్‌ నుంచి బహిష్కరించిన విషయం తెలిసిందే.

# పెద్దధన్వాడ కేసులో 41 మంది రైతులపై కేసు

మహిళలపై, పేద ప్రజలపై దాడి చేశారన్నారు. అక్రమ కేసులు పెట్టి సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడం చాలా దారుణమన్నారు. కంపెనీ రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదని పిలుపునిచ్చారు. కానీ చేయని నేరానికి రైతుల మీద, ఉద్యమకారుల మీద తీవ్రమైన సెక్షన్లతో అక్రమ కేసులు బనాయించారు. మేం ప్రభుత్వానికి, పోలీసులకు ఒక విషయం స్పష్టం చేయలదలుచుకున్నాం. మేం కంపెనీ హింసను, అక్రమాలను, దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్నాం. అంతే తప్ప మేం ఏమాత్రం నేరం చేయడం లేదు. ఇలాంటి బెదరింపులతో, అక్రమ కేసులు, అరెస్టులతో ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. కంపెనీ రద్దు య్యే దాకా న్యాయం కోసం ప్రశ్నిస్తూనే ఉంటామని పెద్ద ధన్వాడ గ్రామస్తులు తెలియజేశారు.

**ఇథనాల్‌ కంపెనీని రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి**

ఇథనాల్‌ కంపెని అనుమతులు రద్దు చేయాలని కోరుతూ గద్వాల జిల్లా కలెక్టర్‌ బీఎం సంతోష్‌కు అఖిలపక్షం నాయకులు వినతి పత్రం అందజేశారు. కంపెనీ చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు గత 8 నెలలుగా శాంతియుతంగా వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నా, మాజి ఎమ్మెల్యే సంపత్‌ కుమార్‌, జిల్లా అధికారులు పరిశ్రమను రద్దు చేస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో ప్రస్తుతం అధికారులు మాట తప్పడంపై అఖిలపక్షం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై దాడులు చేయడమే కాకుండా అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపారని అఖిలపక్ష సామాజిక ప్రజాసంఘాల రాజకీయ పార్టీల నాయకులని బలవంతంగా నిర్బంధంలోకి తీసుకున్నారని విమర్శించారు. కావున ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన ఇథనాల్‌ పరిశ్రమ నిర్మాణా అనుమతులు రద్దు చేసి రైతులపై దాడులకు పాల్పడ్డ కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి రైతులపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌ చేశారు. అఖిలపక్ష పార్టీల నాయకులు నాగర్‌ దొడ్డి వెంకటరాములు, సిపిఎం జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, కుర్వ పల్లయ్య, వాల్మీకి సింగరాజు మద్దిలేటి, సుభాన్‌, టవర్‌ మబ్బుల్‌, ఆంజనేయులు, జమ్మిచెడు కార్తీక్‌, బీరెల్లి దానయ్య, నాగన్న, ఉప్పేర్‌ నరసింహ, శ్యాం ప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.

**అల్లర్లు సృష్టించిన వారిపై కేసులు నమోదు చేశాం : ఎస్‌ఐ**

ఇథనాల్‌ కంపెనీ వాహనాలు నిప్పట్టించి, కూలీలపై దాడి చేసిన నిరసనకారులపై ఫ్యాక్టరీ సీఈఓ మంజునాథ్‌ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు 41 మంది నిరసన కారులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్వర్‌ తెలిపారు. దాడులకు పాల్పడిన 12 మందిని రిమాండ్‌కు తరలించగా, మరో 29 మంది నిరసన కారకులుగా గుర్తించి వారిపై కేసులు నమోదు కాగా మరికొందరు పరారీలో ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## రెహమాన్‌ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

### చిన్న మధ్యతరహా పత్రికల సంఘం డిమాండ్‌

కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్‌ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చెలరేగిన హింసకు బాధ్యుడిగా జనంసాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్‌ పై కేసు పెట్టడాన్ని చిన్న, మధ్యతరహా పత్రికల సంఘం తీవ్రంగా ఖండించింది. ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బిజిగిరి శ్రీనివాస్‌, సిరికొండ అగస్టీన్‌ లు ఒక ప్రకటనలో ఖండించారు. బాధ్యతాయుతమైన పత్రిక ఎడిటర్‌ పై అక్రమ కేసులు పెట్టడం అన్యా యమని పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్‌ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి సంపాదకుడు పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్‌ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

## మళ్లీ లక్షకు చేరువలో బంగారం ధర!

న్యూఢిల్లీ(జనంసాక్షి):స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇటీవల తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్న బంగారం ధరల్లో మార్పులొస్తున్నాయి. అయితే నిన్నటి మార్కెట్‌ ధరలతో పోలిస్తే ఈ రోజు రేట్లు పెరిగాయి. వివిధ ప్రాంతాల్లో గురువారం రోజున గోల్డ్‌ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్‌, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.91,300 (22 క్యారెట్స్‌), రూ.99,600 (24 క్యారెట్స్‌) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా ఏకంగా రూ.400, రూ.430 పెరిగింది.చెన్నైలో గురువారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.400, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్‌ రేటు రూ.430 పెరిగింది. దీంతో గోల్డ్‌ రేటు రూ.91,300 (22 క్యారెట్స్‌ 10 గ్రామ్స్‌ గోల్డ్‌), రూ.99,600 (24 క్యారెట్స్‌ 10 గ్రామ్‌ గోల్డ్‌)కు చేరింది.దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది.



# ఉద్యోగులకు రెండు డీఏలు

మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను భట్టి విక్రమార్క, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.

**కేబినెట్‌ నిర్ణయాలివే..**

ఉద్యోగులకు రెండు డీఏలు చెల్లించాలని కేబినెట్‌ నిర్ణయించించి. ప్రస్తుతం ఒక డీఏ, ఆరునెలల తర్వాత మరో డీఏ చెల్లిస్తాం.రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్నప్పటికీ ఉద్యోగులకు మేలు చేసే విధంగా క్యాబినెట్‌ నిర్ణయాలు ఉద్యోగుల ఆరోగ్య బీమాకు సంబంధించి ట్రస్ట్‌ ఏర్పాటు చేస్తాం. బీమాకు ఉద్యోగులు ప్రతినెలా రూ.500చెల్లిస్తే.. ప్రభుత్వం కూడా కొంత్త చెల్లిస్తుంది. ఉద్యోగులు, ప్రభుత్వం చెల్లించే డబ్బులను ట్రస్టులో జమ చేస్తాం. ఉద్యోగులకు ఏవైనా ఆరోగ్య ససమస్యలు వస్తే ట్రస్టు ద్వారా డబ్బులు చెల్లిస్తాం.ఉద్యోగులకు సంబంధించిన బిల్లుల పెండింగ్‌ బకాయిలను నెలకు రూ.700 కోట్లకు తగ్గకుండా చెల్లిస్తాం. పెండింగ్‌ బకాయిలను నెలల వారీగా క్లియర్‌ చేస్తాం.గతేడాది 385 మంది మహిళా స్వయం సహాయక బృంద సభ్యులు మరణించారు. మహిళా స్వయం సహాయక బృంద సభ్యులు మరణిస్తే రూ.10లక్షలు ఇచ్చేందుకు నిర్ణయం.కొత్తగూడెంలోని ఎర్త్‌ సైన్స్‌ వర్సిటీకి మన్మోహన్‌సింగ్‌ పేరు పెట్టేందుకు క్యాబినెట్‌ నిర్ణయం హైబ్రిడ్‌ విధానంలో రోడ్ల ఆధునికీకరణ చేపట్టాలని కేబినెట్‌ నిర్ణయించింది. ఆర్‌అండ్‌బీ పరిధిలో 5,100 కి.మీ, పంచాయతీరాజ్‌ పరిధిలో 7,947 కి.మీ రహదారులు ఆధునికీకరణ.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్‌ ప్లాస్టిక్‌ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్‌ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్‌ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్‌ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. కాగా హైదరాబాద్‌ నగరం విశ్వనగరంగా మారాలన్న తపనతో సిఎంరేవంత్‌ అనేక చర్యలు తీసుకుంటున్నారని ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌ బాబు అన్నారు. మూసీ సుందరీకరణ ఇందులో భాగమేనని అన్నారు. హైదరాబాద్‌ ఖ్యాతిని పెంచడంతో పాటు, అందమైన నగరంగా తీర్చిదిద్దడం కూడా తమ లక్ష్యంగా ఉందని అన్నారు. ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ, నగర పరిశుభ్రతకు ప్రజలుకూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. మననగరాన్ని మనమే మంచిచేసుకోవాలన్న లక్ష్యం రావాలన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏమీ చేయలేమని అన్నారు. ప్రజలు ఇది తమ నగరం అని గుర్తించి ముందుకు సాగాలన్నారు.

## బీఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తీవ్ర అస్వస్థత

ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్‌ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు-సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్‌ బులిటెన్‌ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్‌ రావుతోపాటు-పలువురు బీఆర్‌ఎస్‌ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్‌ ఆరోగ్య పరిస్థితిపై హరీష్‌ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

## ఉక్రెయిన్‌పై దాడులపై ధీటుగా స్పందిస్తాం

తెలిసిందే.ఇప్పుడు ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్‌ ధ్రువీకరించింది. ప్రతీకార దాడులు చేయాలన్న తమ ప్లాన్‌ గురించి ఫోన్‌ కాల్‌లో ట్రంప్‌నకు వెల్లడించినట్లు తెలిపింది. బుధవారం పుతిన్‌తో 75 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడానని, సంభాషణ సవ్యంగానే కొనసాగినప్పటికీ ఉక్రెయిన్‌-రష్యా మధ్య శాంతి సాధనకు అది ఉపకరించదని సామాజిక మాధ్యమంలో ట్రంప్‌ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే క్రెమ్లిన్‌ స్పందన వచ్చింది. తుర్కియే నగరం ఇస్తాంబుల్‌ వేదికగా రష్యా, ఉక్రెయిన్‌ మధ్య మరోసారి శాంతి చర్చలు జరగనున్న వేళ.. 'స్పైడర్‌ వెబ్‌' పేరుతో గత ఆదివారం మునుపెన్నడూ లేని రీతిలో ఉక్రెయిన్‌ భారీ ఆపరేషన్‌ చేపట్టింది. ఏకంగా రష్యా భూభాగంలోకి కంటెయినర్లలో డ్రోన్లను తరలించి వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్‌ దాడులు చేపట్టింది. ఈ ఘటనలో రష్యాకు చెందిన 41 యుద్ధ విమానాలు, పలు ఎయిర్‌ బేస్‌లు ధ్వంసం అయ్యాయి. రష్యా భూభాగంలోని 4,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇర్కుట్స్క్‌ ప్రాంతంలోని వైమానిక స్థావరంలోకి వెళ్లి మరీ డ్రోన్లు దాడులు చేశాయి. ఈ దాడిలో టీయూ-95, టీయూ-22ఎం3 బాంబర్లు, కీలకమైన ఏ-50 ఎయిర్‌ క్రాఫ్ట్‌లు ఈ ఘటనలో ధ్వంసం అయ్యాయి. మూడేళ్లకు పైగా కొనసాగుతున్న యుద్ధంలో ఈ ఘటన మాస్కోకు పెద్ద కుదుపు కాగా, ఉక్రెయిన్‌ దళాలకు మరింత ఆత్మస్థైర్యం లభించినట్టు అంతర్జాతీయ విశ్లేషకులు తెలిపారు.

ఉక్రెయిన్‌పై డ్రోన్లతో దాడి..

ఈ పరిణామాల వేళ రష్యా గురువారం ఉక్రెయిన్‌లోని ప్రైలుకీ నగరంలో డ్రోన్ల దాడి జరిపింది. అవి నివాస ప్రాంతాన్ని తాకాయని, ఒక ఏడాది బిడ్డ సహా ఐదుగురు మృతిచెందారని అధికారులు వెల్లడించారు. ఆ నగరం ఉక్రెయిన్‌ రాజధాని కీవ్‌కు 100 కి.మీ.దూరంలో ఉంది. అక్కడ ఎలాంటి మిలిటరీ ఆస్తులు లేవు. ఇక ప్రైలుకీతో పాటు మిగిలిన నగరాలను కూడా 103 డ్రోన్లు తాకాయని అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు.

# 'రఫేల్‌' విడిభాగాల తయారీ భారత్‌లోనే!

ఈ తయారీ కేంద్రం భారతదేశ ఏరోస్పేస్‌ మౌలిక సదుపాయాల్లో కీలకమైన పెట్టుబడికి ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొంది.ఈ ఒప్పందంలో భాగంగా టాటా అడ్వాన్స?డ్‌ సిస్టమ్స్‌ హైదరాబాద్‌లో రఫేల్‌కు చెందిన లేటరల్‌ షెల్స్‌, పూర్తి వెనుక భాగం, సెంట్రల్‌ ఫ్యూజ్‌లేజ్‌ సెక్షన్‌, ఫ్రంట్‌ సెక్షన్‌ వంటి కీలక నిర్మాణ విభాగాల తయారీకి ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. మొదటి ఫ్యూజ్‌లేజ్‌ విభాగాలు 2028లో అసెంబ్లింగ్‌ ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఇరు కంపెనీలు తెలిపాయి. ఈ సదుపాయం ద్వారా నెలకు రెండు ఫ్యూజ్‌లేజ్‌లను డెలివరీ చేయనున్నట్లు చెప్పాయి.రఫేల్‌ యుద్ధ విమానాలను తొలిసారిగా ఫ్రాన్స్‌ వెలుపల హైదరాబాద్‌లో ఉత్పత్తి చేయనున్నారు. 'భారతదేశంలో సరఫరా గొలుసును బలోపేతం చేయడంలో ఇది ఒక నిర్ణయాత్మక దశ. భారత ఏరోస్పేస్‌ పరిశ్రమలో ప్రధాన సంస్థల్లో ఒకటైన టీఏఎస్‌ఎల్‌తో సహా స్థానిక భాగస్వాముల విస్తరణకు కట్టుబడి ఉన్నాం' అని డసో ఏవియేషన్‌ ఛైర్మన్‌, చీఫ్‌ ఎగ్జిక్యూటివ్‌ ఆఫీసర్‌ (సీఈఓ) ఎరిక్‌ ట్రాపియర్‌ అన్నారు.టాటా అడ్వాన్స్‌డ్‌ సిస్టమ్స్‌ లిమిటెడ్‌ సీఈఓ, మేనేజింగ్‌ డైరెక్టర్‌ సుకరణ్‌ సింగ్‌ మాట్లాడుతూ 'ఈ భాగస్వామ్యం భారతదేశ ఏరోస్పేస్‌ ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశ. భారతదేశంలో పూర్తి రఫేల్‌ ఫ్యూజ్‌లేజ్‌ ఉత్పత్తికి టాటా అడ్వాన్స్‌డ్‌ సిస్టమ్స్‌కు పూర్తి సామర్థ్యాలున్నాయి. ఆధునిక, బలమైన ఏరోస్పేస్‌ మాన్యుఫ్యాక్చరింగ్‌ ఎకోసిస్టమ్‌ను స్థాపించడంలో భారతదేశం సాధించిన గణనీయమైన పురోగతిని ఈ ఒప్పందం హైలైట్‌ చేస్తుంది' అని అన్నారు. ఈ ఒప్పందాలపై సంతకాలు చేయడం భారతదేశం మేక్‌ ఇన్‌ ఇండియా, ఆత్మనిర్భర్‌ కార్యక్రమాల పట్ల డసో ఏవియేషన్‌ నిబద్ధతతో ఉందని అధికారులు తెలిపారు.



## వలసదారుల వేట ముమ్మరం

ఐసీఈ అధికారులు ఆల్టర్‌నేటివ్‌ టు డిటెన్షన్‌ (ఏటీడీ) ప్రోగ్రామ్‌ కింద నమోదు చేసుకొన్న వారిని లక్ష్యంగా చేసుకొన్నట్లు తెలుస్తోంది. పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించిన వ్యక్తుల కారణంగా సమాజానికి ఎలాంటి ముప్పు లేకపోతే.. వారిని యాంకిల్‌ మానిటర్లు, స్మార్ట్‌ఫోన్‌ యాప్‌లు, ఇతర జియోలొకేషన్‌ పరికరాలతో గమనిస్తుంటారు. వారు తరచూ ఐసీఈ కేంద్రాల్లో హాజరు కావాల్సిఉంటుంది.ప్రస్తుతం అధికారులు ఏటీడీలో నమోదైన వలసదారులను ఐసీఈ ఆఫీస్‌లో హాజరుకావాలని పెద్దఎత్తున సందేశాలు పంపిస్తున్నారు. వారు రాగానే అరెస్టు చేస్తున్నారు. వీరికి బేడీలు వేసి కార్లలో తరలిస్తున్నారు. ఇలా హాజరయ్యేవారిలో చాలామంది అధికారులు నిర్దేశించినప్పుడల్లా గడువు తప్పకుండా ఐసీఈ కేంద్రాల్లో హాజరైన వారున్నారు. ఇక గతంలో ఐసీఈ పిలుపు వచ్చినా హాజరుకాని వారుంటే మాత్రం.. అలాంటివారు డిపోర్టేషన్‌ ముప్పును ఎదుర్కొంటున్నారు.దీనిపై ఐసీఈ ప్రతినిధి మాట్లాడుతూ ''తాజాగా తాము అరెస్టు చేసిన వారిని ఈ ప్రోగ్రామ్‌ నుంచి తొలగించాలని ఇమిగ్రేషన్‌ జడ్జి గతంలో ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు వాటిని అమలుచేస్తున్నాం'' అని పేర్కొన్నారు.గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ మిలియన్ల కొద్దీ వలసదారులను వెనక్కి పంపిచేస్తానని హామీ ఇచ్చారు. కానీ, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం ఐసీఈకి సాధ్యం కాదని ఆ సంస్థ మాజీ అధికారి పేర్కొన్నారు.



# మరో మావోయిస్టు అగ్రనేత మృతి

దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్‌ నేలకొరిగినట్టు సమాచారం.బీజాపుర్‌ ఎస్పీ డాక్టర్‌ జితేంద్ర యాదవ్‌ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్‌ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్‌ అడవుల్లో సెర్చ్‌ ఆపరేషన్‌ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్‌ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీకి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్‌ చేయడం గమనార్హం.

మరికొందరు సీనియర్లు కూడా అక్కడే..!

ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్‌ పార్టీ మాజీ ప్రెస్‌ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్‌, స్పెషల్‌ జోన్‌ కమిటీ సీనియర్‌ లీడర్‌ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు బస్తర్‌ ఐజీ పి.సుందర్‌ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్‌ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో మావోయిస్టులకు మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. వారి సీనియర్‌ నాయకత్వాన్ని భద్రతా దళాలు చుట్టుముట్టి.. కేంద్ర కమిటీ సభ్యుడిని ఎన్‌కౌంటర్‌ చేశాయి.

## మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

### కేబినేట్‌ భేటీకి వెళుతుండగా ఘటన

హైదరాబాద్‌(జనంసాక్షి):
తెలంగాణ దేవాదాయశ్శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్‌ లెవెల్స్‌ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినేట్‌ మావేశానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్‌ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్‌ సమావేశం ప్రారంభమైంది.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

- భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకుందాం
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ



**హైదరాబాద్, జూన్ 5 (జనంసాక్షి) :** పర్యావరణాన్ని పరిరక్షించుకొని... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత... మన అందరిపై ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం ఆమె అభిప్రాయపడ్డారు. మనం అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలి.. సంరక్షించుకోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గూగులోత్, పిసిబీ బోర్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, విజయ లక్ష్మీ, జయదేవ్, పిసిబి ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఉద్దేశించి విద్యార్థులు పలు అవగాహన సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతం చేయడం," అనే థీమ్ తో ఈ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నదని గుర్తు చేశారు. సహజ వనరులు మన సమిష్టి వారసత్వమని... వీటిని జాగ్రత్తగా, న్యాయంగా వినియోగించి భావితరాలకు అందించడం మన బాధ్యత అని మంత్రి సురేఖ నొక్కి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబి) చేసే ఈ అవగాహన ప్రచారం, "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం,"ను ప్రారంభిస్తున్నందుకు తనకు గర్వంగా ఉందన్నారు. ఈ ప్రచారం మన రాష్ట్రంలో అవగాహన కల్పించి, చర్యలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువతతో పాటు సమాజానికి కూడా ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. మన దేశ యువత మనకి కేవలం వారసులు మాత్రమే కాదనీ, పర్యావరణ పరిరక్షణ వైపు మనల్ని నడిపించే శక్తులన్నారు. మన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అనివార్యత ఉందన్నారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలు, సామాజిక సంస్థలు అందరూ కలిసి ఆదర్శవంతంగా పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించాలని మంత్రి సురేఖ కోరారు.

## అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

- రామ దర్బార్ విగ్రహాలకు వేదోక్తంగా ప్రాణప్రతిష్ట



**అయోధ్య, జూన్ 5 (జనంసాక్షి) :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయంలో గురువారం మరో అద్భుతం చోటుచేసుకుంది. అంగరంగ వైభవంగా రామమందిర మొదటి అంతస్థులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణ, హవనంతో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి సముదాయంలో రాజారామ్, ఇతర దేవతలను ప్రతిష్ఠించారు. గతేడాది జనవరిలో జరిగిన మొదటి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత జరిగిన రెండవ కార్యక్రమం ఇది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక జూన్ 3న ప్రారంభమైంది. జూన్ 5న ముగింపు వేడుకతో ముగుస్తుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆంజనేయ సేవా ట్రస్ట్ నిర్వహించింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రామ దర్బార్ విగ్రహాలకు (రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు) ప్రాణ ప్రతిష్ఠతో పాటు మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ ఆచారాన్ని చందౌలి జిల్లాకు చెందిన ప్రసిద్ధ పండిట్ జైప్రకాష్ నేతృత్వంలో 101 మంది వేద ఆచార్యులు నిర్వహించారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

- తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్5 (జనంసాక్షి) :** పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ-సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ-సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.




## టీజీఎస్ఆర్టీసీ తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు

**హైదరాబాద్, జూన్ 5 (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు టీజీఎస్ఆర్టీసీ తార్నాక ఆస్పత్రిని ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు వరించింది. ప్రభుత్వ ఆస్పత్రుల కేటగిరిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి ఈ అవార్డు లభించింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సనత్‌నగర్‌లోని టీజీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును టీజీఎస్ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి గురువారం పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. టీజీఎస్ఆర్టీసీ తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణను కొనసాగించేందుకు మరింత ప్రేరణ ఇస్తోందని అన్నారు. ఆస్పత్రిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.

## పెద్దధన్వాడలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన సందర్భంగా అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలి

- రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- తెలంగాణ రైతు సంఘం డిమాండ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టి న ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించిన రైతులను వెంటనే విడుదల చేసి కేసులు ఎత్తివేయాలని,మరికొందరిని అరెస్టు చేయటానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోతినేని సుదర్శన్‌రావు, తీగల సాగర్ డిమాండ్ చేశారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 12 గ్రామాల ప్రజలు గత పది నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్నారని జనవరి,ఫిబ్రవరి మాసాలలో దాదాపు 20 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసిన సందర్భంగా ఇక్కడ పరిశ్రమను ఏర్పాటు చేయనివ్వమని ప్రభుత్వం ద్వారా రైతులకు హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించారు. కంపెనీ యాజమాన్యం కంపెనీ నిర్మాణానికి సిద్ధపడుతూ ఈనెల రెండవ తేదీ అర్ధరాత్రి నిర్మాణానికి అవసరమైన జెసిబిలు, కంటైనర్లు, ట్రిప్పర్లు తదితర వాహనాలతో పాటు కూలీలను తీసుకొని రావడమే కాక వారికి రక్షణగా 20 మందికి పైగా బౌన్సర్లను తీసుకురావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందారు.ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా మోసం చేశారనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద ఎత్తున బుధవారం పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతానికి నిరసన తెలిపేందుకు వెళ్లగా అక్కడ ఉన్న బౌన్సర్లు కూలీలు, ప్రజలను అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొని ప్రజల ఆగ్రహానికి కారణమైందన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన పోలీసు యంత్రాంగం కంపెనీ యాజమాన్యానికి అనుకూలంగా ప్రజలపై లాఠీచార్జి చేయడంతో మహిళలు, పురుషులకు గాయాలయ్యాయని తెలిపారు. రైతులను అరెస్టు చేసి మానవపాడు పోలీస్ స్టేషన్ లో ఉంచి 40 మందిపై కేసులు నమోదు చేశారు.పెద్దధన్వాడ మరియు చిన్న ధన్వాడ గ్రామాలకు సంబంధించిన 12 మందిని రిమాండ్ కు పంపించారని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం చేయొద్దని ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీ చార్జి చేయడంతో పాటు అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టి జైలుకు పంపించడం సరైనది కాదని, గురువారం కూడా గ్రామాలలో పోలీసులు మరికొందరు రైతులను అరెస్టు చేయటానికి తిరుగుతున్నట్లు తెలిసింది. ప్రజలను భయభ్రాంతులను గురిచేసే విధంగా పోలీసులు వ్యవహరించడం సరైంది కాదని వెంటనే అరెస్టులను ఆపాలని కోరారు. స్థానికంగా గ్రామసభల అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదని, కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని తెలిపారు. 27 ఎకరాలు భూమి పరిశ్రమ కోసం సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే నాలా పర్మిషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ దగ్గర తీసుకున్నారన్నారు. పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు మూడెకరాల చొప్పున ఇచ్చిన భూమి 156 ఎకరాలు ఉన్నది. ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారు .పంటలు వేశారు .ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుంది, అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నధన్వాడ గ్రామం ముంపుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉందని, ప్రజల ఇబ్బందులను గమనించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదని, పరిశ్రమ ఏర్పాటు అయితే వచ్చే ఇబ్బందులు ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వీటివల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడిదారులకు న్యాయం చేయడం కోసమే ప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని తెలిపారు. పరిశ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవుతాయని, తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని, తుంగభద్ర నది నీళ్లు కాలుష్యం అవుతాయని రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు తో పాటు 12 గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని తెలిపారు.



## ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

- రైతులకు అండగా రేవంత్ సర్కార్

**కామారెడ్డి, జూన్5 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఆలోచించి.. మంచి పనిచేసే వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో నీటి, కరెంట్ కొరత లేదని స్పష్టం చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతు పంట పండిస్తేనే కడుపునిండా తిని బతుకుతామని, అలాంటి రైతును కాపాడుకోవాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని షబ్బీర్ అలీ అన్నారు. సాగునీరు, ఉచిత కరెంటు, పంట పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ వివరించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారని రైతులను బతికించాలనే ఉద్దేశంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకున్నారని కొనియాడారు.


## సామాన్యుల ప్రాణాలకు విలువ లేదా?

- సామాన్యుడి ప్రాణం చాయ్‌కంటే చౌక
- వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా పోస్ట్‌తో సర్వత్రా చర్చ

**న్యూఢిల్లీ, జూన్ 5 (జనంసాక్షి) :** మనదేశంలో సామాన్యుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా ఆందళన వ్యక్తం చేశారు.ఆర్సీబీ విజయోత్సవాల వేళ సంభవించిన తొక్కిసలాట ఘటన పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదానికి కర్ణాటక ప్రభుత్వం వైఫల్యమే కారణమంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. గతంలో జరిగిన పలు తొక్కిసలాట ఘటనలను ప్రస్తావిస్తూ.. సామాన్యుడి ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. దిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట.. కుంభమేళాలో తొక్కిసలాట.. బెంగళూరులో తొక్కిసలాట.. ఈ ఘటనలో డజన్లకొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కానీ, ఇంతవరకూ ఎవరూ బాధ్యత తీసుకోలేదు. రాజీనామాలు చేయలేదు. పాఠాలు నేర్చుకోలేదు. మన దేశంలో సామాన్యుడి ప్రాణాలు అమూల్యమైనవి కావా? అంత విలువ లేదా? వారి ప్రాణం విలువ కప్ చాయ్ కంటే చౌకగా మారింది. ఇలాంటి ఘటనల తర్వాత అంతా యథావిధిగానే ఉంటోంది. ఏమీ మారట్లేదని గోయెంకా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హృదయం ముక్కలైన ఎమోజీని జత చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట చర్చకు దారితీసింది. దీనిపై పలువురు నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఇది చాలా దురదృష్టకర ఘటన. నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలి. అయితే, అంతకంటే ముందు సామాన్యులు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కొందరు రాసుకొచ్చారు. సామాన్యుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని మరికొందరు అభిప్రాయపడ్డారు. బెంగళూరు తొక్కిసలాటలో మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత బెంగళూరు జట్టు ఐపీఎల్ కప్‌ను సొంతం చేసుకోవడంతో చిన్నస్వామి స్టేడియానికి అభిమానులు పో-టె-త్తారు. అంచనాకు మించి జనం రావడంతో వారిని నియంత్రించడం పోలీసుల వల్ల కాలేదు. అదే సమయంలో వర్షం కురవడంతో తొక్కిసలాట మొదలై పలువురు మృత్యువాత పడినట్లు పోలీసులు తెలిపారు.

## కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న డిసిఎం..చిన్నారి మృతి
- వరుడికి గాయాలతో ఆగిన పెళ్లి




**జగిత్యాల, జూన్5 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం రాత్రి పెళ్లి బృందంతో వెళ్తున్న కారు డిసిఎం ఢీకొట్టడంతో ఓ చిన్నారి మృతి చెందగా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వరుడు తీవ్రంగా గాయపడడంతో పెళ్లి ఆగిపోయింది. క్షతగాత్రులను జగిత్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పెళ్లి బృందం నాందేడ్ నుంచి హుజూరాబాద్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మూడునెలల చిన్నారి మరణించగా, వరుడు తీవ్రంగా గాయపడ్డాడు. నాందేడ్‌కు చెందిన పెండ్లి బృందం హుజూరాబాద్‌కు కారులో వెళ్తున్నది. అందులో వరుడితోపాటు మరికొందరు ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం 4 గంటల సమయంలో కొండగట్టు పంచముఖ ఆంజనేయ స్వామి రోడ్డు సమీపంలో ఓ మామిడికాయల లోడుతో వెళ్తున్న డీసీఎం.. కారును ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి కారు ముందు భాగంగా నుజ్జునుజ్జు అయింది. దీంతో అందులో ఉన్న పెండ్లికొడుకుతోసహా ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మూడు నెలల బాలుడు రుద్ర అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్రమాదం నేపథ్యంలో వివాహం నిలిచిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నెల్లూరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నెల్లూరు, జూన్ 5 (జనంసాక్షి) :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు మండలంలో రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. ఎఎస్ పేట గ్రామ శివారులో ఆటోను కారు ఢీకొట్టడంతో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులు వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన కూలీలుగా గుర్తించారు. తెల్లపాడులో పొగాకు గ్రేడింగ్ కోసం కూలీలు ఆటోలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగ్రాతులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

## అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 05 ( జనం సాక్షి ) :** అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మొదటి విడతలో రాని అర్హులకు రెండవ విడతలో అవకాశం వస్తుందని,కావాలని కొంత మంది రాజకీయం చేయాలని చూస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలోని శేషాద్రి నిలయం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఆయామండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్య క్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియో జకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు ఇచ్చి వారి స్వంత ఇంటి కల సాకారం చేసే ప్రయత్నం చేస్తు న్నానని తెలిపారు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున నాలుగు విడతలలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీ యాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిం దని అన్నారు.అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంటపెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపికచేశారాని అన్నారు.మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరిం చారు.ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎవరో చెప్పిన మాటలు విని ఆగం కావద్దని, కావాలని కొంత మంది రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరంలేదని,ఎవరైనా డబ్బులు అడిగి తే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పా రు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. పార్టీలో కొత్త,పాత అనేదిలేదని ఎవరు పది మందిని కదిలిస్తారో, ఎవరు పది ఓట్లు సంపాదిస్తారో వారేనాయకులు అవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డిఓ వెంకన్న, తాహసిల్దార్ సరస్వతి, ఎంపిఓ మధుసూదన్, పీఏసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్,నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, మల్లారెడ్డి, బానోత్ రూప్లా నాయక్, సునిల్,రవిందర్,ఎల్లయ్యా, రంగు రమేష్, ఎన్నకూస కుమార్, సంజీవ, ఆనందం, వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
6 జూన్ 2025
తెలంగాణ

# వాతావరణంపై పోరు... చిత్తశుద్ధి కరవు

## శిలాజ ఇంధనాలు విచ్చలవిడి వాడకం- వాతావరణ వేడికి కారణం!

ఏం సంగతి శిలాజ ఇంధనాల నుండి తక్కువ కార్బన్ శక్తి వనరుల కు దూరంగా ఉండాలి. ఈ మూలాలు శిలాజ ఇంధనాల కంటే చౌకగా ఉంటే ఈ ట్రాన్-సిషన్ చాలా సులభం. హెూ-వెవర్, శిలాజ ఇంధనాలు తరచూ సబ్సిస్-డ్రాయింగ్ చేయబడతాయి, ఇది స్వల్పకాలిక ఆర్థిక ప్రోత్సాహకాలను తగ్గిస్తుంది.ఎందుకంటే సబ్సిడీలను వివిధ మార్గాల్లో విడదీయవచ్చు, వినియోగం, స్పష్టమైన, ఇంప్లి-సిట్ వ్యక్తులు ఈ ప్రశ్నకు వేర్వేరు సంఖ్యలను కోట్ చేయవచ్చు, వందల బిలియన్ల యు.ఎస్. డాలర్ల నుండి 7 ట్రిలియన్ డాలర్ల వరకు ఉంటుంది.స్పష్టమైన రాయితీలతో ప్రారంభిద్దాం: గుడ్ మార్నింగ్ శిలాజ ఇంధనాలను చౌకగా చేయడానికి ప్రభుత్వ చెల్లింపులు.ఈ చెల్లింపులు శిలాజ ఇంధన ఉత్పత్తిదారుల వైపుకు వెళ్ళవచ్చు, తద్వారా మాజీ-ట్రాక్షన్, శుద్ధి వ్యయం తక్కువగా ఉంటుంది ('ఉత్పత్తి సబ్సిడీలు' అని పిలుస్తారు) లేదా వినియోగ దారులకు వారు మార్కెట్ ధర కంటే చౌకగా సిల్ ఇంధనాలను కొనుగోలు చేయవచ్చు ('వినియోగ సబ్సి-డైస్ అని పిలుస్తారు '). శిలాజ ఇంధనాల కోసం గ్లోబల్ స్పష్టమైన రాయితీలు 2022 లో సుమారు 1.5 ట్రిలియన్లు. ఇది రష్యా లేదా ఆస్ట్రేలియా వంటి దేశాల మొత్తం జిడిపికి సమానంగా ఉంటుంది.

ఈ స్పష్టమైన రాయితీలలో 80% వినియోగదారులకు మిగిలినవి శిలాజ ఇంధన ఉత్పత్తికి వెళ్ళాయి. 2022 లో గ్లోబల్ సబ్సిడీలు పెరిగాయి, ఎందుకంటే రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడం వల్ల శక్తి ధర పెరిగింది. వినియోగ రాయితీలు 2021 నుండి 2022 కు సుమారు రెట్టింపు అయ్యాయి, 2023 లో వారి మునుపటి స్థాయికి తిరిగి వచ్చాయి (చార్ట్ 1).

2022లో, గ్యాస్ ధర 400%వరకు పెరిగింది. గ్యాస్ విద్యుత్తుపై ధర టోపీని ఉంచడం వంటి వినియోగదారులకు మద్దతు ఇవ్వడానికి దేశాలు చానిజంలను అమలు చేశాయి. ఇప్పుడు, ఈ డబ్బు ఇంధనాలకు సబ్సిడీ ఇచ్చే దిశగా ఉంది. కానీ పేరు హించినట్లుగా ఇది 'స్పష్టమైన' సబ్సిడీ కాదు. గవర్నమెంట్ల దృష్టి గృహాలు, వ్యాపారాలకు శక్తిని భరించటం,ప్రత్యేకంగా శిలాజ ఇంధనాలు కాదు. చౌకగా, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ ఇంధన వనరులు లేకుండా ఈ రాయితీలను తీసివేయడం కొన్ని గృహాలను ఇంధన పేదరికంలోకి నెట్టివేస్తుంది.

ఇప్పటివరకు, మేము ప్రపంచ స్థాయిలో ఉప-లక్షణాలపై దృష్టి సారించాము, కాని దేశాల మధ్య భారీ తేడాలు ఉన్నాయి. మ్యాప్ 2 లో, మీరు ప్రతి వ్యక్తికి శిలాజ ఇంధన రాయితీల స్థాయిని చూడవచ్చు. ఇందులో ప్రో-డక్షన్, వినియోగ సబ్సి-డైస్ ఉన్నాయి , ఇది శక్తి సంక్షోభానికి ముందు 2021 కొరకు చూపబడింది.

ఆశ్చర్యకరంగా, అతిపెద్ద రాయితీలు ఇచ్చిన దేశాలు పెద్ద శిలాజ ఇంధన ఉత్పత్తిదారులు. ప్రధాన చమురు ఉత్పత్తిదారులు, సౌదీ అరా-బియా, తుర్క్మెనిస్తాన్, లిబియా మరియు అల్-గెరియా, శిలాజ ఇంధన ఉత్పత్తికి తోడ్పడటానికి వ్యక్తికి 500 (కొన్నిసార్లు $ 1,000 కంటే ఎక్కువ) ఖర్చు చేశారు. ఈ రాయితీలు జిడిపిలో 10% కంటే ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తాయి. ఐరోపా, ఉత్తర మరియు దక్షిణ అమెరికా మరియు తూర్పు ఆసియాలోని దేశాలు సాధారణంగా వ్యక్తికి $ 100 కంటే తక్కువ, ఆఫ్రికా, దక్షిణ



ఆసియాలో, ఇది 20 కన్నా తక్కువ మరియు సున్నాకి దగ్గరగా కొన్ని సార్లు. భారతదేశం కోసం, ఈ మొత్తం 2021లో 3, ఇది 2015 లో 9 నుండి తగ్గింది.

శిలాజ ఇంధనాల వైపు వెళ్ళే సబ్సిడీల మొత్తంగా కోట్ చేసిన టి ఆర్ 7 ట్రిలియన్లు మీరు విన్నాను. ఇది నేను ప్రారంభంలో పేర్కొన్న 1.5 ట్రిల్-సింహం కంటే నాలుగు రెట్లు ఎక్కువ. ఎందుకంటే ఇది శిలాజ ఇంధనాలను కాల్చే సామాజిక ఖర్చులను అవ్యక్త రాయితీలు కలిగి ఉంటుంది. మేము శిలాజ ఇంధనాలను కాల్చినప్పుడు, మేము స్థానిక ఎయిర్ పోల్-ల్యూషన్కు కారణమవుతాము , వాతావరణ మార్పులను నడిపిస్తాము.

చార్ట్ 3 7 ట్రిల్-లియోన్ బొమ్మను దాని భాగాలుగా విచ్చిన్నం చేస్తుంది. ఎక్స్-ప్లిసిట్ సబ్సిడీలలో (18%) కాన్-సిక్షన్ సబ్సిడీలు (14%), ఉత్పత్తి రాయితీలు (4%), ఫో-రెగోన్ వ్యాట్ (5%) ఉన్నాయి. వాయు కాలుష్యం (30%), క్లి-మేట్ మార్పు (30%), రహదారి వినియోగ ప్రభావాలు (17%) వంటి బాహ్యతల నుండి అవ్యక్త ఉప-డైస్ (77%) తలెత్తుతాయి. గ్రాఫిక్‌లోని ఒక విభాగం వివిధ, లను విలీనం చేస్తుంది, ఉత్పత్తిదారు/వినియోగ మద్దతును తగ్గించడం, పోలూ-టియోన్ లేదా కార్బన్ పన్నులను అమలు చేయడం మరియు రహదారి పన్నులు లేదా రద్దీ ధరలను ఉపయోగించడం వంటి రాయితీలను తగ్గించడం.

2.శిలాజ ఇంధనాల విచ్చలవిడి వాడకంతో కర్బన ఉద్గారాలు వెల్లువెత్తుతు న్నాయి. తత్ఫలితంగా భూఉపరితలంతో పాటు సాగరజలాలూ సలసల మంటున్నాయి. 1880లతో పోలిస్తే 2019 -23 మధ్య సముద్రాలు 0.21 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా వేడెక్కాయి. భవిష్యత్తులో పరిస్థితులు ఇంకా విషమించనున్నాయన్న తాజా పరిశోధనాంశాలు కలవరపరుస్తు న్నాయి. కర్బన ఉద్గారాల్లో అధిక భాగాన్ని సంద్రాలే శోషించుకుంటాయి. అవి ఉష్ణతాపానికి లోనైతే బీకర తుపానులు విరుచుకుపడతాయి. రుతుపవనాలు గతితప్పి కోట్లాది జీవితాలు అల్లకల్లోలమవుతాయి. ఏడున్నర వేల కిలోమీటర్లకు పైగా తీరం, విపరీతమైన జనసాంద్రత కలిగిన ఇండియా వంటి దేశాలు మరింతగా నష్టపోతాయి, వాతావరణ మార్పులతో ఇప్పటికే సముద్ర మట్టాలు పెరిగి చాలా తీర ప్రాంతాలు ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయి. సముద్రపు నీరు చొచ్చుకొచ్చి ఎన్నో చోట్ల భూగర్భజలాలు ఉప్పుకకమవుతున్నాయి. పంట భూములు నాశనమవుతున్నాయి. కర్బన ఉద్గారాలను తగ్గించకపోతే- మానవాళి భారీ మూల్యం చెల్లించు 'కోవాల్సి వస్తుందన్నది వాస్తవం!

పుణెలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రోపికల్ మిటియరాలజీ (ఐఐటీఎం), ఇతర అంతర్జాతీయ సంస్థల పరిశీలనల ప్రకారం 1950-2020 మధ్య హిందూ మహాసముద్ర ఉష్ణోగ్రత 12 డిగ్రీల సెల్సియస్ మేర పెరిగింది. 2020-2100 నడుమ అది 17-3.8 డిగ్రీల సెల్సియస్కు చేరుకోవచ్చని అంచనా. దానివల్ల తుపానుల తీవ్రత పెరుగుతుంది. సాగర జీవవైవిధ్యం చిన్నాభిన్నమవుతుంది. ఉష్ణోగ్రతలు కట్టుతప్పడం వల్ల గతంతో పోలిస్తే అరేబియా తీర ప్రదేశాలూ సైక్లోన్లతో సతమతమవుతున్నాయి. పర్యావరణానికి హానిచేస్తున్న మానవుడి దుశ్చర్యల మూలంగానే మాడు పగలగొట్టే ఎండలు, బెంబేలెత్తించే చలిగాలులు, కుండపోత వానలు, వరదలు వంటివి కోరలు చాస్తున్నాయి. ఇలాంటి ప్రకృతి విపత్తులన్నీ కలిసి నిరుడు తొలి తొమ్మిది నెలల్లోనే దేశీయంగా మూడు వేల మందిని పొట్టనపెట్టుకున్నాయి. 32 లక్షల హెక్టార్లలో పంటలను పాడు చేశాయి. వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది చిన్నారుల చదువులకు ఆటంకం కలిగిస్తూ, వారి భవిష్యతు ను అంధకారంలోకి నెడుతున్నట్లు యునిసెఫ్ ఇటీవల ఆందోళన వ్యక్తంచేసింది. ప్రకృతి ఉత్పాతాల విపరిణామాల విస్తృతికి ఇదో నిదర్శనం!

కర్బన ఉద్గారాల పాతకంలో సింహభాగం వాటా సంపన్న రాజ్యాలదే. వాటి దుష్పరిణామాలకు బలిపశువులవుతోంది మాత్రం పేద, మధ్యాదాయ దేశాలే. ఈ క్రమంలో ఈ శతాబ్దం చివరి నాటికి భూతాపంలో పెరుగుదలను 15 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలన్న పారిస్ ఒప్పందం- ధనిక దేశా లపై గురుతర బాధ్యత మోపింది వాతావరణ మార్పులను నియంత్రించేందుకు వర్ధమాన రాజ్యాలకు అవి నిధులు సమకూర్చాలని తీర్మానించింది. అమెరికా అధ్యక్షుడిగా తన తొలి జమానాలో క్లైమేట్ ఫైనాన్స్కు డొనాల్డ్ ట్రంప్ మొండి చెయ్యి చూపించారు. ఈ దఫా కూడా పారిస్ కట్టుబాటును కాలదన్నారు. వాతావరణ మార్పులను బూటకాలుగా ఆయన కొట్టిపారేయడం- శాస్త్రవేత్తలూ పర్యావరణ ప్రేమికులను దిగ్భ్రాంతపరుస్తోంది. జీవావరణానికి ప్రాణాంతకమైన కర్బన ఉద్గారాల కట్టడిలో అంతర్జాతీయ కృషి పలుచన కాకుండా ఇండియా, చైనా, యూరోపియన్ దేశాలు జాగ్రత్త వహించాలి. ప్రపంచ జనాభాలో మూడో వంతు హిందూ మహాసముద్ర తీరంలోనే నివసిస్తోంది. అక్కడ భూ, సాగర ఉపరితల ఉష్ణోగ్రతలు అదుపు తప్పకుండా చూసుకోవడానికి ఆయా దేశాలు ఉమ్మడి కార్యాచరణను సిద్ధం చేసుకోవాలి. లేకపోతే భవిష్యత్తు వాతావరణ వేడితో ప్రాణకోటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉంటాయి. ప్రపంచాదినేతలు వాతావరణ సమతుల్యత ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# అమెరికా యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి?

## విదేశీ విద్యార్థుల భవిష్యత్తుపై ట్రంప్ ఆంక్షలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క రెండవ పదవీకాలంలో ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలైన ఆక్స్‌ఫర్డ్, కొలంబియా యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి, విద్యా ప్రమాణాలు, అలాగే విదేశీ విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ చర్యలు విద్యా సంస్థల పరువును దెబ్బతీసేలా, విద్యార్థులను భయాందోళనకు గురిచేసేలా ఉన్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యాసం ట్రంప్ చర్యలు, వాటి పరిణామాలు, ఈ విశ్వవిద్యాలయాల సంక్షిప్త చరిత్ర, ప్రతిష్ఠ, విద్యార్థుల విజయాలను విశ్లేషిస్తుంది.

ట్రంప్ యొక్క పాలనా వ్యవస్థ, హార్వర్డ్, కొలంబియా వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలపై నిధుల కోతలు, విదేశీ విద్యార్థుల అడ్మిషన్లపై ఆంక్షలు,వారి వీసాలను రద్దు చేయటం ద్వారా కఠిన చర్యలు తీసుకుంది. ఉదాహరణకు, హార్వర్డ్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల అడ్మిషన్లకు అనుమతిని రద్దు చేసే ప్రయత్నం చేసినప్పటికీ, ఫెడరల్ కోర్టు దీనిని తాత్కాలికంగా అడ్డుకుంది. కొలంబియా యూనివర్సిటీకి 400 మిలియన్ డాలర్లకు పైగా నిధులను నిలిపివేస్తూ, యూనివర్సిటీ యొక్క మధ్యప్రాచ్య, దక్షిణాసియా, ఆఫ్రికన్ స్టడీస్ విభాగాన్ని రిసీవర్‌షిప్ కింద ఉంచాలని ట్రంప్ ఆదేశించారు. ఈ చర్యలు విశ్వవిద్యాలయాల అకాడమిక్, పరిపాలనా స్వేచ్ఛను దెబ్బతీస్తున్నాయని, విద్యా సంస్థల స్వయంప్రతిపత్తిని బలహీనపరుస్తున్నాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ట్రంప్ సర్కార్ విదేశీ విద్యార్థుల వీసాలను కూడా నిర్దాక్షిణ్యంగా రద్దు చేస్తోంది. ఒక నెలలోనే 1,000 మందికి పైగా విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి, ముఖ్యంగా హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్ వంటి సంస్థలలో. సామాజిక మాధ్యమాలలో భావప్రకటనలు, ఆందోళనలలో పాల్గొనడం వంటి కారణాలతో వీసాలు రద్దు చేయబడుతున్నాయి. ఇలాంటి చర్యలు విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తున్నాయి, వారి విద్యా లక్ష్యాలను అడ్డుకుంటున్నాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థకు 2024లో విదేశీ విద్యార్థుల నుండి 43.8 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది, కానీ ఈ ఆంక్షలు ఈ ఆదాయాన్ని దెబ్బతీస్తాయని యూనివర్సిటీలు ఆందోళన చెందుతున్నాయి.

**ఆక్స్‌ఫర్డ్, కొలంబియా యూనివర్సిటీల చరిత్ర, వాటి ప్రతిష్ఠ:**

ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, ఇంగ్లాండ్‌లో 1096లో స్థాపితమై, ప్రపంచంలోనే పురాతన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. దీని అకాడమిక్ రికార్డు అసమానమైనది, శాస్త్ర, సాహిత్య, రాజకీయ రంగాలలో అనేక నోబెల్ బహుమతి గ్రహీతలను తయారు చేసింది. ఆక్స్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్స్‌లో 71 నోబెల్ బహుమతి గ్రహీతలు, 12 రాజులు, 160 ఒలింపిక్ మెడలిస్టులు ఉన్నారు. దీని పరిశోధనా కార్యక్రమాలు ఆక్స్‌ఫర్డ్ ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ వంటి ఆవిష్కరణలకు దోహదపడ్డాయి. 1754లో న్యూయార్క్‌లో స్థాపితమైన కొలంబియా యూనివర్సిటీ అమెరికాలోని ఐవీ లీగ్ సంస్థలలో ఒకటి. ఇది 87 నోబెల్ బహుమతి గ్రహీతలను, ముగ్గురు అమెరికా అధ్యక్షులను (థియోడర్ రూజ్‌వెల్ట్, ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్, బరాక్ ఒబామా) తయారు చేసింది. జర్నలిజం, వైద్యం, ఆర్థిక శాస్త్రం వంటి రంగాలలో కొలంబియా అగ్రగామిగా ఉంది. దీని పులిట్జర్ బహుమతి కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

ఈ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడం ద్వారా విద్యా, సాంస్కృతిక వైవిధ్యాన్ని పెంచుతాయి. 2024లో అమెరికాలో 2.7 లక్షల భారతీయ విద్యార్థులు చదువుతున్నారు, వారు ఆర్థిక వ్యవస్థకు భారీగా సహకరిస్తున్నారు. ఈ విద్యార్థులు పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేస్తూ, కష్టపడి చదువుకుంటున్నారు, కానీ ట్రంప్ చర్యలు వారిని బెదిరిస్తున్నాయి. ఉదాహరణకు, సామాజిక మాధ్యమాలలో లైక్‌లు కొట్టినందుకు కూడా వీసాలు రద్దు చేయబడుతున్నాయని నివేదికలు సూచిస్తున్నాయి. ట్రంప్ యొక్క చర్యలు అమెరికా విశ్వవిద్యాలయాల ప్రపంచ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఆక్స్‌ఫర్డ్ వంటి సంస్థలు విద్యా స్వేచ్ఛ, ప్రామాణిక పరిశోధనా, మానవ హక్కులకు, స్వేచ్ఛా, స్వాతంత్ర్యలకు ప్రసిద్ధి చెందాయి. అయితే, ఫెడరల్ ప్రభుత్వ జోక్యం, నిధుల కోతలు వంటివి ఈ సంస్థల స్వయంప్రతిపత్తిని బలహీనపరుస్తాయి. కోర్టు తీర్పులను లెక్కచేయకుండా, ట్రంప్ ఈ చర్యలను కొనసాగిస్తున్నారని, ఇది అమెరికా యొక్క విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తుందని సంజయ్ జి. రెడ్డి వంటి విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఈ చర్యలు విదేశీ విద్యార్థులను అమెరికాకు రాకుండా నిరుత్సాహపరుస్తాయి, ఇది దీర్ఘకాలంలో అమెరికా యొక్క ఆర్థిక, విద్యా ,సాంస్కృతిక ప్రయోజనాలకు హాని కలిగిస్తుంది. విద్యా సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడం, విదేశీ విద్యార్థులకు సహకారం అందించడం ద్వారా అమెరికా తన ప్రపంచ ప్రతిష్ఠను తిరిగి నిలబెట్టుకోవాలి. ట్రంప్ యొక్క ఈ కక్షపూరిత చర్యలు కేవలం విద్యార్థులను బెదిరించడమే కాక, అమెరికా విశ్వవిద్యాలయాల విలువలను, వాటి దీర్ఘకాల చరిత్రను దెబ్బతీసే ప్రమాదం ఉంది.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# సామాజిక శాస్త్ర పరిశోధనలో "హైపోథీసిస్" పాత్ర

హైపోథీసిస్ అనేది శాస్త్రీయ పరిశోధనలో కీలకమైన అంశం. ఇది ఒక ఊహాజనిత ప్రతిపాదిత ప్రకటన. ఇది రెండు లేదా అంతకంటే ఎక్కువ వేరియబుల్స్ మధ్య సంబంధాన్ని సూచిస్తుంది. అలాగే దానిని పరీక్షించడం ద్వారా ధృవీకరించబడుతుంది లేదా తిరస్కరించబడుతుంది. సామాజిక శాస్త్ర పరిశోధనలో హైపోథీసిస్ ఒక దిక్సూచిలా పనిచేస్తుంది. ఇది పరిశోధనకు దిశానిర్దేశం చేస్తుంది.

హైపోథీసిస్ అనేది పరిశోధన సమస్యకు సంబంధి ంచిన ఒక ఊహాజనిత ప్రకటన, ఇది పరీక్షించదగినది అలాగే శాస్త్రీయ పద్ధతుల ద్వారా ధృవీకరించబడుతుంది. ఉదాహరణ కు, "సోషల్ మీడియా వినియోగం యువతలో ఒత్తిడి స్థాయిల ను పెంచుతుంది" అనేది ఒక హైపోథీసిస్. ఇది సోషల్ మీడియా (ఒక వేరియబుల్) మరియు ఒత్తిడి (మరొక వేరియబుల్) మధ్య సంబంధాన్ని సూచిస్తుంది.

### హైపోథీసిస్ యొక్క సాధారణ లక్షణాలు :

**1.స్పష్టత - నిర్దిష్టత:**

హైపోథీసిస్ స్పష్టంగా, సంక్షిప్తంగా, నిర్దిష్టంగా ఉండాలి. ఉదాహరణకు, "ఆన్‌లైన్ విద్య గ్రామీణ విద్యార్థులలో అకడమిక్ పనితీరును మెరుగుపరుస్తుంది" అనేది స్పష్టమైన హైపోథీసిస్, ఇది ఆన్‌లైన్ విద్య మరియు అకడమిక్ పనితీరు మధ్య సంబంధాన్ని నిర్దిష్టంగా సూచిస్తుంది. భారతదేశంలో 2020లో కోవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో ఆన్‌లైన్ విద్య విస్తృతంగా అమలు చేయబడింది. ఈ సందర్భం లో, గ్రామీణ విద్యార్థుల అకడమిక్ పనితీరుపై ఆన్‌లైన్ విద్య ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

**2. పరీక్షణీయత:**

హైపోథీసిస్ పరీక్షించదగినదిగా ఉండాలి. అంటే, దానిని డేటా సేకరణ ద్వారా ధృవీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ఉదాహరణకు, "మహిళా సాధికారత కార్యక్రమాలు గ్రామీణ మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంచుతాయి" అనేది సర్వేలు లేదా ఇంటర్వ్యూల ద్వారా పరీక్షించదగినది.

భారత ప్రభుత్వం యొక్క "మహిళా శక్తి కేంద్రం" కార్యక్రమం గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించిందా అని అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

**3.కార్యా, కారణం -సంబంధం :**

హైపోథీసిస్ రెండు వేరియబుల్స్ మధ్య సంబంధాన్ని లేదా కారణాన్ని సూచించాలి. ఉదాహరణకు, "నగరీకరణ పెరుగుద ల సాంప్రదాయ కుటుంబ విలువలను బలహీనపరుస్తుంది" అనేది నగరీకరణ మరియు కుటుంబ విలువల మధ్య సంబంధా న్ని సూచిస్తుంది. భారతదేశంలో వేగవంతమైన నగరీకరణ కారణంగా ఉమ్మడి కుటుంబాలు తగ్గుతున్నాయని అధ్యయనా లు సూచిస్తున్నాయి. ఈ హైపోథీసిస్ పై స్టేట్ మెంట్ ను పరీక్షించడానికి సహాయ పడుతుంది.

### సామాజిక శాస్త్ర పరిశోధనలో హైపోథీసిస్ ప్రాముఖ్యత:

**1. పరిశోధనకు దిశానిర్దేశం:**

హైపోథీసిస్ పరిశోధనకు స్పష్టమైన లక్ష్యాన్ని అందిస్తుంది. ఉదాహరణకు, "స్మార్ట్‌ఫోన్ వినియోగం విద్యార్థుల ఏకాగ్రతను తగ్గిస్తుంది" అనే హైపోథీసిస్ పరిశోధకుడిని విద్యార్థుల స్మార్ట్ ఫోన్ వినియోగం మరియు ఏకాగ్రత స్థాయిలపై దృష్టి పెట్టేలా చేస్తుంది. భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం విద్యార్థుల అధ్యయన అలవాట్లపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

**2. శాస్త్రీయతను నిర్ధారించడం:**

హైపోథీసిస్ పరిశోధనను శాస్త్రీయ పద్ధతులకు అనుగుణంగా ఉంచుతుంది. ఇది ఊహాగానాలకు బదులు డేటా ఆధారిత ఫలితాలను అందిస్తుంది. "కోవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో రిమోట్ వర్క్ ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపింది" అనే హైపోథీసిస్ సర్వేల ద్వారా పరీక్షించబడి శాస్త్రీయ ఫలితాలను అందించింది.

**3.సమస్యల పరిష్కారానికి సహాయం:**

హైపోథీసిస్ సామాజిక సమస్యలను అర్థం చేసుకోవడానికి అలాగే సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, "విద్యా అవకాశాలు పెరగడం బాలికల వివాహ వయస్సును పెంచుతుంది" అనే హైపోథీసిస్ బాల్య వివాహాల సమస్యను అధ్యయనం చేయడానికి ఉపయోగపడుతుంది. భారతదేశంలో "బేటీ బచావో, బేటీ పఢావో" కార్యక్రమం బాలికల విద్య మరియు వివాహ వయస్సుపై ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఈ హైపోథీసిస్ ఉపయోగపడుతుంది.

### హైపోథీసిస్‌ను నిర్లక్ష్యం చేయడం అసాధ్యం:

సామాజిక శాస్త్ర పరిశోధనలో హైపోథీసిస్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల పరిశోధన దిశాహీనంగా మారుతుంది మరియు ఫలితాలు నమ్మదగినవిగా ఉండవు. హైపోథీసిస్ లేకుండా, పరిశోధన అనవసర డేటా సేకరణకు దారితీస్తుంది మరియు శాస్త్రీయ సమర్థతను కోల్పోతుంది. ఉదాహరణకు, సోషల్ మీడియా యొక్క సామాజిక ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి హైపోథీసిస్ లేకపోతే, పరిశోధకుడు ఏ అంశాలపై దృష్టి పెట్టాలో తెలియక అయోమయానికి గురవుతాడు.

పరిశోధనకు -"పరిశోధనా సమస్యను" ఎంపిక చేసుకోవడం ఎంత ముఖ్యమో హైపోథీసిస్ ను రూపకల్పన చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. కొన్ని సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని అనుకున్నప్పుడు మాత్రమే హైపోథీసిస్ ను రూపొందించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. హైపోథీసిస్ రూపకల్పనకు ఖచ్చితమైన స్పష్టమైన, నియమాలు అంటూ ఏమీ లేవు. ఇది ఒక సమస్యను పరిష్కరించేందుకు తోడ్పడే ఒక చిన్న భాగం మాత్రమే. సత్యాన్ని గ్రహించే నేర్పు, సూక్ష్మ బుద్ధి ,వివేకం కలిగిన వారు దీనిని సమర్థవంతంగా రూపొందించగలుగుతారు. సూక్ష్మ బుద్ధి నుంచి విజ్ఞాన శాస్త్రాల పరిశోధనా ఫలితాలనుండి హైపోథీసిస్ ఏర్పడుతుంది. పరిశోధకుడి వ్యక్తిగత అనుభవాలు, మానవజాతి చరిత్రలో అభివృద్ధి మొత్తం పరిశోధకుల వ్యక్తిగత అనుభవాల నుండి, వారి విజ్ఞానం గ్రహణ శక్తి, సూక్ష్మ దృష్టి ,వివేకం మొదలైనవి వివిధ సమస్యలపై హైపోథీసిస్ రూపొందించడానికి సహకరిస్తాయి. సామాన్య ప్రజలకు సామాజిక సమస్యలు అతి మామూలు విషయాలుగా కనిపించవచ్చు. కానీ పరిశోధకులు వారి వారి జీవితానుభవాల నుంచి వాటి మధ్యన ఉన్న పరస్పర సంబంధాల్ని, వివిధ కోణాల నుంచి చూడగలుగుతారు. సహ సంబంధాలను ఊహించగలుగుతారు. ఇలాంటి ముందు చూపే హైపోథీసిస్ రూపకల్పనకు దారితీస్తుంది. అంతేకాకుండా పరిశోధకుడు కూడా సమాజంలో సభ్యుడు కనుక తాను నివసిస్తున్న సమాజంలో నిత్యజీవితంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులను పొందుతూ ఉంటాడు. వాటి నుండి ప్రేరణ పొందుతాడు. ఈ అనుభవాల, అవగాహనల నుండి సరైన హైపోథీసిస్ కు రూపకల్పన చేయవచ్చు. అలాగే పరికల్పన రూపకల్పనకు అంతకు ముందు జరిగిన పరిశోధన ఫలితాలు కూడా విలువైన ఆధారాలుగా ఉంటాయి. పరిశోధనకు ఎంపిక చేసుకున్న అంశానికి సంబంధించి అంతకుముందు జరిగిన అధ్యయనాల ఫలితాలను పరిశోధకుడు సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలి.అందుకు రివ్యూ ఆఫ్ లిటరేచర్ దోహదపడుతుంది.అప్పుడు తాను చేసే పరిశోధన అంశాన్ని గురించిన అనేక అంశాలను హేతుబద్ధంగా వివరించగలిగే సామర్థ్యాన్ని పొందగలుగుతాడు.

**హైపోథీసిస్‌లో రకాలు:**

డిస్ క్రిప్టివ్ హైపోథీసిస్ , రిలేషన్ హైపోథీసిస్, క్యాజువల్ హైపోథీసిస్ (కార్యా,కారణ పరికల్పన), వర్కింగ్ హైపోథీసిస్, నల్ హైపోథీసిస్, స్టాటిస్టికల్ హైపోథీసిస్,కామన్ సెన్స్ హైపోథీసిస్, కాంప్లెక్స్ హైపోతిసిస్, అనలిటికల్ హైపోథీసిస్ మొదలైన అనేక రకాలుగా ఉన్నాయి.

మొత్తానికి హైపోథీసిస్ సామాజిక శాస్త్ర పరిశోధనలో అత్యంత ముఖ్యమైన సాధనం. ఇది పరిశోధనకు దిశానిర్దేశం చేయడమే కాక, శాస్త్రీయతను నిర్ధారిస్తుంది, సామాజిక సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. దాని స్పష్టత, పరీక్షణీయత మరియు సంబంధం వంటి లక్షణాలు దీనిని నిర్లక్ష్యం చేయలేని అంశంగా చేస్తాయి. సమకాలీన ఉదాహరణలు హైపోథీసిస్ యొక్క ఆచరణాత్మక విలువను స్పష్టం చేస్తాయి. ఇది సామాజిక శాస్త్ర పరిశోధనలో ఒక అనివార్య సాధనంగా నిలుస్తుంది.



కోట దామోదర్
మొబైల్: 9391480475

# హజ్రత్ ఇబ్రాహీం.. ఇస్మాయిల్ అలైహివ సలాంలా స్మృతి చిహ్నమే బక్రీద్

*(ఈనెల 7న ఈదుల్ అజ్హా బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక వ్యాసం)*

ఎన్నో అందాలు, అద్భుతాలతో సుందర స్వరూపంతో కళకళలాడే ఈ ప్రపంచం నిజానికి పరీక్షాస్థలం. మానవ సమాజ సాఫల్యం కోసం పనిచేసే వారికి, గళమెత్తే వారికి ఇక్కడ అడుగడుగునా పరీక్షలు ఎదురైనా, ఎన్ని కష్టాల పర్వతాలు విరుచుకుపడినా, అదరక, బెదరక చెక్కుచెదరని మనోనిబ్బరంతో ఇసుమంతైనా సడలని ఆత్మ విశ్వాసంతో మొక్కవోని ధైర్యస్థయిర్యాలతో ఏటికి ఎదురీదుతూ ముందుకు సాగిన వారే విజయకేతనాన్ని ఎగురవేయగలరని మానవ చరిత్ర సాక్ష్యం పలుకుతుంది. మానవ ఇతిహాసంలో కనీవినీ ఎరుగని ఇలాంటి ఓ పరీక్ష సంఘటన దాదాపు ఐదువేల ఏండ్ల క్రితం సంభవించింది.

మానవ చరిత్రలో ఎవరు ఎదుర్కొనటువంటి పరీక్షను హజ్రత్ ఇబ్రహీం అలైహివసలాం ఎదుర్కొన్నారు. కన్నతండ్రి ఆయన్ని ఇంట్లోంచి గెంటేశాడు. ఊరివాళ్ళు తరిమేశారు. చివరికి పాలకులు కూడా అగ్నిపరీక్ష పెట్టి దేశ బహిష్కరణ చేశారు. ఇంతకూ ఇబ్రహీం చేసిన నేరమేమిటి తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న దురాచారాలను ఎదిరించాడు. అన్యాయాలను ప్రశ్నించాడు. అక్రమాలకు ఎదురుతిరిగాడు. బహు దైవారాధన, విగ్రహారాధన పాపమని చాటాడు. బలహీనవర్గాల గుండె గొంతుకగా మారాడు. అంటరానితనం సామాజిక నేరమన్నాడు. పుట్టుకతో ఎవరూ ఉన్నతులు, నీచులు కారని మానవులంతా సమానమేనని ప్రకటించాడు. పాలకుల అణిచివేత, పక్షపాతం, అధికార దర్పాన్ని నిర్భయంగా ప్రశ్నించాడు. కుల మతాలు, ప్రాంతీయ అసమానతలు, భాషా భేదాలు, లింగభేదాలు, రంగు రూపు లాంటి సమస్త వ్యత్యాసాలకు అతీతంగా మానవులందరికీ సమాన న్యాయం కావాలని నినదించాడు. వీటన్నింటికి ఇబ్రహీం కన్న తండ్రి అజర్ సహించలేకపోయాడు. సమాజం హర్షించలేకపోయింది. పాలకులు జీర్ణించుకోలేకపోయారు.

ఎంతమంది ఎన్ని కష్టాలు పెట్టినా అల్లాపై భారంవేసి స్థిరచిత్తంతో ముందుకు సాగారు. ఈ కష్టాల కడగండ్లన్ని ఇబ్రహీం వజ్ర సంకల్పం ముందు వెలవెలబోయాయి. ఏ పరీక్ష అయినా ఆయనను సన్మార్గం నుంచి ఇసుమంతైనా కదిలించలేక పోయింది. మానవత్వాన్ని, దేవుని ఏకత్వాన్ని ప్రచారం చేస్తూ దేశదిమ్మరిగా కాలం గడుపుతూ సంకల్పించిన కార్యాన్ని హజ్రత్ ఇబ్రహీం సాధించారు. దైవ పరీక్షల్లో నెగ్గిన ప్రియ ప్రవక్తలు తర్వాత ఇబ్రహీంకు మరో పరీక్ష ఎదురైంది. ఈసారి మానవుల నుంచి, పాలకుల నుంచి కాదు. మానవుల యావత్తు ప్రకృతి సృష్టికర్త, పాలకులకె పాలకుడైన సర్వాధికారి విశ్వ ప్రభువు అల్లాహ్ నుంచి, తొలి పరీక్షలో భార్య, కొడుకు ఇస్మాయిల్ అలైసలాంను ఎలాంటి జన సంచారం లేని, నిర్జన ఎడారిలో వదిలేసి రమ్మని ఆదేశించాడు. అల్లాహ్ దైవాదేశ పాలనలో ప్రభువు ఆదేశాన్ని శిరసావహించి అలాంటి ఎడారి ప్రదేశంలో వదిలేసి వెళ్లారు. ఇబ్రహీం కనీసం గొంతు తడుపుకుందామంటే చుక్కనీరు దొరకని స్థితిలో, వారి సహన స్థైర్యాలకు దైవంపై అచంచల విశ్వాసానికి ప్రసన్నుడైన దైవం వారి ఆకలి దప్పులను సమానంగా తీర్చగల ఒక చెలిమెను ప్రత్యక్షపర్చాడు. నేడు యావత్తు ప్రపంచ ముస్లింలు తీర్థ జలంగా సేవిస్తున్న ఊటబావి నీటి పేరే 'జమ్- జమ్'. మానవజాతి ఇతిహాసం కనివిని ఎరుగని పరీక్ష. విశ్వాస పరాకాష్టకు అనుపమాన సంకేతం. ఈసారి కన్న కొడుకు దైవమార్గంలో త్యాగం చెయ్యామని అల్లాహ్ హజ్రత్ ఇబ్రహీంను ఆదేశిస్తాడు. ఈ దైవాజ్ఞకు హజ్రత్ ఇబ్రహీం సంతోషంగా తలదాల్చాడు. క్షణమాత్రం కూడా ఆలస్యం చేయకుండా తనకు 90 ఏళ్ల వయసులో కలిగిన ప్రియ కొడుకు ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టేశారు. ఇబ్రహీం దీంతో సమస్త కారుణ్యకడలి పొంగిపోయింది. తన ప్రియదాసుడు హజ్రత్ ఇబ్రహీం పట్ల ప్రసన్నత పతాకస్థాయిలో ప్రచురించింది.

అప్పుడు విశ్వకారుణ్య మూర్తి అల్లాహ్ ఇలా అన్నారు.. నువ్వు స్వప్నంలో లీలామాత్రంగా చూసిన నా సూచనను నిజం చేసి చూపించావు. నీవు, నీ తనయుడు నా ఆజ్ఞాపాలన కోసం మానసికంగా సిద్ధమైన క్షణంలోనే నేను మీతో ప్రసన్నుడయ్యాను. నా ఈ పరీక్షలో మీరిద్దరూ ఘనమైన ఉత్తీర్ణులయ్యారు. భౌతికకార్యంగా మిగిలిపోయిన బలి తతంగంతో నాకేమాత్రం నిమిత్తం లేదు. ఇప్పుడు మీ విశ్వాసం పరిపూర్ణతను సంతరించుకొని, నా ప్రతి ఆదేశ పాలనలో అది నిరూపితమైంది. ఈ శుభ సందర్భంగా మీ త్యాగనిరతికి చిహ్నంగా, గుర్తింపుగా స్వర్గం (జన్నత్) నుంచి పొట్టేలును పంపిస్తున్నాను అని పలికింది. అప్పుడు ఇస్మాయిల్ స్థానంలో స్వర్గ పొట్టేలు జిబాహ్ ఖుర్బానీ చేశారు ఇబ్రహీం అలైసలాం. ఈతండ్రి కొడుకులైన ఇబ్రహీం, ఇస్మాయిల్ అలైసలాంల దైవ త్యాగస్మరనే, త్యాగనిరతికి ప్రతీకగానే ప్రపంచవ్యాప్తంగా జిల్హజ్ మాసంలో 10వ తేదీన యావత్తు ముస్లింలు ఈదుల్- అజ్జ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఆ రోజే పవిత్ర మక్కా నగరంలో హజ్ ఆరాధన జరుగుతుంది. ప్రపంచ ముస్లింలు మక్కాలోని కాబా గృహం చుట్టూ తవాఫ్ (ప్రదిక్షణలు) చేస్తూ అల్లహ్ ప్రార్థనలు చేస్తూ వేడుకుంటూ, మంచి జీవన ఫలాలను అందించి, సన్మార్గంలో నడిపించాలని వేడుకుంటాడు.



ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ (ఎం.ఎ., ఎంఫిల్)
ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్.
అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్.



ఒకసారి కాలికి దెబ్బ తగిలితే
మనం నడిచే దారి
అసలైందో కాదో చూసుకోవాలి
ఒకసారి చేయి దెబ్బ తగిలితే
మనం చేసే పని
మంచిదో కాదో తెలుసుకోవాలి
ఒకసారి మనసుకు దెబ్బ తగిలితే
మనం తీసుకున్న నిర్ణయం
సరైందో కాదో తెలుసుకోవాలి
ఇవన్నీ వదిలేసి మనమే గొప్ప
అనుకుంటే
రేపు దెబ్బ తగలడానికి
ఏమీ ఉండదు.

కొత్త అనిల్ కుమార్

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య



**చేవెళ్ల, జూన్ 5 (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా చేవెళ్ల కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భూతాపం తగ్గించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు పాండురంగారెడ్డి, బాలస్వామి, నర్సింలు,మరియు న్యాయవాదులు రాజశేఖర్, రామకృష్ణ, శివరాజ్ , సిహెచ్ రవీందర్, బి ఆనంద్, గిరి, విఠల్, అభిలాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, తలారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణతోనే పర్యావరణం

**హైదరాబాద్, జూన్ 5 (జనం సాక్షి) :** ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించకపోతే.. పర్యావరణానికి పెనుముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరించారు. నాలాల ద్వార ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువుల్లోకి చేరి పర్యావరణానికి పెను సవాల్‌గా మారుతున్నాయన్నారు. నాలాలు, చెరువుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నియంత్రించడానికి ఎవరికి వారు ముందుకు రావాలని కోరారు. మనం వాడే ప్లాస్టిక్ ఎక్కడకు చేరుతోందనే విషయమై ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైడ్రా కార్యాలయంలో పొల్యూషన్ ఆఫ్ వాటర్ బాడీస్ అనే అంశంపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పలువురు పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడారు. నాలాలు, మురుగు నీటి కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు ఆఖరకు వరదకు అడ్డుగా మారుతున్నాయని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై సూచనలు చేయాలని సదస్సుకు హాజరైన పర్యావరణవేత్తలను హైడ్రా కమిషనర్ కోరారు. ప్లాస్టిక్




నిషేధం.. లేదంటే రీసైక్లింగ్‌ను పటిష్టంగా చేయడమే పరిష్కారమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోజుకు 8 వేల టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని.. సరైన నిర్వహణ లేక చెరువులు, నదులు, కుంటలు, వాగులు వ్యర్థాలతో పూడుకుపోతున్నాయని అన్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న ఈ చెత్తను వేరు చేసి.. ఎరువుగా, ఇంధనంగా వినియోగించడంతో పాటు.. ప్లాస్టిక్‌ను మళ్లీ వినియోగించేలా చూడాలన్నారు.

**ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా..**

ప్లాస్టిక్ వ్యర్థాలు ఏ ప్రాంతం నుంచి ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయి... నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై దృష్టి పెట్టాల్సినవసరం ఉందన్నారు. చెత్తను కాలువలు, రోడ్డుమీద పడేయవద్దన్నది ఎంత వరకు సమంజసమో.. ఆ చెత్తను ఎక్కడ వేయాలో సూచించడం కూడా అంతే ప్రాధనమైనదిగా భావించాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. కఠిన నిబంధనల అమలు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యామ్నాయంగా వినియోగించే వారికి రాయతీలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. హైడ్రా అధికారులు, స్వచ్ఛభారత్ ప్రచారకర్త ఎం. సూర్యనారాయణ, స్మరణ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సుభాష్ రెడ్డి, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా. హిమబిందు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మధులిక చౌదరి తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## వంతెన పనుల పర్యవేక్షించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, మే 5 (జనంసాక్షి) :** తుర్కపల్లి గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రోడ్డుకింద వంతెన పనులను మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. పనుల్లో ఏ విధమైన ఆలస్యం లేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రైల్వే, పట్టణ పరిపాలన, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



**మర్పల్లి, జూన్ 5 (జనంసాక్షి) :** రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏఈఓ నీరజ అన్నారు. గురువారం మర్పల్లి మండల పరిధిలోని గుర్రం గట్టు తండాలో భూసార పరీక్ష కోసం మట్టిని ఎలా స్వీకరించాలో వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షలు చేసుకుంటే పంట దిగుబడిన ముందే అంచనా వేయవచ్చని అన్నారు. ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతుందన్నారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడి



**కుల్కచర్ల, జూన్ 5 (జనం సాక్షి) :** పంట మార్పిడి పద్ధతులను రైతులు అవలంబిస్తే అధిక దిగుబడిని సాధించవచ్చని డిఏఏటిటిసి తాండూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు లక్ష్మణ్, రాజేశ్వర్ రెడ్డి, పరిగి డీఏవో లక్ష్మి కుమారిలు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు శాస్త్రీయంగా వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారులు, కాంగ్రెస్ నాయకులు భీమ్ రెడ్డి, కృష్ణారెడ్డి, హనుమంతు రెడ్డి, సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో హైడ్రా కూల్చివేతలు

- ఎఫ్‌టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై అధికారుల దాడులు
- చిన్న రాయుని చెరువు పరిసరాల్లో 3 భవనాల కూల్చివేత

**అల్వాల్, జూన్ 5 (జనంసాక్షి) :** అల్వాల్‌లోని చిన్న రాయుని చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలపై అధికారులు బుల్డోజర్లు నడిపించారు. గురువారం ఉదయం మున్సిపల్, రెవెన్యూ శాఖల సంయుక్తంగా చేపట్టిన చర్యల్లో మూడు భవనాలను కూల్చేశారు. చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్) లోపల నిర్మించిన భవనాలు నీటి ప్రవాహానికి అడ్డుపడతాయని, ఇప్పటికే వారికి పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కూల్చివేతల సమయంలో కొంతమంది నివాసితులు



అధికారుల చర్యలకు నిరసన తెలిపారు. అయితే, నిర్మాణాలు పూర్తిగా ఎఫ్‌టిఎల్ లోపలే ఉన్నాయని, మునుపే సమాచారం ఇచ్చామని అధికారులు స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు భవిష్యత్తులో ఇలాంటి చర్యలు మరింత కఠినంగా తీసుకుంటామని వెల్లడించారు.

## సొంతింటి కల కారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**కీసర, జూన్ 5 (జనం సాక్షి) :** సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేద ప్రజల అవసరాలను గుర్తించి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గురువారం రోజున నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఏలూరు మల్లేష్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారులు మల్లేష్ కు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి కలను నెరవేర్చడం ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కలగానే మిగిలిందని ఆయన గుర్తు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ ఎంపీటీసీ పంగా



ముత్యాలు, కాంగ్రెస్ నాయకులు అన్నం రాజ్ సురేష్ , బాల్ నరసింహ, వైఎస్ ఆర్ పార్టీ నాయకులు సోమయ్య , ఫణీంద్ర కుమార్, ఏలూరు మల్లేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీ సమస్య పరిష్కారానికి కృషి



**శేరిలింగంపల్లి, జూన్ 5 (జనం సాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ సమస్యల పరిష్కారానికి, తద్వారా అభివృద్ధికి నిజాయితీతో ముందుకు సాగుతున్నానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్, హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలో కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయా డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గురువారం శంకుస్థాపన గావించారు. ప్రధానంగా మాతృశ్రీ నగర్ కాలనీలో 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు, జనప్రియ నగర్ ఫేస్-2 కాలనీలో 85 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్వహించ తలపెట్టిన యుజిడి పనులకు, రామకృష్ణ నగర్ మరియు ప్రజల సిటీ కాలనీలో 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, ఆఫీస్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ లు హాజరై సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లతో కలిసి పీఏసీ చైర్మన్ అరికపూడి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి కాలనీని సమగ్రంగా అభివృద్ధి చేసుకోవడానికి ఆస్కారం లభిస్తుందని అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సుదీర్ఘకాలం ప్రజా పాలనలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి వీధి, కాలనీ సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర ప్రభుత్వ పెద్దల సహాయ సహకారాలతో వందల కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను నియోజకవర్గానికి కేటాయింపజేసి అద్భుతమైన అభివృద్ధిని ప్రజలకు కానుకగా అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో కొనసాగాల్సిన అవసరం ఉందని చైర్మన్ అరికెపూడి గాంధీ వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అద్భుత ప్రగతిపదంవైపు మళ్లించే బాధ్యతను తాను భుజాన వేసుకుని, శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేతల సహకారంతో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా గురుతర బాధ్యతను నిర్వర్తిస్తున్నానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జలమండలి విభాగం డిజిఎం అమీరుద్దీన్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి



**చేవెళ్ల, జూన్ 5 (జనంసాక్షి) :** యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీలేడీస్ ఎంపోరియం కిడ్స్ వేర్ ను గురువారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసి సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ తమ కాళ్లపై వారు నిలబడేలా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. ఎంచుకున్న వ్యాపారంలో రాణించేలా కష్టపడాలని తెలిపారు. ప్రొప్రైటర్ కురమూర్తి కుమార్, మానస దంపతులు వ్యాపార రంగాలలో రాణించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత రెడ్డి, మిర్జాగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి జనార్ధన్, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని కృషి చేద్దాం




**యాచారం, జూన్ 5 (జనం సాక్షి) :** మానవ మనుగడకు దోహదపడుతున్న పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంతో పాటు పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో శైలజ అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది మొక్కలు నాటి గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో పరిసరాల పరిశుభ్రత తో పాటు రోడ్డుకు ఇరువైపులో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నాటారు. ఇందులో భాగంగా నజ్దిక్ సింగారంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందన్నారు. లేదంటే భవిష్యత్తు తరాలు అంధకారం అవుతాయన్నారు. అనంతరం మొక్కల పెంపకం ఆవశ్యకతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంతింటి కల సాకారం

- లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలు పంపిణీ
- మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు

**తలకొండపల్లి, జూన్ 5 (జనంసాక్షి) :** సామాన్యుడి సొంతింటి కలను సాకారం చేసేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సామాన్యుడి సొంతింటి కల సాకారం కానుందని సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఉపసర్పంచ్ కంఠం సురేందర్, గ్రామ కార్యదర్శి జెమినోద్దీన్, అంగన్వాడి టీచర్ యమునా, ఎండి గౌస్, భూదుల జంగయ్య, పోలే చెన్నయ్య, పోలే రాములు, మైసయ్య, గోపాలకృష్ణ, కంఠం కృష్ణయ్య, ముకురాల జంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి

- ఆర్డీవోకు గ్రామస్తుల వినతి

**యాచారం, జూన్ 5 (జనం సాక్షి) :** మొండి గౌరెల్లిలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డిఓ అనంతరెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప పాల్గొని గ్రామస్తులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు. భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసే 19, 68, 127 సర్వే నెంబర్లలోని అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు వినతిలో కోరారు. ఏళ్ల తరబడిగా భూముల్లో రైతులు భూములు దున్నుకొని జీవనం కొనసాగిస్తున్నారని రైతుల ఎవరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు పాస్ పుస్తకాలు లేకపోవడంతో ప్రభుత్వాల ద్వారా పొందే సంక్షేమ పథకాల లబ్ధి వర్తించకపోగా రైతులు సంక్షేమ పథకాల లబ్ధి విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారని విషయాన్ని గమనించాలని కోరారు. అనంతరం 19, 68, 127 సర్వే నెంబర్లలోని అసైన్డ్ భూముల్ని పలువురు గ్రామస్తులతో ఆర్డిఓ పరిశీలించారు. భూముల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. పది రోజుల్లో నేరుగా రైతుల్ని కలెక్టర్ వద్దకు




తీసుకెళ్లి తద్వారా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్డీవో వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, నాయకులు మర్పల్లి అంజయ్య, తాండ్ర రవీందర్, పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
06 జూన్ 2025

# పూర్ణాహుతితో పరిసమాప్తమైన విగ్రహ ప్రతిష్ట వేడుకలు

- హాజరైన విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ ప్రభుత్వ సలహాదారు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు

**శివ్వంపేట, జూన్ 5 (జనంసాక్షి) :** హిందూ ధర్మాన్ని దేశాన్ని కాపాడేది స్త్రీ మూర్తులేనని గుంటూరు విశ్వ గురుపీఠం పీఠాధిపతి విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ అన్నారు. శివంపేట మండలం గూడూరు గ్రామంలో అధునాతన అంగులతో నిర్మించిన షిరిడి సాయిబాబా, దత్తాత్రేయ స్వాముల యంత్ర, మూర్తి ప్రాణా ప్రతిష్ట కార్యక్రమాలు గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో, ఆగమ శాస్త్ర పండితులు పుల్లేటికుర్తి గణపతి శర్మ, యజుర్వేద వేద పండితులు, శివోపాసకులు వామన శర్మ సమక్షంలో జరిగిన పూజాది కత్రువులు గురువారం జరిగిన మహా పూర్ణాహుతితో ప్రతిష్ట ఉత్సవాలన్నీ పరిసమాప్తమయ్యాయి. ఈ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున 5 గంటలకు గవ్యాంత పూజలు, పీఠపూజలు, రత్నన్యాసము, సుముహూర్తం 7 గంటల 45 నిమిషాలకు యంత్రస్థాపనలు, బింబస్థాపనలు, శిఖరధ్వజ, సాయిబాబా, దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్టలు, అష్టబంధన, జీవన్యాసం, కుంభాభిషేకములు, మహా పూర్ణాహుతి, మహా దాశీర్వచనాలు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వ గురు పీఠం పీఠాధిపతి విశ్వం జీ విశ్వ యోగి మహారాజ్ భక్తులకు పలు ప్రవచనాలు చేశారు. భక్తి, సేవలతో మానవులకు మేలు చేయాలి తప్ప కీడు చేయవద్దన్నారు. ఒక బటన్ నొక్కితే దేశము నాశనం అవుతుందని అంటున్నారు. కానీ సనాతన ధర్మమనే బటన్ నొక్కితే ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పుతాం,



ప్రపంచవ్యాప్తంగా జనాలకు మేలు జరగాలి, శాంతిని నెలకొల్పాలి, యుద్ధాలతో, ఒకరిపై ఒకరు రాజకీయాలతో ఏమి సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. శివకుమార్ గౌడ్ నిర్మించిన ఈ దేవాలయాలు దివ్యమైన విశ్వ క్షేత్రంగా విరాజిల్లుతాయన్నారు. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులను ప్రముఖ వేద పండితులు వేద మంత్రాలతో వేద మహా ఆశీర్వాదం ఇచ్చారు.

### గురుపీఠంలో ప్రముఖుల పూజలు

గూడూరు గ్రామ శివారులో నాభూతో నా భవిష్యతి అనే విధంగా నిర్మితమైన శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, సాయిబాబా మూర్తి, యంత్ర ప్రతిష్టాపన మహోత్సవాలకు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ దంపతులు, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి సింగయిపల్లి నర్సింగరావు దంపతులు, బిజెపి నాయకులు మురళి యాదవ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, మండల




కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మండల పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, లక్ష్మీకాంతం, తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, మాధవరెడ్డిలు హాజరై దేవాలయంలో సాయిబాబా, దత్తాత్రేయ మహా స్వాముల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా, వచ్చిన ప్రముఖులకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతూ, సన్మానాలు చేస్తూ, గురుపీఠం ట్రస్ట్ సభ్యులు రమణ గౌడ్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు, బ్రాహ్మణోత్తములకు శిఖరా ధాత వనజ విజయ్ కుమార్ దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుపీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రమణ గౌడ్, మహేష్ గుప్తా, నోముల హనుమంత్, రాజ్యం బిక్షపతి యాదవ్, మారెళ్ళ మోహన్ రావు, శాస్త్రుల వామన శర్మ, లతోపాటు యజమాన్య కుటుంబ సభ్యులు జిన్నారం మానస శివకృష్ణ, జిన్నారం మాధురి అభినవ్ భాస్కర్, విశ్వ శ్రీ లాచాంబర్స్ సిబ్బందితోపాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలోని తన్మయత్వం పొందారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

- మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి



**మహమ్మదాబాద్/గండీడ్, జూన్ 5 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం చెన్నాయపల్లి తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు, వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు, సన్న రకంవరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్సు ప్రభుత్వం అందజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, రమేష్నా యక్ గోపాల్ నాయక్, రెడ్డి నాయక్, రెడ్యానాయక్, లాలూ నాయక్, రాజునాయక్, రవి, ఆంజనేయులు, బచ్చప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి

- అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు



**గద్వాల్ రూరల్, జూన్ 5 (జనంసాక్షి) :** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని గద్వాల రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని 12 గ్రామాల రైతులు గత తొమ్మిది నెలలుగా శాంతియుతంగా వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. జనవరి నెలలో రైతుల నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా ప్రభుత్వం తరపున మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్ పరిశ్రమను రద్దు చేస్తామని రైతులకు హామీ కూడా ఇచ్చారని అన్నారు కానీ రైతుకు వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉండగా అర్ధరాత్రి కంపెనీ యాజమాన్యం జెసిబిలు కంటైనర్ల సహాయంతో కూలీలను తీసుకువచ్చి ఏకపక్షంగా నిర్మాణానికి పనులు చేపట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, వెంకటస్వామి, కురువ పల్లయ్య, వాల్మీకి సింగరాజు, మద్దిలేటి, సుభాన్, టవర్ మబ్బుల్, ఆంజనేయులు, జమ్మిచెడు కార్తీక్, బీరెల్లి దానయ్య, నాగన్న, ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సును సందర్శించిన అదనపు కలెక్టర్



**మల్దకల్, జూన్ 5 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బూడిదిపాడు గ్రామంలో జరిగిన భూభారతి సదస్సుకు జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి లక్ష్మీనారాయణ సందర్శించారు. అక్కడ అధికారులను ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సులో రైతులు భూ సమస్యలు పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కారం కోసం అధికారులు గ్రామాలలో సమస్యలను పరిష్కారం చేయనున్నారు. బూడిదపాడు గ్రామంలో 10 దరఖాస్తులను స్వీకరించారు. తాటికుంట గ్రామంలో భూభారతి సదస్సులో ఇన్చార్జి తాసిల్దార్ ఝాన్సీరాణికి 38 దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ై మధు, ఏఆర్ఐ మహేందర్ సిబ్బంది చవాన్, శీను, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి నర్వలో రెవెన్యూ సదస్సు

- తహసిల్దార్ మల్లారెడ్డి

**మక్తల్, జూన్ 5 (జనంసాక్షి) :** ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. మండలంలోని ఉందేకోడ్ రైతువేదికలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో భూ సమస్యలు, పాస్బుక్ సమస్యలు, రీ-సర్వే, మ్యుటేషన్కు సంబంధించిన మొత్తం 16 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించినట్లు తహసిల్దార్ మల్లారెడ్డి తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ సందేహాలను ఈ సదస్సుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మల్లారెడ్డి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. డాక్యుమెంట్లు లేనివారు, పూర్వం తప్పులు పడిన వాటికి సంబంధించిన సరైన డాక్యుమెంట్లను జతపరచి సరిచేసుకోవాలని సూచించారు. రైతుల నుంచి



స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని పట్టాదారు, భూ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్లు బాలరాజు, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జరిమానా ఒకరికి జైలు



**ఉర్కొండ, జూన్ 5 (జనం సాక్షి) :** జిల్లా ఎస్పీ ఆదేశానుసారం వాహనాల తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడిపేన ముగ్గురికి జరిమానా, ఒకరికి జైలు శిక్ష విధించినట్లు ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనానికి సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సందర్భంగా తెలియజేశారు.

# ఇథనాల్ కంపెనీ అనుమతులను వెంటనే రద్దు చేయాలి

**బెజ్జంకి, జూన్ 5 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని గుగ్గిళ్ళ, పోతారం గ్రామాల పరిధిలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇథనాల్ కంపెనీ రద్దులకై ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారు, పోరాట ఫలితంగా నిర్మల్ జిల్లా దిలావర్పూర్ లో ఇథనాల్ కంపెనీ రద్దయింది అలాగే ఇప్పుడు జోగులాంబ గద్వాల జిల్లాలో పెద్ద ఎత్తున పోరాటం నడుస్తుంది ఈ పోరాటం కూడా విజయవంతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో కూడా ఇథనాల్ కంపెనీ వ్యతిరేక ఉద్యమం పెద్ద ఎత్తున నడుస్తుంది ఈ పోరాటాల స్ఫూర్తి తోటి మన మండలంలో కూడా పెద్ద ఎత్తున పోరాటాలు చేసేందుకు మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు ఉద్యమంలో కలిసి రావాలని సిపిఎం పార్టీ కోరుతుంది. మండలంలో ఉన్న అన్ని పార్టీలు ప్రజా సంఘాలు కలిసి రావాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుంది అని అన్నారు. గుగ్గిళ్ళ, పోతారం గ్రామాల శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెని వలన చుట్టూ 10 గ్రామాల పరిధిలో భూసారం దెబ్బతిని పంటలు పండక ఎడారిగా మారే అవకాశం ఉంది అని అన్నారు. ఈ కంపెనీ నుండి వెలువడే విషవాయువుల వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, ప్రకృతి ద్వంసం అయి కాలుష్యం




బారిన పడి ప్రజల ఆరోగ్యాలకు, ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తరతరాలుగా గ్రామాల్లో ఉన్న ప్రజలు ఇక గ్రామాలలో ఉండే పరిస్థితి ఉండదని, భూగర్భజలాలు అడుగంటి పోయి త్రాగునీరు, సాగునీరు పంటలపై ప్రభావం పడి ప్రజలు జీవించలేని పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కంపెనీ పరిధిలోని గ్రామాల ప్రజలు కంపెనీ నిర్మాణం చేపట్టవద్దని నిరసనలు తెలియజేస్తున్నా కంపనీ యాజమాన్యం పట్టించుకోకుండా పనులను కొనసాగిస్తుందని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ఇథనాల్ కంపనీ అనుమతులు రద్దు చేయాలన్నారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయి కృష్ణ, బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలన్నీ పరిష్కారం

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**పటాన్‌చెరు, జూన్ 5 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం పఠాన్చెరువు మండలం, క్యాసారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అంతకు ముందు గ్రామంలో మొక్కలను నాటారు. జిల్లా వ్యాప్తంగా పచ్చదనం పెంపొందించేందుకు విరివిగా మొక్కలు నాటలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి చట్టం అని అన్నారు. భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సరీలను సందర్శించిన ఎంపీడీవో

**ఉర్కొండ, జూన్ 5 (జనం సాక్షి) :** మండలంలోని ముచర్లపల్లి, ఊర్కొండ గ్రామాల్లోని నర్సరీలను ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు, ఈ జీ ఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి ఈ జీ ఎస్ అన్ని ప్యారా మీటర్లపై, పారిశుధ్యం, గ్రామ పంచాయతీ ఆడిట్, ఈజీఎస్ సోషల్ ఆడిట్ ప్యారాలపై, బడిబాట గ్రామసభలు నిర్వహించుటకు, ఇందిరమ్మ ఇండ్లు, వనమహోత్సవం యాక్షన్ ప్లాన్ మొదలగు అంశములపై చర్చించడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో నర్సింహా(ఏపీఓ), లక్ష్మమ్మ, పర్యవేక్షకులు, రోజా(టెక్నికల్ అసిస్టెంట్), పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- అదనపు కలెక్టర్ నగేష్

**అల్లాదుర్గం, జూన్ 5 (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలం లోని సీతానగర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అనంతరం పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడకు ఎంతగానో దోహదపడతాయని కాలుష్యం నియంత్రించడం ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం" అనే నినాదంతో ప్రకటించారని తెలిపారు. పర్యావరణ ప్రాధాన్యత, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లయ్య, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏ పి ఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి అనిత, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన మొదటి అదనపు జిల్లా జడ్జి

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 5 (జనం సాక్షి) :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర ఆదేశాల ప్రకారం గురువారం కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి అదనపు జిల్లా జడ్జి కే. జయంతి ముఖ్య అతిథిగా హాజరై కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ పర్యావరణం అంటే మన చుట్టూ ఉండే సహజ వాతావరణన్ని గాలి, నీరు, నేల, వృక్షాలు, జంతువులు, మానవుడిలా అన్ని అంశాలు కలిసి ఉంటాయని పర్యావరణం మనకు జీవనాధారం



అని అన్నారు. పర్యావరణం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన ప్రాధాన్యతను సంపాదించింది ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని వర్షాకాలంలో మొక్కలు నాటి రాబోయే తరానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెండో అదనపు జిల్లా జడ్జ్ పిపి కృష్ణార్జున, మూడో అదనపు జిల్లా జడ్జి సునీత రవీంద్రారెడ్డి, నాలుగో అదనపు జిల్లా జడ్జి లావణ్య, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి డీవీర్ తేజో కార్తీక్, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ దీప్తి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి అనిత, జూనియర్ సివిల్ జడ్జ్ మొబైల్ కోర్ట్ టీ. దుర్గా రాణి, బారాసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయవాదులు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి,జూన్ 5 (జనంసాక్షి):** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. గురువారం వరంగల్ జిల్లా సంగెం మండలంలోని కాపులకనపర్తి , పల్లారుగూడెం గ్రామాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు గురువారం కలెక్టర్ సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ద్వారా భూసమస్యలు పరిష్కారానికి రైతులకు సులభతరమైన విస్తృత సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సదస్సులను జిల్లాలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటారన్నారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజ్ కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పంట రుణాలివ్వాలి

- **బ్యాంకు ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**




**పాలకుర్తి, జూన్ 5 (జనంసాక్షి) :** సకాలంలో రైతులకు పంట రుణాలివ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదుట తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచెర్ల సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. వర్షాకాలం పంటకు అర్హులైన రైతుందరికి పంట రుణాలు ఇవ్వాలని, రైతులకు రైతు బీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, ముస్కు ఇంద్రారెడ్డి, వేల్పుల కొంరయ్య, బెల్లి సంపత్, తదితరులు ఉన్నారు.

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

- **విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలి**
- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, జూన్ 05(జనంసాక్షి) :** ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా దుకాణంలో పత్తి విత్తనాలు కొనుగోలుకు వచ్చిన రైతును ఎన్ని సంవత్సరాల నుండి ఈ షాపు లో విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు, విత్తనాల నాణ్యత ఏవిధంగా ఉంది, రసీదు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకొన్నారు. విత్తన కొనుగోలు రసీదులు జాగ్రత్త గా పొందుపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం తీసుకోవాలి

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నస్పూర్, జూన్ 5, (జనంసాక్షి):** జిల్లాలో రేషన్ కార్డ్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఒకేసారి మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.గురువారం నస్పూర్ పట్టణంలోని 5,6 నెంబర్లు గల చౌక ధరల దుకాణాలను సందర్శించి రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడారు.ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా జూన్,జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఈనెల 30వ తేదీ వరకు రేషన్ కార్డుదారులకు ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే ఈ-పాస్ ఇంజనీర్లు వెంటనే పరిష్కరించి,బియ్యం పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని,రేషన్ కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,చౌక ధరల దుకాణాల వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్న బియ్యం తీసుకోవచ్చని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను మండల స్థాయిలో మండల తహసీల్దార్లు,జిల్లాస్థాయిలో జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షిస్తారని,బియ్యం నిల్వలు అవసరం ఉన్నట్లయితే తమను సంప్రదించినట్లయితే వెంటనే సరఫరా చేయడం జరుగుతుందని,రేషన్ కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, జూన్ 5 (జనం సాక్షి):** ఐడిఓసీ కార్యాలయ సమావేశపు హాలులో వర్షాకాలంలో వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని శాఖల అధికారులతో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే వర్షాకాలంలో వచ్చే వరదలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మన జిల్లాకు ప్రత్యేక రిజర్వ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2023వ సంవత్సరంలో అత్యధిక వర్షపాతం నమోదయిందని, చెరువులు తెగిపోయి మోరంచపల్లి గ్రామంతో పాటు మరి కొన్ని గ్రామాలు వరద ముంపు గురయ్యాయని తెలిపారు. అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా చెరువులను పరిశీలించి పటిష్టతను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. చెరువు కట్టలను పరిశీలించాలని సూచించారు. చెరువులలో నీటి నిల్వలపై ప్రతి రోజు పై నివేదికలు అందించాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు కల్వర్టులు, లోలెవల్ వంతెనలు, పాత వంతెనలను పరిశీలించి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతి, మున్సిపాల్టీ అధికారులు గ్రామాలు, పట్టణ పరిధిలో వరదలు సంభవించే ప్రాంతాలల్లో చెత్త చెదారాలను తొలగించి. మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలన్నారు. వరద ప్రవాహానికి నీటి మునిగే గ్రామాలలో కాలువలల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని సూచించారు. నీటి నిల్వలు వల్ల మురుగునీటి కాల్వల నుండి నీరు పారి ప్రజలకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు. గ్రామాలలోను, మున్సిపల్ పరిధిలోను శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వర్షాల సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అంటు వ్యాధులు నియంత్రణకు దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వరదలు సంభవించే ప్రాంతాలల్లోను, వాగులు, చెరువు కట్టలు, ముంపు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వరిగిపోకుండా దృఢంగా ఉండేంలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్స్య శాఖ ద్వారా గ్రామాల వారిగా గజ ఈతగాళ్లను అందుబాటులో తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ముంపు ప్రాంత రైతులను అప్రమత్తం చేయాలని ఎరువులు, ఇతర వ్యవసాయ సంబంధిత వస్తువులు భద్రపరిచేలా అవగాహన కల్పించాలని సూచించారు. వరదలు సమయంలో వ్యవసాయ పనిముట్లు ముంపుకు గురికాకుండా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలలో భాగంగా ప్రసవ సమయం దగ్గర ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి సురక్షిత ప్రాంతాలను తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. నీటి నిల్వలు ఉన్న చోట దోమలు వ్యాప్తి నిరోదానిక్ ఆయిల్ బాల్స్ వేయాలని, ఆశా సిబ్బంది గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో కావలసిన వ్యాక్సిన్ లు ,ఇతర మందులను సమృద్ధిగా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆర్ డబ్ల్యూ ఈఎస్ శాఖ ద్వారా త్రాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని క్లోరోస్కోప్ పరికరం ద్వారా ప్రతి రోజు నీటి నాణ్యతలను పరిశించాలని తెలిపారు. అగ్నిమాపక, ఎస్డీఆర్ఎఫ్ అధ్వర్యంలో 20 మంది ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదేని సమయంలో ఎక్కడ చెరువులు తెగినా వరదలు వచ్చిన అధికారులు వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని పోలీస్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని గత 5 సంవత్సరాలలో తహసీల్దార్ లు తమ మండలాల పరిధిలో ఎక్కడ ఎక్కడ వరదలు సంభవిస్తాయో అట్టి ప్రాంతాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో సహాయక కేంద్రాల ఏర్పాటుకు గజ ఈతగాళు , అందుబాటులో ఉన్న బోట్లను రెడీ చేసే పెట్టుకోవాలని అందరూ అధికారులు సమన్వయంగా ఉంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి, డిఆర్డీఓ, తహశీల్దార్లు, ఎంపిడిఓలు,మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

# ప్రమాదకారంగా ఎక్కెల 163వ జాతీయ రహదారి

- **పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల రక్షణ కోసం రోడ్డు మరమ్మతులు**
- **రోడ్డు మరమ్మత్తులు ప్రమాదాలకు కారణం**
- **ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి**



**ఏటూరునాగారం, జూన్ 05(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం, ఎక్కెల అటాచ్ 163వ జాతీయ రహదారి రోడ్డు ప్రమాద కారంగా మారింది. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్య పరిష్కారం చేయడం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు గురువారం స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ, మన సమాజంలో రహదారులు అనేవి ప్రధాన రవాణా మార్గాలు వీటి ద్వారా ప్రజలు, వస్తువులు ఒక చోటినుంచి మరొక చోటికి సురక్షితంగా ప్రయాణిస్తారు. రోడ్లు దెబ్బతినడం సహజం వాటికి మరమ్మత్తులు అవసరం అవుతాయి. కానీ ఈ రోడ్డు మరమ్మత్తులు సక్రమంగా చేయకపోతే, అవే ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయి.

**మరమ్మత్తుల వల్ల ప్రమాదాలు కలిగే పరిస్థితులు**

రోడ్డు పునరుద్ధరణ జరుగుతున్నప్పుడు 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్ ' వంటి బోర్డులు లేకపోతే వాహనదారులు గుర్తించలేరు. అవతలి మార్గం తెలియకపోవడం మార్గం మూసివేయడం వల్ల వాహనదారులు తప్పుదారి ఎంచుకుని ప్రమాదంలో పడుతారు. రాత్రివేళల్లో తగిన వెలుతురు లేకపోవడం చీకటిలో గుంతలు, తవ్వకాలూ కనిపించక ప్రమాదాలు సంభవిస్తాయి. తాత్కాలికంగా చెడు పనితనంతో చేసిన మరమ్మత్తులు అసమానమైన ఉపరితలాలు వాహనాలు అదుపు తప్పేలా చేస్తాయి.

**నివారణ చర్యలు:** హెచ్చరిక బోర్డులు కంకాలు ఏర్పాటు చేయాలి. ప్రతి మరమ్మతు ప్రాంతంలో స్పష్టమైన సూచనలు ఉండాలి. చక్కటి లైటింగ్ ఏర్పాటు చేయాలి. రాత్రివేళల్లో రహదారి కనిపించేలా తాత్కాలిక దీపాలు వేసే ఏర్పాటు చేయాలి. ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలి. రోడ్డు పనులు ఎక్కడ జరుగుతున్నాయి, దారి మళ్లింపు ఎక్కడ ఉందో ప్రజలకు తెలియజేయాలి. త్వరితంగా పనులు పూర్తిచేయాలి. రహదారులు ఎక్కువ రోజులు మూసివేయకుండానే పనులు పూర్తిచేయాలి.

**సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ:** ఇంజినీర్లు, అధికారులు పనులను నాణ్యతతో, భద్రతతో నిర్వహించాలి. రోడ్డు మరమ్మత్తులు అవసరం అయినప్పటికీ, అవి జాగ్రత్తగా, సమయపాలనతో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేయాలి. చిన్న తప్పిదం ఒక పెద్ద ప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది. అందుకే "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు

**వాహనాల పరిశీలన:**

బ్రేకులు, లైట్లు, టైర్లు, సిగ్నల్స్ తదితరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అన్నది తరచూ పరిశీలించాలి. మరమ్మతులు జరుగుతున్న ప్రాంతాల్లో ముందుగానే హెచ్చరికలు ఏర్పాటు చేయాలి. మచ్చలేని, సరిగ్గా కనిపించే రోడ్డు మార్కింగ్‌లు ఉంచాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. స్కూల్‌లు, కాలేజీలు, డ్రైవింగ్ స్కూల్‌లలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రోడ్డు భద్రతపై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.

**పోలీసుల పటిష్ట తనిఖీలు:** స్పీడ్ గనర్లు, సీసీ కెమెరాలు వినియోగించడం, నియమాలు అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం,

అత్యవసర సేవలు మెరుగుపరచడం, ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సహాయం అందేలా 108, పోలీస్ మొదలైన నెంబర్లను అందుబాటులో ఉంచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

- **అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 05 ( జనం సాక్షి ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్టేషన్ ఘన్పూర్ లో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పర్యటించి మున్సిపల్ కార్యాలయం లో మొక్కను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణ హితం కోసం పాటుపడాలన్నారు.ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు, వివిధ పండుగలు, శుభకార్యాలలో ఒక మొక్కను నాటడం అలవాటుగా పెట్టుకోవాలన్నా రు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సందర్శించి మున్సిపల్ కమీషనర్ తో కలిసి అధికారులు, సిబ్బంది తో కార్యకలాపాలను సమీక్షించారు. విధులకు సకాలం లో హాజరుకావాలన్నారు. నిర్ణీత సమయంలో పన్నుల వసూళు జరగాలన్నారు. నిరంతరం త్రాగునీటిని క్లోరి నేషన్ చేస్తూ సరఫరా సజావుగా కొనసాగాలన్నారు. మురుగు కాలువలను శుభ్రపరచాలని, మురికివాడల లో ప్రాధాన్యత నిస్తూ పారిశుధ్యం మెరుగు పరుస్తూ బ్లీచింగ్ చేయించాలన్నారు. ఎల్లవేళలా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు.వీధిలైట్లు లేనిచోట ఏర్పా టు చేయాలన్నారు. ఫిర్యాదులు వస్తే రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.రిజిస్టర్ ల నిర్వహణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్, సీనియర్ అకౌంటెంట్ నితిన్, జూని యర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సుమలత, సందీప్, మున్సి పాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని సంరక్షించండి

- **పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ**



**వరంగల్ ఎంజీఎం, జూన్ 5(జనంసాక్షి):** ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని సంరక్షించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (జూన్ 5)ను పురస్కరించుకొని మెప్మా బల్దియా శానిటేషన్ విభాగాల ఆధ్వర్యంలో హన్మకొండ లోని అంబేద్కర్ జంక్షన్ నుండి పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ళ వేణుమాధవ్ ఆడిటోరియం.వరకు నిర్వహించ తలపెట్టిన అవగాహన ర్యాలీని కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ తడి పొడి చెత్త ను వేరు చేసి అందించాలని ప్లాస్టిక్ ను విడనాడి బట్ట జాట్ సంచులను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవ థీమ్ ప్లాస్టిక్ ను నియంత్రించాలని సూచించడం జరిగిందని అందుకు అనుగుణం గా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి.ఎం.హెచ్.ఓ. డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు అనిల్, వెంకన్న, ధరమ్ సింగ్, భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

- **మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి..**
- **వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా, నిరసన**



**భూపాలపల్లి , జూన్ 5 (జనం సాక్షి):** దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆపరేష న్ కగార్ ను నిలిపివేయాలని కోరుతూ సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాదులతో చర్చలు జరిపిన ప్రభుత్వం అసమానతల కోసం పోరాటం చేస్తున్న మావోయిస్టులను అతి కిరాతకంగా ఎన్కౌంటర్ లో చంపడం దుర్మార్గం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని మావోయిస్టుల తో శాంతి చర్చలు జరిపి జనజీవన స్రవంతిలో కలిసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే అందుకే మావోయిస్టులను అంతం చేయాలని చూస్తుందని అన్నారు. 2026 లో ఆపరేషన్ కాగర్ పేరుతో మావోయిస్టు లను అంతం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని భారత రాజ్యాంగంలో జీవించే హక్కు ప్రతి మనిషికి కల్పించిందని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మనిషిని మనిషి చంపుకోవడం ఏంటని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వామపక్ష నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్ మాతంగి రామచందర్, వెలిశెట్టి రాజయ్య, పొన్నగంటి లావణ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
06 జూన్ 2025

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మొక్కలు నాటడం పెంచడం జీవిత చర్యల్లో భాగం కావాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి) :** భావితరాలకు మంచి పర్యావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వారి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ పి.రాంబాబు, అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం సంరక్షించడం దినచర్యలలో భాగం కావాలని తెలిపారు.అటవీ శాఖ కార్యాలయం చాలా అహ్లాదంగా ఉందని,కలెక్టరేట్ చుట్టూ కూడా ఇలాంటి ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ల అధికారి నాగయ్యకు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ అనే నినాదాన్ని తీసుకున్నారని, అందరం కలిసి ప్లాస్టిక్ పొల్యూషన్ లేకుండా చేయాలని, రూరల్ ,అర్బన్ ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయాలన్నారు.రూరల్ ఏరియాలలో డిఆర్డిఓ, పంచాయతీరాజ్ సిబ్బంది కలిసి రాబోవు వన మహోత్సవంలో ఒక ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. గ్రామాలలో బిగ్ డ్రైవ్ చేపట్టి లక్షలలో మొక్కలు నాటే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలలో ఉన్న పార్కులలో ఇంకా సుందరీకరణ చేయాలని పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆక్సిజన్ పార్కులను హైలెట్ చేయాలని, పాఠశాలలు తెరిచిన తర్వాత పిల్లలను వనభోజనాలకు తీసుకువెళ్లి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. మొక్కలు పెంచడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,జిల్లాలోని పాఠశాలలలో, హాస్టల్స్ లలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని డిటిడిఓ శంకర్ కి తెలిపారు.అన్ని చోట్ల రోడ్లకు ఇరుపక్కల మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పరిశ్రమల వలన గ్రీనరీ తగ్గిపోతుందని, అందరూ తమ వంతు కృషిగా పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.రాబోయే వనమహోత్సవ కార్యక్రమాల్లో అన్ని శాఖలు తమకు ఇచ్చిన లక్ష్యాలను అధిగమించి మొక్కలు నాటాలని అన్నారు.అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ మొక్కలు లేకుంటే సమస్త జీవరాసి మనుగడ లేదని, అన్ని వనరులు చెట్లనుండే వస్తాయని తెలిపారు. మొక్కలను పరిరక్షించడం కొరకు ప్రభుత్వం చట్టాన్ని తెచ్చి మొక్కలు కాపాడే పరిస్థితి ఏర్పడిందని, చెట్లను నరకడం వలన భూతాపం పెరిగిపోయి మనుగడకు కష్టంగా ఉందని, రాబోవు భావితరాల కొరకు మనమందరం మొక్కలు నాటి కాపాడి భావితరాలకు బంగారు బాట వేయాలని కోరారు.అనంతరం డిఆర్డిఓ వివి అప్పారావు పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణహిత జీవనశైలి తెలిపే గోడ స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

# 11 ఏళ్ల మోడీ పాలన అద్భుతం

- ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి



**భువనగిరి టౌన్, జూన్ 5 (జనం సాక్షి) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో జిల్లా ముఖ్య నాయకుల వర్క్ షాప్ ఎస్ఆర్ మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎంపీ శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ "11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం" చేస్తూ. శత్రుదేశం కవ్వింపు చర్యలతో దేశ ప్రజలను పొట్టన పెట్టుకుంటే ఆపరేషన్ సింధూర్ తో మహిళ మేజర్లతో తగిన బుద్ధి చెప్పడం దేశంలోని ప్రజలందరినీ ఒక తాటిపై తీసుకొస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని కరోనా సమయంలో కోవిడ్ వాక్సిన్ ప్రపంచ దేశాలకు పంపించి జీవం పోశారని అలాగే ప్రపంచ స్థాయిలో భారతదేశానికంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు రావడం కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లే సాధ్యమైందని నరేంద్ర మోడీ వ్యక్తి కాదు వ్యవస్థీకృత శక్తి అని అన్నారు.ఎవరు ఈ రాహుల్ గాంధీ,భారత సైన్యాన్ని 'ఆపరేషన్ సింధూర్ ని' భారత రక్షణ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడుతూ,చైనా మరియు పాకిస్తాన్‌కు ఏజెంట్‌గా రాహుల్ గాంధీ ప్రవర్తన' దేశంలో ప్రతిపక్ష నేతగా ఉంటూ, అంతర్జాతీయ వేదికలపై దేశాన్ని కించపరిచే విధంగా ప్రస్తావిస్తూ,విదేశీ శత్రు దేశాలకు అనుకూలంగా కనిపిస్తున్న ఆయన ప్రవర్తనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి అన్నారు.జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాలు మరియు మండలాలలో కార్యశాలలు కార్యక్రమాలు డిజిటల్ పోటీ పరివర్తన, జిల్లాస్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్ మండల స్థాయి సంకల్ప సభ శక్తి కేంద్ర స్థాయి రచ్చబండ మరియు సాహిత్య పంపిణి యోగా శిక్షణ పర్యావరణ పరిరక్షణ ఇలాంటి వారం రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పట్నం కపిల్ , జిల్లా కో కన్వీనర్ ఉడుత భాస్కర్,గుంట్ల సత్యం ,పల్లా జితేందర్ రెడ్డి,గుర్రం ప్రవీణ్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , పోతంశెట్టి రవీందర్, సిఎన్ రెడ్డి,వేముల అశోక్,పడమటి జగన్మోహన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,చందా మహేందర్ గుప్తా,జాయినపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి గారు,పట్నం శ్రీనివాస్,పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,యాదిరెడ్డి,సుర్వి శ్రీనివాస్,కాదూరి అచ్చయ్య,తరుణ్ రెడ్డి,మధురి,డిఎల్ ఎన్ గౌడ్,మహమ్మద్, రత్నపురం బలరాం,బొర్ర రాకేష్,ఉదయగిరి విజయ్,సుదర్శన్,రవీందర్ రెడ్డి,సదానందం, సహేశ్, ఆకుతోట రామకృష్ణ,రాళ్లబండి కృష్ణచారి, మల్లిక,మంగు నరసింహారావు, మరియు మండల కన్వీనర్,కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి) :** ప్రపంచంలో కాలుష్యం రోజురోజుకు అధికమై ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, ఆ ముప్పు నివారణకు భావితరాల శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుటకు గాను విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు పక్కన అమృత్ పథకం ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళ సంఘాల సభ్యులు మొక్కలు పెంచి వాటిని పరిరక్షణ చేయుట ద్వారా ఉపాధి లభిస్తుందని అన్నారు,అనంతరం సీవరేజ్ ట్రిట్మెంట్ ప్లాంట్ ను సందర్శించి నీటి శుద్ధి చేయు విధానాన్ని పరిశీలించి ఇంజనీర్లకు తగు సూచనలు చేశారు.అనంతరం మానసనగర్ రోడ్ నెంబర్-4 లోని పూర్తి చేసిన రోడ్డును పరిశీలించారు.జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను కాంట్రాక్టర్లు నాణ్యతతో చేయాలని,అట్టి పనులపై సంబంధిత అధికారులు ఫీల్డ్ పై ఉండి పనులు చేయిచాలని అన్నారు.ఫైల్ ప్రాసెసింగ్ నియమ నిబంధనల ప్రకారం ఉండాలని అన్నారు.సూర్యాపేట పట్టణంలో డీఎంఎఫ్ టి నిధులతో జరిగిన పనులను పరిశీలించి సంతృప్తి చెందారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి పి.రాంబాబు,మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మున్సిపల్ ఈఈ కిరణ్, డిఈ సత్యారావు, పబ్లిక్ హెల్త్ డిఈ రమాదేవి,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ నరేందర్, రాజారెడ్డి, తిరుమలయ్య,ప్రసాద్, టీఎంసీ శ్వేత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



**శేరిలింగంపల్లి, జూన్ 5 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటడం ద్వారా భవిష్య సమాజానికి మెరుగైన పర్యావరణాన్ని అందించిన వారమవుతామని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధి గోల్డెన్ తులిప్ కాలనీలో ఉప కమిషనర్ ప్రశాంతి, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తదితరులతో కలిసి గురువారం అరికపూడి పలు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ పరిధి గోల్డెన్ తులిప్ కాలనీలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇతర కాలనీ లకు ఇది తప్పకుండా ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. శేరిలింగంపల్లి పరిధి ఆయా డివిజన్లకు సంబంధించిన కాలనీలలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో కనీసం ఒక్క మొక్కనైనా నాటి, పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగస్వాములవ్వాలని అరికెపూడి తదితరులు పిలుపునిచ్చారు. నిర్వర్తించాల్సిన విద్యుక్త ధర్మంగా వారు సూచించారు. మొక్కలను మొక్కుబడిగా నాటి వాటిని వదిలివేయకుండా సంరక్షణ బాధ్యతలనుకూడా తీసుకొని ప్రతి ఒక్కరు ఒక మహా వృక్షంగా ఎదిగేందుకు దోహదపడాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ ఒ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సార్పి భరత్, విద్యాసాగర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి) :** భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లాలోని టేకుమట్ల రెవెన్యూ గ్రామంలో రైతు వేదికలో జరిగిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకి భూమి ఒక నమ్మకమని,గతంలో జరిగిన తప్పులను సవరించుటకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందని అన్నారు.ఈ నెల 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు.భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించి భూ భారతి చట్టంలో పొందుపరిచిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశనం చేశామని తెలిపారు.రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని, భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.టేకుమట్లలో జరిగిన రెవెన్యూ సదస్సుకు 59 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.తన సమస్యపై వచ్చిన పబ్బు శివయ్యకు కలెక్టర్ దరఖాస్తు స్వీకరించి రసీదు అందజేశారు.ప్రతి రైతు దరఖాస్తులను అందజేసి రసీదు పొందాలని పేర్కొన్నారు.ఈ సదస్సులో తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ గోపి, ఆపరేటర్ సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి సేవలు మరువలేనివి

- టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్



**శామీర్‌పేట్, జూన్ 5 (జనంసాక్షి) :** మాజీ శాసన మండలి సభ్యులు అంతాయిపల్లి వాస్తవ్యులు మాగం రంగారెడ్డి ఆకస్మికంగా పరమపదించారు. ఈ యొక్క మరణ వార్త తెలుసుకొని గురువారం రోజు టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి తదితర నాయకులు అంతాయిపల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యు లను పరామర్శించారు.వారితో పాటు శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాష్కి శంకర్ గౌడ్ ,తూంకుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్ధన్ రెడ్డి ,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ , నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ ,మాజీ వార్డు సభ్యులు సొగడు బాలరాజు ,దేవరయాంజాల్ రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట శశిధర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..35 ఏళ్ల పాటు ఆయనతో కొనసాగిన సన్నిహిత అనుబంధం,ఆయన నిజాయితీ, పార్టీ పట్ల అంకితభావం మరువ లేనిది.తొలి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా యువతను ప్రోత్సహించిన నేత,వివాదాలకు దూరంగా అందరితో సత్సంబంధాలు కొనసాగించిన మంచి మనిషి మాగం రంగారెడ్డి .ఆయన అకాల మరణం మాకు,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇల్లుల మంజూరు పత్రాల పంపిణీ

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ, జూన్ 5 (జనం సాక్షి) :** మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా మొదటి దశ లో అర్హులైన నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారులకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయం వద్ద అట్టహాసంగా పండుగ వాతావరణం లో ఇందిరమ్మ ఇల్లుల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.చండూరు మున్సిపాలిటి, చండూరు, మునుగోడు, నాంపల్లి, మర్రిగూడ, గట్టుప్పల్ మండలాలలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్ధిదారులకు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం గతో కలిసి ఇందిరమ్మ ఇల్లుల మంజూరి పత్రాలను పంపిణీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు మంజూరు అయిన ప్రతి ఒక్క లబ్దిదారునికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేశారు,ఇండ్లు రాని వాళ్ళు అధైర్య పడొద్దు అర్హులైన పేద వాళ్ళందరికీ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాది.మునుగోడు నియోజకవర్గం లో కనీసం 10,000 (పదివేల) ఇండ్లు మంజూరి అవసరం ఉంది.. కానీ ప్రస్తుతానికి 3500 మంజూరు అయ్యాయి పదవీ ఉన్నా లేకున్నా.... నా జీవితము మునుగోడు ప్రజలకు అంకితం చేస్తానని అన్నారు. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చెబుతున్నా... కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు మా ప్రభుత్వం ఇస్తుంది,నియోజకవర్గంలో కనీసం పది వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు కావాలి ,ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా అని,ఇల్లు రానివారు ఎట్టి పరిస్థితిలో బాధపడొద్దు, భయపడొద్దు, అధైర్య పడొద్దు అని,మొదటి విడతన అర్హులైన నిరుపేదలకు 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం, తక్కినవారందరికీ రెండవ విడతలో ఇల్లులు ఇస్తాము అని,ఇల్లు అనేది ఆత్మ గౌరవం, గత పది సంవత్సరాలలో ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు కట్టిన పాపాన పోలేదు అని అన్నారు,అర్హులు ఏ ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లు లేకుండా ఉండరాదు, అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇల్లు రాకూడదు, ఈ బాధ్యత అధికారులపై ఉంది అని, కొంత మంది నిరుపేదలు ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్నారు, అలాంటి వారికి సైతం ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు,ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకంగా ఉండాలి అని ప్రభుత్వం ఇంటి కోసం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయలు సరిపోవని ,ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నల్గొండ జిల్లాలోని అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున డిస్కౌంట్ పై సిమెంట్ ఇచ్చే విధంగా లబ్ధిదారులకు మేలు జరిగేలా మాట్లాడతా అని నిరంతరం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తాను నిరుపేద కుటుంబాల అందరికీ సొంతింటి కళ నెరవేరే వరకూ పోరాడుతా అని అన్నారు, అదేవిధంగా శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం సంతోషం ఉంది అని అన్నారు. నియోజకవర్గంలో సుమారు పది వేల మంది వరకు నిరుపేదలు ఉన్నారు, వారందరికీ ఇల్లు రావాల్సిన అవసరం ఉంది అని, మునుగోడు నియోజకవర్గం పూర్తిగా ఫ్లోరైడ్ ప్రాంతమని ,సుమారు 1500 ఫీట్లు బోరూ వేసినా నీరు పడని పరిస్థితి..అర్హులకే అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులపై ఉంది అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా డిండి,ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లంల సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే మునుగోడు సస్యశ్యామలం అవుతుంది అని క్షేత్ర స్థాయిలో మరోసారి పూర్తిగా పరిశీలించి అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నఅని అన్నారు,ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,రెవిన్యూ. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు హాజరయ్యారు.

# తుర్కపల్లి రైల్వే గేట్‌కు ఆర్‌యూబీ రూపంలో శాశ్వత పరిష్కారం

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, జూన్ 5 (జనంసాక్షి) :** తుర్కపల్లి రైల్వే గేట్ నెం.249 వద్ద రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు వేగం తప్పనిసరి అని మచ్చ బొల్లారం డివిజన్-133 కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తెలిపారు. గురువారం సంబంధిత అధికారులతో కలిసి ఆర్ యు బి స్థలాన్ని పరిశీలించారు. రైల్వే, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య, విద్యుత్ శాఖల అధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. ప్రస్తుత ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు తాత్కాలికంగా ద్విచక్ర వాహనాలు, పాదచారుల రాకపోకలకు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆర్‌యూబీ పనులను వేగవంతం చేయడంలో భాగంగా విద్యుత్ కేబుల్‌లు, స్థంబాల తొలగింపు పనులకు ప్రాధాన్యత ఇచ్చారు. అధికారులకు దీనిపై తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ విభాగాల ప్రతినిధులు, ఎన్ఎస్‌యూఐ సభ్యులు, కాలనీల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని (ఆర్‌యూబీ) నిర్మాణానికి మద్దతు తెలిపారు.




# సూచీలు పైపైకి..

## ఆర్‌బీఐ రేట్ల కోత అంచనాలతో లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్

ముంబై:దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందన్న అంచనాలతో సూచీలు రాణించాయి.ఐటీ, ఫార్మా షేర్లలో కొనుగోళ్లు, విదేశీ సంస్థాగత మదుపర్లు తిరిగి కొనుగోలు దారులుగా నిలవడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో సెన్సెక్స్ ఇంట్రాడేలో 800 పాయింట్లు మేర రాణించింది.సెన్సెక్స్ ఉదయం 81,196.08 పాయింట్ల (క్రితం ముగింపు 80,998.25) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ప్రధాన షేర్లలో కొనుగోళ్లతో రాణించిన సూచీ ఇంట్రాడేలో 81,911.13 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 443 పాయింట్ల లాభంతో 81,442 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,899 వద్ద గరిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 130 పాయింట్ల లాభంతో 24,750 వద్ద ముగిసింది.సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, ఐటీసీ, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్




పెయింట్స్ నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.10 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,413 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## సేవల రంగానికి డిమాండ్ దన్ను

### 'మే' లో 58.8 పాయింట్లకు పీఎంఐ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్

న్యూఢిల్లీ: డిమాండ్ మెరుగుపడటంతో దేశీయంగా సేవల రంగం మే నెలలో స్వల్పంగా పెరిగింది.సర్వీసెస్ సెక్టార్ పనితీరును ప్రతిబింబించే హెచ్‌ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ పీఎంఐ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ ఏప్రిల్‌లో 58.7 పాయింట్లుగా ఉండగా మే నెలలో 58.8 పాయింట్లుగా నమోదైంది. పీఎంఐ 50కి ఎగువన ఉంటే వృద్ధిని, 50కి దిగువన ఉంటే క్షీణతను సూచిస్తుంది.అంతర్జాతీయంగా పటిష్ఠమైన డిమాండ్ నెలకొనడాన్ని సూచిస్తూ ఏప్రిల్ నుంచి కొత్తగా ఎగుమతులు పుంజుకోవడమనేది మే నెలలో సేవల రంగానికి సానుకూలాంశంగా నిల్చిందని హెచ్‌ఎస్‌బీసీ చీఫ్ ఇండియా ఎకానమిస్ట్ ప్రాంజల్ భండారీ తెలిపారు. ఇండెక్స్‌కి సంబంధించిన సర్వే ప్రకారం ప్రకటనలు, డిమాండ్, ప్రస్తుత క్లయింట్ల నుంచి మళ్లీ ఆర్డర్లు రావడం వంటివి అంశాలు సర్వీసెస్ సెక్టార్ మెరుగ్గా రాణించేందుకు తోడ్పడ్డాయని భండారీ తెలిపారు.





## 'డెకాథ్లాన్' సర్క్యులర్ మోడల్

### ఈ విధానం అనుసరిస్తున్న తొలి స్పోర్ట్స్ రిటైలర్

డెకాథ్లాన్ ఇండియా తన ప్రధాన వ్యాపార నమూనాలో సర్క్యులర్ బిజినెస్ మోడల్‌ను అనుసరిస్తున్నట్లు తెలిపింది. భారతదేశంలోనే ఈ చొరవ చూపిన మొదటి స్పోర్ట్స్ రిటైలర్‌గా నిలిచినట్లు పేర్కొంది.ఈ 'మిషన్ ఎల్‌ఐఎఫ్‌ఈ (లైఫ్స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్)' స్థిరమైన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ వ్యర్థాలను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు చెప్పారు.
సర్క్యులర్ బిజినెస్ మోడల్‌లోని అంశాలు..

**రిపేర్ సర్వీసులు:**

950 స్టోర్లలో రిపేర్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ఇది వినియోగదారులు వారి స్పోర్ట్స్ వస్తువులకు మరింత సర్వీసు వెసులుబాటును పొందవచ్చు.

**సెకండ్ లైఫ్ రీసేల్:**

పునరుద్ధరించిన ఉత్పత్తులు 90ం స్టోర్లలో తిరిగి విక్రయించనున్నారు. ఇది క్రీడా పరికరాలను మరింత చౌకగా చేస్తుంది. బైబ్యాక్ ప్రోగ్రామ్: ఉపయోగించిన పరికరాలను 50ం స్టోర్లలో తిరిగి ఇవ్వవచ్చు. దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ఈ సేవలు ఉపయోగించుకోవచ్చు.సుస్థిరత లక్ష్యాలు:డెకాథ్లాన్ 2024 స్థాయితో పోలిస్తే 2027 నాటికి సర్క్యులర్ బిజినెస్ టర్నోవర్‌లో 200% వృద్ధిని అంచనా వేస్తుంది. 2027 నాటికి 3,00,000 కంటే ఎక్కువ క్రీడా ఉత్పత్తులను పునరుద్ధరించాలని భావిస్తుంది.సుస్థిరత లక్ష్యాలు:డెకాథ్లాన్ 2024 స్థాయితో పోలిస్తే 2027 నాటికి సర్క్యులర్ బిజినెస్ టర్నోవర్‌లో 200% వృద్ధిని అంచనా వేస్తుంది. డెకాథ్లాన్ గ్లోబల్ డీకార్బనైజేషన్ వ్యూహంలో భాగంగా 2050 నాటికి నికర-సున్నా ఉద్గారాలను, 2030 నాటికి కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను 42% తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే అధిక నాణ్యత, దీర్ఘకాలిక ఉత్పత్తులను సరసమైనవిగా మార్చడం లక్ష్యమని డెకాథ్లాన్ ఇండియా సీఈఓ శంకర్ ఛటర్జీ నొక్కి చెప్పారు.

## పిల్లలకూ నేర్పాలి.. ఆర్థిక అక్షరాస్యత

### ఆడుతూ.. పాడుతూ.. డబ్బు పాఠాలు

పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత నేర్పించడం చాలా ముఖ్యం. ఈ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు విభిన్న వయసు కలిగిన పిల్లలు, యువతకు వైవిధ్యంగా, ఆకర్షణీయంగా డబ్బుకు సంబంధించిన అంశాలను తెలియజేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.పిల్లల్లో మనీ మేనేజ్‌మెంట్ విషయాలపై బలమైన పునాది నిర్మిస్తే పొదుపు, దీర్ఘకాలంలో సమకూరే ప్రయోజనాలపై స్పష్టత ఏర్పడుతుంది. వయసు వారీగా పిల్లలకు ఎలా డబ్బు అంశాలు తెలియజేయాలో చూసేద్దాం.నాణేలు, కరెన్సీని గుర్తించడంపై అవగాహన కల్పించాలి. డబ్బు ద్వారా వస్తువులను కొనుగోలు చేయవచ్చని అర్థం చేయించేలా అవసరాలు, ఆ అవసరాల మధ్య తేడాను గుర్తించేలా చెప్పేందుకు ప్రయత్నించాలి. కథలు చెప్పడం, ఆడించడం లేదా నాటకం రూపంలో దుకాణంలో వస్తువులను కొనుగోలు చేయడం, డబ్బు ఇవ్వడం, తీసుకోవడం.. వంటి వాటిని తెలియజేయాలి.పొదుపు చేయడం, ఖర్చు చేయడం, ఈ రెండింటి మధ్య తేడాలు, ఖర్చు అధికమైతే కలిగే నష్టాలను చెప్పాలి. బేసిక్ బడ్జెటింగ్ సూత్రాలు చెప్పాలి. పిల్లలు ఏదైనా వస్తువు కొనాలంటే డబ్బు ఎలా వస్తుందో చెబుతూ.. ఇంట్లో చిన్నచిన్న పనులు చేయమని చెప్పాలి. అందుకు కొంత మొత్తంలో డబ్బు ఇవ్వండి. దాంతో రెండు ప్రయోజనాలుంటాయి. డబ్బు సంపాదించేందుకు ఎంత కష్టపడాలో తెలుస్తుంది. దాన్ని ఎలా ఖర్చు చేయాలో ఆలోచిస్తారు. అనవసర వస్తువులకు డబ్బు ఖర్చు చేసిన తర్వాత ఏదైనా అత్యవసర సమయాల్లో మనీ కావాలంటే మళ్లీ కష్టపడాల్సి వస్తుందనే భావనను తెలియజేయాలి. పొదుపుపై అవగాహన పెంచాలి. డబ్బును కిట్టీ




బ్యాంకులో జమ చేయడం అలవాటు చేయాలి.క్రెడిట్, వడ్డీ, పెట్టుబడి, పన్నుల గురించి చర్చించాలి. బ్యాంక్ స్టేట్‌మెంట్ చదవడం లేదా యాప్‌లు, స్ప్రెడ్ షీట్‌లను ఉపయోగించి ఖర్చులను ట్రాక్ చేయడం ఎలాగో నేర్పించాలి.
షాపింగ్ వెళ్తున్నారా..
వేసవి సెలవులు ఇంకొన్ని రోజుల్లో ముగుస్తాయి. పుస్తకాలు, బట్టలు ఇతర వస్తువులు కొనుగోలు చేసేందుకు పిల్లలు తల్లిదండ్రులతో షాపింగ్‌మాళ్లకు వెళ్తుంటారు. దుకాణాల వద్ద ధరలను గమనించాలి. డిస్కౌంట్లను చర్చించాలి. బ్రాండ్లలో ఉండే తేడాలు పరిశీలించాలి. లోకల్ షాపులోనూ అదే తరహా వస్తువులు లభిస్తాయి. కానీ రెండింటి మధ్య తేడాలేమిటో అడిగి తెలుసుకోవాలి. ఇతర దేశాల వస్తువులపై ఏమేరకు పన్నులు విధిస్తున్నారో తెలుసుకోవాలి. ఆ పన్నుల వల్ల కంపెనీలు, వినియోగదారులపై కలిగే ప్రభావాలను గమనించాలి. బడ్జెట్ తయారు చేసుకోవాలి. బడ్జెట్ సమయంలో 50-30-20 నియమాన్ని పాటించాలి. అంటే నిత్యం అవసరాల కోసం చేసే తప్పనిసరి ఖర్చుకు మొత్త రాబడిలో 50 శాతం, కోరికల కోసం 30 శాతం, పొదుపునకు మరో 20 శాతం కేటాయించాలి. కుటుంబ బడ్జెట్ రాసేప్పుడు పిల్లలను కూడా అందులో భాగస్వామ్యం కావాలి.

## క్రెడిట్ కార్డులతో ఆర్థిక దన్ను

### బెస్ట‌క్యాష్ బ్యాక్, రివార్డు పాయింట్లు ఇచ్చే క్రెడిట్ కార్డులు

చదువు పూర్తి చేసుకొని ఉద్యోగం సంపాదించిన కొద్ది నెలల్లోనే బ్యాంకు సిబ్బంది ఫోన్ చేసి 'సర్.. క్రెడిట్ కార్డు తీసుకుంటారా? చాలా బెనిఫిట్స్ ఉన్నాయి.లైఫ్ టైమ్ ఫ్రీ.. మీ శాలరీ బేస్ చేసుకుని కార్డు ఇస్తున్నాం' అని చెబుతుంటారు. డబ్బు అవసరం లేనివారికి ఈ కార్డు ఒక వనరుగా పనిచేస్తే.. మనీ నిత్యం అవసరం ఉండేవారికి మాత్రం ఇదో సంకటంగా మారతుందనే వాదనలున్నాయి. ఏదేమైనా క్రెడిట్ కార్డు వాడుతుంటే రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్ రూపంలో ఎంతోకొంత ప్రయోజనం చేకూరుతుంది. ప్రస్తుతం కొన్ని ప్రముఖ బ్యాంకులు తమ వినియోగదారులకు ఎలాంటి ప్లాయింట్లు అందిస్తున్నాయో తెలుసుకుందాం.
క్యాష్ బ్యాక్ ,రివార్డు పాయింట్లు:
ఎస్‌బీఐ క్యాష్ బ్యాక్ క్రెడిట్ కార్డ్: ఆన్ లైన్ ఖర్చులపై 5% క్యాష్ బ్యాక్ ఆఫర్ అందిస్తుంది.అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్: ప్రైమ్ మెంబర్‌లకు 5% క్యాష్ బ్యాక్‌తో ఎలాంటి ఛార్జీలు లేకుండా లైఫ్‌టైమ్ ఫ్రీ కార్డు.హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు: షాపింగ్, డైనింగ్‌పై క్యాష్ పాయింట్స్ అందిస్తుంది. ట్రావెల్ లాంజ్ యాక్సెస్ కార్డులు హెచ్‌డీఎఫ్‌సీ డైనర్స్ క్లబ్ బ్లాక్ మెటల్ ఎడిషన్: అపరిమిత ఎయిర్ పోర్ట్ లాంజ్ యాక్సెస్, అధిక రివార్డు పాయింట్లు అందిస్తుంది.యాక్సిస్ బ్యాంక్ రిజర్వ్ క్రెడిట్ కార్డు: అపరిమిత దేశీయ, అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్ ఇస్తున్నారు. యాక్సిస్ అట్లాస్ క్రెడిట్ కార్డ్: ప్రయాణ ఖర్చుల్లో రాయితీలు పొందవచ్చు.







## 'తత్కాల్' దుర్వినియోగం ఇకపై చెల్లదు..

### అడ్డుకట్ట వేసేందుకే ఈ-ఆధార్ ధ్రువీకరణ

తత్కాల్ రైలు టికెట్ల బుకింగ్ కోసం భారతీయ రైల్వే తప్పనిసరి ఈ-ఆధార్ ధ్రువీకరణను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ నెలాఖరులో కొత్త విధానం అమల్లోకి రానుందని అధికార వర్గాలు తెలిపాయి.తత్కాల్ టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టడం, ఈ కోటా కింద నిజమైన ప్రయాణికులకు రైలు టికెట్లను అందించడమే ఈ చర్యల లక్ష్యమని రైల్వేశాఖ తెలిపింది. రైలు టికెట్ బుకింగ్‌లను ఈ-ఆధార్ వెరిఫికేషన్‌తో అనుసంధానం చేయడం ద్వారా మరింత పారదర్శకంగా, నిష్పాక్షికంగా టికెటింగ్ ప్రక్రియ జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.చివరి నిమిషంలో ప్రయాణ ప్రణాళికల కోసం ఉద్దేశించిన తత్కాల్ టికెట్లను కొందరు ఏజెంట్లు అన్యాయమైన మార్గాలను ఉపయోగించి హోర్డింగ్, ఆటోమేటెడ్ బుకింగ్‌లకు తెరతీస్తున్నారని వాదనలున్నాయి. కొత్త ఈ-ఆధార్ ధృవీకరణ ద్వారా ప్రయాణీకులు బుకింగ్ సమయంలో వారి గుర్తింపును డిజిటల్‌గా ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఇది మోసపూరిత బుకింగ్‌లను అరికట్టడానికి, ప్రక్రియను మరింత మెరుగుపరిచేందుకు భారతీయ రైల్వేకు తోడ్పడుతుంది. 'తత్కాల్ టికెట్లను బుక్ చేయడానికి భారతీయ రైల్వే త్వరలో ఈ-ఆధార్ ధ్రువీకరణను ఉపయోగిస్తుంది. ఇది నిజమైన వినియోగదారులు అత్యవసర సమయంలో టికెట్లను పొందడానికి సహాయపడుతుంది' అని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. సాధారణంగా ప్రయాణికులు సీట్ల లభ్యతను బట్టి 60 రోజుల ముందుగానే రైలు టికెట్లను బుక్ చేసుకోవచ్చు. తర్వాతి రోజు బయలుదేరే రైలు టికెట్ బుకింగ్ కోసం ఏసీ క్లాసులు కు ఈరోజు ఉదయం 10:00 గంటలకు బుకింగ్ ప్రారంభమవుతుంది. నాన్-ఏసీ తరగతుల (ఎస్‌ఎల్, ఎఫ్‌సీ, 2ఎస్) టికెట్ బుకింగ్ కోసం ఉదయం 11:00 గంటలకు బుకింగ్ ప్రారంభమవుతుంది. బుకింగ్‌లను అనుమతించే తత్కాల్ పథకం ద్వారా 20% టికెట్లు విక్రయిస్తారు.

## బ్యాంకులో సంబరాలు చేసుకుందాం.. రండి సార్..

### మాల్యాకు ఎస్‌బీఐ ట్వీట్ వైరల్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఎట్టకేలకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) టైటిల్‌ను గెలుచుకోవడంతో కర్ణాటకలో సందడి నెలకొంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించిన ఆర్‌సీబీ ఈ విజయంతో సంబరాలు జరుపుకుంటోంది.ఈ నేపథ్యంలో ఆర్‌సీబీ అభిమానులు సామాజిక మాధ్యమాలు వేదికగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బెంగళూరుతో పాటు దేశం అంతటా ఈ సంబరాలు జోరుగా సాగుతున్న సమయంలో ఒక ఆశ్చర్యకరమైన ట్వీట్ ఈ వేడుకల్లో ఆసక్తిగా నిలిచింది.భారత్‌లోని బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగనామం పెట్టి దేశం విడిచి వెళ్లిపోయిన వ్యాపారవేత్త, ఆర్‌సీబీ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా చేసిన ట్వీట్ అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. దాంతోపాటు పలు ప్రశ్నలను లేవనెత్తింది. ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా ఆర్‌సీబీ జట్టును అభినందించిన మాల్యా '18 సంవత్సరాల తర్వాత ఆర్‌సీబీ ఐపీఎల్ ఛాంపియన్స్ నిలిచింది. 2025 టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. ఆర్‌సీబీకి అభినందనలు! ఈ సారి కప్పు మనదే' అని ట్వీట్ చేశారు. అదికాస్తా వైరల్‌గా మారింది. అందుకు అభిమానులు విభిన్నంగా స్పందిస్తున్నారు.'దయచేసి ఈ శుభ సందర్భంగా కీర్తినగర్‌లోని ఎస్‌బీఐ బ్రాంచికి ఒక ఐదు నిమిషాలు వచ్చి వెళ్లండి సర్..' అంటూ ఒకరు ట్వీట్ చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా మాల్యా ట్వీట్‌కు ఎస్‌బీఐ నుంచి వచ్చినట్లు ఉన్న రిప్లై ను జోడిస్తూ అందుకే ఎక్స్ అంటే తనకు ఎంతో ఇష్టం అని చెప్పారు.

**ఎస్‌బీఐ ట్వీట్ నిజమేనా?**

వైరల్‌గా మారుతున్న మాల్యా ట్వీట్‌కు వస్తున్న రిప్లైలు ఆసక్తిగా మారుతున్న తరుణంలో ఎస్‌బీఐ నుంచి వచ్చిన రిప్లైను ధ్రువీకరించాలని ఏఐ అసిస్టెంట్ గ్రోక్‌ను ఓ యూజర్ కోరాడు. దానికి ప్రతిస్పందనగా ఇది కల్పితమై ఉండొచ్చని గ్రోక్ సూచించింది. ఏదేమైనా హ్యాష్ ట్యాగ్ మరోసారి ట్రెండ్ అయింది.

## ప్రాణాలు తీసిన ఈత సరదా!

### చెరువులో పడి ముగ్గురు చిన్నారుల మృతి

**చిత్తూరు జిల్లా వి.కోట మండలం మోట్లపల్లిలో ఘటన**

చిత్తూరు జిల్లా:చిత్తూరు జిల్లా వి.కోట మండలం మోట్లపల్లిలో గురువారం మధ్యాహ్నం విషాదం చోటు చేసుకుంది. చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వేసవి సెల వులు కావడంతో ఎనిమిదో తరగతి చదువుతున్న వారంతా ఈతకు వెళ్లారు. నీట మునిగిన వారిని కాపాడేందుకు ఒడ్డున ఉన్న మరికొందరు విద్యార్థులు యత్నించారు. అప్పటికే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రికి తరలి స్తుండగా మరో విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. మృతులను మోట్లపల్లి గ్రామానికి చెందిన కుషాల్, నిఖిల్, జగన్‌గా గుర్తించా రు. వీరిలో ఒకే కుటుంబా నికి చెందిన వారు ఇద్దరు ఉన్నారు.ముగ్గురు యువకుల మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక అధికారులతో మంత్రి ఫోన్ ద్వారా మాట్లాడి ఘటనపై వివరాలు ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## 'వెట్టింగ్' ఎఫెక్ట్..


వీసా కోసం సోషల్ మీడియా ఖాతాలు డిలీట్..!
వలసదారుల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విదేశీ విద్యార్థులకు వీసాలు మంజూరుచేయడానికి ముందు వారి సోషల్ మీడియా ఖాతాలను తనిఖీ చేస్తామని అమెరికా ప్రభుత్వం చెప్పింది.ఈ పరిణామాలు అమెరికాలో చదవాలని కలలుకంటోన్న భారతీయ విద్యార్థుల్లో గుబులు రేపుతోంది. దాంతో వివాదానికి దారితీస్తాయని భావిస్తోన్న పోస్టులను వారు డిలీట్ చేస్తున్నారు. అక్కడితో ఆగకుండా వారి సోషల్ మీడియా ఖాతాలను తొలగిస్తున్నారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి %వీసా ఇంటర్వ్యూల సమయంలో వారి రాజకీయపరమైన అభిప్రాయాలు తప్పుగా అర్థం చేసుకుంటారేమోననే ఆందోళన ఇందుకు కారణమవుతోంది. మామూలుగా చేసే కామెంట్, ఎలాంటి హాని తలపెట్టని పోస్టును కూడా పరిగణనలోకి తీసుకొని వీసాను ఎక్కడ తిరస్కరిస్తారోనని వారు భయపడుతున్నారు. అమెరికా అధికారులు అనుమతించని కంటెంట్‌ను లైక్ లేక షేర్ చేయడం వల్ల ఇబ్బంది ఎదురవుతుందని, ఇలా ఆకస్మికంగా పోస్టులు, ఖాతాలు తొలగించడం కూడా అనుమానాలు రేకెత్తిస్తుందని వీసా కౌన్సిలర్లు హెచ్చరిస్తున్నారు.విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునేవారు గత ఐదు సంవత్సరాల కాలానికి సంబంధించి సోషల్ మీడియా వివరాలు అందించాలని ఇమిగ్రేషన్ అధికారులు కోరతారని నిపుణులు వెల్లడించారు. దాంతో వారి వ్యక్తిత్వాన్ని అంచనా వేయడానికి వీలు కలుగుతుందన్నారు. వారి నేపథ్యం వీసా లక్ష్యాలకు సరిపోతుందా లేదా..? అని తనిఖీ చేస్తారు. చిన్నపాటి రాజకీయ కార్యకలాపాలు, వివాదాస్పద కామెంట్లను వీసా పరిశీలన సమయంలో అనుమానాస్పదంగానే పరిగణిస్తారని హెచ్చరిస్తున్నారు.





ఏంటీ సోషల్ మీడియా వెట్టింగ్..?
వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరుచేస్తారు. దీనిపై ప్రస్తుతం అమెరికా సన్నాహాలు చేపట్టింది. అప్పటివరకు విద్యార్థులకు వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్లను నిలిపివేశారు.
ఎలా చేస్తారు..?:దీనిపై అమెరికా విదేశాంగ శాఖ ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. అయితే, ఉగ్రవాదులను నియంత్రించడం, యూదు వ్యతిరేకతను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఈ తనిఖీ చేయనున్నట్లు అగ్రరాజ్యం వెల్లడించింది. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని మరింత క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారివల్ల దేశ భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. ఈ పరిశీలన కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా విద్యార్థి వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే.

## 1,000 డాలర్లు చెల్లిస్తే తొందరగా వీసా ఇంటర్వ్యూ

అమెరికా వీసా ఇంటర్వ్యూల కోసం ఏళ్లతరబడి ఎదురుచూడకుండా.. ఓ ప్రత్యేక విధానం ప్రవేశపెట్టాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది.1,000 డాలర్లు చెల్లించిన వారికి వీసా ఇంటర్వ్యూ వేగంగా ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తోంది. అతి త్వరలోనే దీనిని అమల్లోకి తీసుకొచ్చే అవకాశాలున్నాయి.ఈ మేరకు ఓ ప్రణాళికను విదేశాంగశాఖ అంతర్గత మెమోలో ప్రస్తావించారు. దీనిని ఓ అమెరికా అధికారి కూడా ధ్రువీకరించారు. నాన్ ఇమిగ్రెంట్ వీసా దరఖాస్తుదారులు, పర్యాటకులు ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజుగా 1,000 డాలర్లు చెల్లిస్తే.. వేగంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.ప్రస్తుతం పర్యాటకులు, నాన్ ఇమిగ్రెంట్ వీసాదారులు ప్రాసెసింగ్‌ఫీజు కింద 185 డాలర్లను చెల్లిస్తున్నారు. దీనికి అదనంగా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజ్‌ను ఏర్పాటుచేస్తున్నారు. ఈమేరకు జారీ అయిన అమెరికా విదేశాంగశాఖ అంతర్గత మెమోను ఓ ఆంగ్లవార్త సంస్థ సంపాదించింది. సదరు డిపార్ట్‌మెంట్లోని న్యాయ నిపుణులను ఇది చాలా రిస్క్‌తో కూడుకొన్నదిగా దానిపై వ్యాఖ్యానించినట్లు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్లాన్‌ను శ్వేతసౌధం బడ్జెట్ ఆఫీస్ లేదా న్యాయస్థానాలు నిలిపివేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ప్లాన్‌ను ప్రయోగాత్మకంగా డిసెంబర్ నాటికి మొదలుపెట్టే అవకాశం ఉంది.వాస్తవానికి ట్రంప్ గోల్డ్ కార్డ్‌ను ప్రకటించేనాటికి ఈ ప్రతిపాదన తెర పైకి రాలేదు. ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజుపై స్పందించేందుకు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నిరాకరించారు. "నాన్ ఇమిగ్రెంట్ వీసాల ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్లు డైనమిక్ విధానంలో జరుగుతున్నాయి. మేము ప్రపంచవ్యాప్తంగా మా కార్యకలాపాల సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాలని ప్రయత్నిస్తున్నాం" అని వ్యాఖ్యానించారు.ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన నాటినుంచి వలస విధానాల్లో మార్పులు తెచ్చేందుకు తీవ్రస్థాయిలో యత్నిస్తున్నారు. విద్యార్థి వీసాలు, వెట్టింగ్ ప్రోటోకాల్స్‌లో మార్పులు చేశారు. తాజాగా యూఎస్‌కు వచ్చే 12 దేశాల పౌరుల రాకపై నిషేధం విధించారు. బుధవారం దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ఆయన సంతకం చేశారు. ఇప్పుడు వీసా ప్రాసెస్‌లో ప్రీమియం సేవలను ప్రారంభించాలని భావిస్తున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో అమెరికా 10.4 మిలియన్ల నాన్ ఇమిగ్రెంట్ వీసాలను జారీ చేసింది.



జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం 6 జూన్ 2025 తెలంగాణ




## రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి షీట్స్ తెప్పించే ప్రయత్నం చేస్తా..

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వరరావు**

రంగారెడ్డి జిల్లాలో గర్భిణీ స్త్రీలకు సంబంధించి మాతా శిశు సంరక్షణ జిరాక్స్ షీట్స్ గర్భిణీ స్త్రీలె జిరాక్స్ సెంటర్లో తీసుకోవడంపై జనంసాక్షి ప్రతినిధి రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర రావును ఫోన్లో వివరణ కోరగా మాతా శిశు సంరక్షణ కార్డుల సప్లై ఆగిపోయినట్లు ఇప్పుడే తన దృష్టికి వచ్చిందని రాష్ట్ర వైద్యశాఖ ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి త్వరలోనే తెప్పించే ప్రయత్నం చేస్తానని అన్నారు.

# సర్కారుతో చిక్కు... జిరాక్స్‌లే దిక్కు

- ప్రభుత్వ పంపిణీ లేక సిబ్బందికి ఇబ్బంది
- ప్రభుత్వాసుపత్రుల్లో ఇది పరిస్థితి



**గర్భిణీల స్త్రీల మాతశిశు సంరక్షణ కార్డులు జిరాక్స్ సెంటర్‌లో రూ.100 చెల్లించి తీరాల్సిందే**

**రంగారెడ్డి/షాద్‌నగర్: (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకున్న నిరుపే దలకు న్యాయం చేస్తామని డంకా భజాయించి చెబుతున్న సర్కారు కనీసం గర్భిణీ స్త్రీలకు సంబంధించి వారికి ఇచ్చే మాత శిశు సంరక్షణ కార్డులు కూడా అందించడంలో నిర్లక్ష్యం కనబరుస్తోంది ఫలితంగా సిబ్బంది జిరాక్స్ కాపీలతో పని నడపాల్సిన పరిస్థితి నెలకొంది

గర్భిణీ స్త్రీలకు ఇచ్చే మాత శిశు సంరక్షణ షీట్స్ జిరాక్స్ సెంటర్‌లో పెట్టి ఒక్కో షీట్ కు రూపాయలు 100 చొప్పున వసూలు చేస్తున్నారు ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకున్న నిరుపేద గర్భిణీ స్త్రీలు ఉచితం అనుకొని వెళితే సర్కారు అనుచిత చర్యలు చూసి అవాక్కవుతున్నారు. షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలోనే కాకుండా రంగారెడ్డి జిల్లా వ్యాపితంగా కనిపిస్తున్న దృశ్యమిది గర్భిణీ స్త్రీలకు సంబంధించి మాతా శిశు సంరక్షణ షీట్స్ లో గర్భిణీ స్త్రీల పూర్తి వివరాలు అందులో నమోదు చేస్తారు శిశువుకు సంబంధించిన వివరాలు కూడా షీట్స్ లో నమోదు చేసి ఆ షీట్ ప్రక్రియ ద్వారా గర్భిణీ స్త్రీలకు శిశువుకు వైద్యం అందిస్తుంటారు అసలు కథలోకి వెళితే గత ఆరు నెలల నుండి ప్రభుత్వం నుండి సప్లై ఆగిపోవడంతో జిరాక్స్ సెంటర్ లో గర్భిణీ స్త్రీలు డబ్బులు వెచ్చించి మాతా శిశు సంరక్షణ షీట్స్ తెచ్చుకుంటున్నారు దీంతో జిరాక్స్ కాపీలతో నెట్టుకొస్తున్నారు సిబ్బంది రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 55 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు 76 బస్తీ దవాఖానలు 8 కమ్యూనిటీ ఆసుపత్రులతో పాటు ఓ ఏరియా హాస్పిటల్ రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్నాయి అయితే గత ఆరు నెలల నుండి గర్భిణీ స్త్రీలకు ఇచ్చే మాత శిశు సంరక్షణ షీట్స్ లేకపోవడంతో జిరాక్స్ ల ద్వారా నెట్టుకొస్తున్నారు.

## మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిది జూన్ 5 (జనం సాక్షి)



మిల్లర్లు సిఎమ్ఆర్ డెలివరి త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోబడుతాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పై విషయానుసారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మిల్లర్లు సి ఎమ్ ఆర్. డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే బ్యాంక్ గ్యారెంటిలు సమర్పించాలని ఆదేశించారు. ఐడిఒసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అధికారులతో సి ఎమ్ ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం రబీ 2023-24, 27 జూలై 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని, అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్ణీత సమయానికి సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సి ఎమ్ ఆర్. డెలివరి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సి ఎమ్ ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సి.ఎం.ఆర్. పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలనీ గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని మరియు బ్యాంక్ గ్యారెంటిలు వారం లోగ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్డ్ రా రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.



## శామీర్‌పేట్ వార్డులో ఏసీబీ అధికారుల దాడులు

**శామీర్ పేట్ (జనం సాక్షి) :** తూంకుంట మున్సిపాలిటీలోని శామీర్ పేట్ వార్డు కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మున్సిపల్ పరిధి శామీర్ పేట్ లోని ఓ వ్యక్తికి సంబంధిన రెండు ఇళ్ల విషయంలో 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా బిల్‌కలెక్టర్ రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్‌ను పక్కా సమాచారంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు.

## రైతుల పాలిట వరం భూభారతి

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం, జూన్ 5 (జనంసాక్షి) :** భూ రికార్డులో తప్పులను సరిదిద్దడానికి రైతులకు మెరుగైన సేవలను అందించడానికి భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం రోజున తాళ్ల పల్లిగూడలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి పోర్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణ కోసం భువివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంత రెడ్డి, ఎమ్మార్వో ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, ఈసి శేఖర్ గౌడ్, పాండురంగారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, బైరిక రమాకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## గోశాలలోని కోడేలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ

- కోడెలకు అందిస్తున్న దాణా, పచ్చిగడ్డి పరిలీలన
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన నిజ కోడేలను గోశాలకు తరలిస్తుంటారు. ఇటీవల కాలంలో తిప్పాపురం గోశాలలో కోడేలు మృతి చెందుతున్న క్రమంలో జిల్లా కలెక్టర్ గోశాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నారు. గురువారము ఆయన తిప్పాపూర్‌లోని గోశాలలోనీ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల ఆవరణలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు అదనముగా వర్కర్లను నియమించుటకు ఉద్యోగ ప్రకటన జారీ చేశామని,కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకోవాలని,పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయించాలన్నారు.కోడెలకు అందిస్తున్న వైద్య చికిత్స వివరాలను వైద్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. గోశాలలో నిర్వహిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను స్వయంగా తిరిగి పరిశీలించి గోశాల ఆవరణను ఎల్లప్పుడూ శుభ్రం ఉంచాలని, కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి, తాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించమన్నారు.ఆయన వెంట రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, పశువైద్యులు, విశ్వహిందు పరిషత్ సభ్యులు రాధాకిషన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 05 (జనంసాక్షి) :** అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మొదటి విడతలో రాని అర్హులకు రెండవ విడతలో అవకాశం వస్తుందని,కావాలని కొంత మంది రాజకీయం చేయాలని చూస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలోని శేషాద్రి నిలయం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఆయా మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్య క్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు ఇచ్చి వారి స్వంత ఇంటి కల సాకారం చేసే ప్రయత్నం చేస్తు న్నానని తెలిపారు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున నాలుగు విడతలలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరంలేదని,ఎవరైనా డబ్బులు అడిగి తే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పా రు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. పార్టీలో కొత్త,పాత అనేదిలేదని ఎవరు పది మందిని కదిలిస్తారో, ఎవరు పది ఓట్లు సంపాదిస్తారో వారేనాయకులు అవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డిఓ వెంకన్న, తాహసిల్దార్ సరస్వతి, ఎంపిఓ మధుసూదన్, పీఏసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్,నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, మల్లారెడ్డి, బానోత్ రూప్లా నాయక్, సునిల్,రవిందర్,ఎల్లయ్య, రంగు రమేష్, ఎన్నకూస కుమార్, సంజీవ, ఆనందం, వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**రాష్ట్ర మంత్రులకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ వినతి**



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 50 వేల మందికి పైగా ఉన్న న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ న్యాయవాదుల బృందం వినతి పత్రం అందజేశారు. గురువారం సాయంత్రం జరగనున్న తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తమ సమస్యలను ప్రస్తావించాలని కోరడం జరిగింది. 50 వేల మంది పైగా న్యాయవాదుల, వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పేర్కొన్న 10 లక్షల వరకు హెల్త్ కార్డులు వెంటనే పునరుద్దరణ చేయాలని కోరారు. అదే విధంగా జూనియర్ న్యాయవాదులకు 5 వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని, అలాగే నోటరి నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న హైకోర్టు ప్రాంగణంలో దివ్యాంగులైన న్యాయవాదులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, దివ్యాంగుల చట్టం 2016 మేరకు హైకోర్టు ప్రాంగణంలో తగు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, వివిధ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి పొన్నం రవీందర్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్యనారాయణ,రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆలె నర్సింహా,హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఆంటోనీ రెడ్డి , కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి మాకు ఇప్పించండి

- తనుగుల భూ భారతి సదస్సులో దళిత కాలనీ వాసులు ఫిర్యాదు
- ధరణి మా దళితుల బ్రతుకులు దరిద్రంగా మార్చిందని ఆవేదన



**జమ్మికుంట, జూన్ 5 (జనంసాక్షి):** మా మూడు వందల కుటుంబాల ఇండ్ల స్థలాల పట్టా భూమి అక్రమ పట్టాకు గురైందని వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని గురువారము దళిత కాలనీ వాసులు గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సులో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా దళిత కాలనీవాసులు మాట్లాడుతూ తమకు గ్రామ శివారులో సర్వే నెంబర్ 169/a లో 2.31 గుంటల ఇండ్ల స్థలాల పట్టా భూమి కలదని దానిని తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య అక్రమ పత్రాల సృష్టించి గ్రామ పంచాయతీ ధృవీకరణ పత్రం ఆధారంతో ధరణిలో అక్రమ పట్టా చేసుకున్నాడని తెలిపారు.ధరణితో మా దళిత కుటుంబాల బ్రతుకులు దరిద్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై తాము గత మూడు సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ పట్టా చేసుకున్న నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య పేరును భూ రికార్డుల నుంచి తొలగించి తిరిగి తమ దళిత కాలనీ పేరు మీద పట్టా మార్పిడి చేయాలని వేడుకున్నారు.



**రెవెన్యూ సదస్సుల తీరును పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**శంషాబాద్, జూన్ 5 (జనంసాక్షి)** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి వార్డు కార్యాలయంలో తలపెట్టిన రెవెన్యూ సదస్సుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి. రెవెన్యూ సమస్యలను తమ గ్రామ పరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు భూ సమస్యల పరిష్కారం కోసం తమ గ్రామంలో భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులను సంప్రదించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ఆర్డీవో వెంకటరెడ్డి, ఎమ్మార్వో రవీందర్ దత్త్, ఆర్ ఐ కృష్ణ, సారిక, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

- భూసంబంధ అన్ని సమస్యలకు భూభారతిలో పరిష్కారం లభిస్తుంది
- ఎల్గందల్ రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 05 (జనంసాక్షి) :** భూసంబంధ సమస్యలున్న ప్రతిఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం ఎల్గందల్ లో జరిగిన రెవెన్యూ సదస్సుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సుకు హాజరైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరిస్తూ.. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ధరణితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆసమస్యలకు పరిష్కారం చూపాలనే భూభారతి తీసుకువచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకుని రసీదు తీసుకున్న వెంటనే అధికారులు విచారణ జరిపి పరిష్కారం చేస్తారని అన్నారు. గతంలోలాగా ఆఫీసుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేదని అధికారులే మీవద్దకు వచ్చి విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి తహశీల్దార్ వెంకట లక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ సుమలత, ఆర్ఐలు రజనీ కుమార్, నదీం, సీనియర్ అసిస్టెంట్ సోనియా, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ నాయక్, స్వామి గౌడ్, నిమ్మల అంజయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆరే.మల్లేశం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శిలు కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు
- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా, నిరసన




**భూపాలపల్లి , జూన్ 5 (జనం సాక్షి):** దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆపరేష న్ కగార్ ను నిలిపివేయాలని కోరుతూ సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాదులతో చర్చలు జరిపిన ప్రభుత్వం అసమానతల కోసం పోరాటం చేస్తున్న మావోయిస్టులను అతి కిరాతకంగా ఎన్కౌంటర్ లో చంపడం దుర్మార్గం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని మావోయిస్టుల తో శాంతి చర్చలు జరిపి జనజీవన స్రవంతిలో కలిసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే అందుకే మావోయిస్టులను అంతం చేయాలని చూస్తుందని అన్నారు. 2026 లో ఆపరేషన్ కాగర్ పేరుతో మావోయిస్టులను అంతం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని భారత రాజ్యాంగంలో జీవించే హక్కు ప్రతి మనిషికి కల్పించిందని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మనిషిని మనిషి చంపుకోవడం ఏంటని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వామపక్ష నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్ మాతంగి రామచందర్, వెలిశెట్టి రాజయ్య, పొన్నగంటి లావణ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రెవిన్యూ మంత్రి వద్దకు చేరిన భూపంచాయతీ

- కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి
- విచారణకై కలెక్టర్‌కు నోటీసు పంపిన మంత్రి ఓఎస్డీ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 05 (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ భూ పంచాయతీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరకు చేరింది. ఈ విషయంపై మంత్రి సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. ఆ భూ సమస్యకు కారణమైన నవీపేట్ తహసీల్దార్ పై శాఖాపరమైన చర్యలు తప్పవనే వార్త జిల్లా వ్యాప్తంగా అలజడి సృష్టిస్తోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని అబ్బాపూర్ (బి) తాండాకు చెందిన కె.మాణిక్ రావు కుమారుడు కె. రవి కుమార్‌కు అదే మండలంలోని మద్దేపల్లి గ్రామంలో ఉన్న సర్వే . నెం. 193/లో ఉన్న భూమిని, శ్రీమతి పాలడుగుల చిన్నమ్మకు చెందినదని, ఆమె 2004-05 సంవత్సరంలో కె. మాణిక్ రావు భార్య శ్రీమతి కె. సుగుణకు విక్రయించిందని మరియు అవసరమైన ఎంట్రీలను పాస్‌బుక్ నంబర్ 50679లో నమోదు చేశారని సమర్పించారు. అయితే, శ్రీ ఎస్. వెంకటేశ్వర్ రావు గతంలో కొనుగోలు చేసిన అదే భూమికి చట్టవిరుద్ధంగా పట్టాదార్ పాస్‌బుక్ నం. టి11170160263 పొందారు. విచారణలో ఎస్. వెంకటేశ్వర్ రావు పట్టా పాస్‌బుక్ పొందిన భూమిని స్వాధీనం చేసుకోలేదని మరియు అతను కొనుగోలు చేసినట్లు చెప్పుకుంటున్న భూమిపై ఆయనకు ఎటువంటి హక్కు లేదని తేలింది. వారి భూమిని కాపాడుకోవడానికి, వారు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు దాఖలు చేసి, ఎస్. వెంకటేశ్వర్ రావు ఆక్రమణను నిరోధించ డానికి మరియు ఆ భూమిపై తదుపరి రిజిస్ట్రేషన్లను నిలిపివేయడానికి ఐఏ నంబర్ 1077/2021లో ఇంజక్షన్ ఆర్డర్‌లను పొందారు. న్యాయస్థానం ఆదేశాలు ఇప్పటికీ అమలులో ఉన్నాయి. ఇంకా, దరఖాస్తుదారుడు శ్రీమతి కె. సుగుణ, మాణిక్ రావు కొనుగోలు చేసిన భూమికి సరిహద్దులు నిర్ణయించమని నవీపేట్ తహశీల్దార్‌ను అభ్యర్థించారని సమర్పించబడింది. అయితే, షెడ్యూల్డ్ భూమికి సంబంధించిన కేసు కోర్టులో పెండింగ్‌లో ఉన్నందున సర్వే నిర్వహించలేమని నవీపేట్ తహశీల్దార్ బదులిచ్చారు. మరోవైపు, కోర్టులో పెండింగ్ లో ఉన్న వివాదాస్పద భూమిని నవీపేట్ తహశీల్దార్ చట్టవిరుద్ధంగా ఇతరులకు రిజిస్టర్ చేశారు.

అందువల్ల, కోర్టు ఆదేశాలు అమలులో ఉన్నప్పటికీ, తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మరియు ధరణి ఆపరేటర్ విక్రేతతో కుమ్మక్కై సైట్ నంబర్ 193/లో వివాద భూమిని ఇతరులకు రిజిస్టర్ చేశారని దరఖాస్తుదారుడు ఆరోపించాడు. ఈ విషయాన్ని బాధితుడు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సంబందిత రెవిన్యూ అధికారులపై అసహనం వ్యక్తం చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఈ విషయాన్ని మంత్రి స్వయంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆదేశించారని అన్నారు. అదేవిధంగా వెంటనే నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కు ఈ విషయంపై విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేసేవిధంగా చూడాలని ఆదేశాలు జారీ చేయడంతో ఓఎస్డీ కలెక్టర్ కు నోటిస్ పంపినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎలాంటి భూ వివాదాలు ఉండకుండా తాము భూ భారతి అమలు చేస్తే మీరేమో ఇంకా ఇలా చేసేవారిపై చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

# మరోసారి నిరాశే

## ఇండోనేషియా ఓపెన్‌లో పీవీ సింధు రెండో రౌండ్‌లో ఓటమి



ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మరోసారి నిరాశతో వెనుదిరిగింది. ఈ సీజన్‌లో కనీసం ఒక టైటిల్‌నైనా సాధించాలనే ఆశతో ఉన్న ఈ భారత షట్లర్, ఇండోనేషియా ఓపెన్‌లో రెండో రౌండ్‌ను దాటలేకపోయింది. ఇటీవల మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే ఓడిన సింధు, ఇండోనేషియా ఓపెన్‌లోనూ సమానమైన ఫలితాన్ని చవిచూసింది. గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టు కోల్పోయి, రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది.

తొలి రౌండ్‌లో తన చిరకాల ప్రత్యర్థి నొజొమి ఒకుహర (జపాన్)ను ఓడించి ఆత్మవిశ్వాసంతో రెండో రౌండ్‌లోకి అడుగుపెట్టిన సింధు, ఆ జోరును కొనసాగించలేకపోయింది. గురువారం జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 8 పొర్నపవీ చౌచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో 22-20, 10-21, 18-21 స్కోరుతో సింధు పరాజయం పాలైంది. తొలి సెట్‌ను గెలిచిన సింధు, తర్వాతి రెండు సెట్లలో ప్రత్యర్థికి అవకాశం ఇచ్చి వెనుకబడింది. 78 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో, మూడో సెట్‌లో 16-13తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, నియంత్రణ కోల్పోయి ఓటమిని చవిచూసింది.

మ్యాచ్ అనంతరం సింధు మాట్లాడుతూ, "ఈ మ్యాచ్‌ను కచ్చితంగా గెలవాలనుకున్నాను. మూడో సెట్‌లో 16-13తో ముందుండగా, నియంత్రణ కోల్పోయాను. అక్కడి నుంచి పొర్నపవీ దూకుడుగా ఆడి ఆధిక్యంలోకి వెళ్లింది. అయినప్పటికీ, 18-18 వద్ద పోటీలోకి తిరిగి వచ్చాను, కానీ చివరి క్షణాల్లో విజయం దక్కలేదు. నా ప్రదర్శనపై సంతృప్తిగానే ఉన్నాను, కానీ ఈ ఓటమి నుంచి చాలా నేర్చుకున్నాను. రాబోయే టోర్నమెంట్లపై దృష్టి సారిస్తాను," అని తెలిపింది.

# వేడుకల కంటే ప్రాణాలు ముఖ్యం

## జనాలు చస్తుంటే వేడుకలా..?

### కోహ్లీపై మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు..!!

*11 మందిని బలితీసుకున్న బెంగుళూరు తొక్కిసలాట.. మనకేమని సందేశం ఇచ్చినట్టు..? పదేళ్లయినా నిండని పసివాడు మృతదేహమై కనిపిస్తే అతడి కుటుంబానికి ఎదురయ్యే దుఃఖానికి ఏమని ఖరీదు కట్టగలం..? విజయోత్సవాలు కాస్తా విషాదాంతాలుగా మారడాన్ని, అభిమానాలే ఆయుష్షు తీసుకోవడాన్ని ఏమని అర్థం చేసుకోగలం..? అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ గెలిచి.. టైటిల్ కొట్టి.. అదే జోష్‌లో ట్రోఫీ నెత్తిన పెట్టుకుని తొలిసారి బెంగళూరుకు వచ్చిన ఆర్సీబీ టీమ్‌కి సన్మాన కార్యక్రమం.. వేదిక బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం. చివరికది పెను విషాదంగా మారి 11 మంది అభిమానుల సంతాప సభ ఔతుందని ఎవరనుకున్నారు? 50 మంది స్ట్రెచర్ల మీద ఆస్పత్రికి తరలివెళ్తారని ఎవరనుకున్నారు?ఎన్నో పరాభవాలు చూశాక 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత తమ అభిమాన జట్టు టైటిల్ కొట్టిందంటే ఆ కిక్కే వేరు. సెలబ్రేట్ చేసుకుని తీరాల్సిన సంబరమే అది. కానీ.. అక్కడుండాల్సిన కనీస విచక్షణ ఏమైనట్టు? గేట్లు బద్దలయ్యేలా దూసుకెళ్లి లాఠీచార్జికి సైతం లొంగనంత సాహసం ఎవరు చేయమన్నట్టు? ఒక్కో మృతుడి కుటుంబానికీ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది కన్నడ ప్రభుత్వం.*



రజత్ పాటిదార్ నాయకత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఆరు పరుగుల తేడాతో ఓడించి, తొలిసారి టైటిల్‌ను సాధించింది. అయితే, ఈ చారిత్రక విజయం తర్వాత బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ కార్యక్రమం విషాదంగా మారింది. స్టేడియం వద్ద తొక్కిసలాటలో 11 మంది మరణించగా, 33 మందికి పైగా గాయపడ్డారు. ఈ సంఘటనపై 1983 ప్రపంచ కప్ విజేత, భారత మాజీ క్రికెటర్ మదన్ లాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జూన్ 3న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆర్సీబీ తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (కెఎస్‌సీఏ) బుధవారం చిన్నస్వామి స్టేడియంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. భద్రతా కారణాల రీత్యా ఓపెన్-టాప్ బస్సు విజయోత్సవ కవాతు రద్దు చేయబడినప్పటికీ, విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పాటిదార్‌తో సహా ఆర్సీబీ ఆటగాళ్లను చూసేందుకు లక్షలాది అభిమానులు స్టేడియం వద్ద గుమిగూడారు. దాదాపు 2-3 లక్షల మంది జనసమూహం భద్రతా ఏర్పాట్లను అధిగమించి, గేట్ నంబర్ 3 వద్ద తీవ్ర గందరగోళం సృష్టించింది. ఈ గుండెలు పగిలే సంఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 33 మంది గాయపడ్డారు.

ఈ విషాదంపై మదన్ లాల్ మాట్లాడుతూ, "ఈ సంఘటనను లేదా విరాట్ కోహ్లీని ఎవరూ ఎప్పటికీ మర్చిపోలేరు. బయట ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, స్టేడియంలో వేడుకలు జరుగుతున్నాయి. ఇది నిజంగా దిగ్భ్రాంతికరం. ఈ విషాదకర సంఘటనకు బాధ్యులైన ఆర్సీబీ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంపై మృతుల కుటుంబాలు రూ.100 కోట్ల నష్టపరిహారం కోసం దావా వేయాలి. బీసీసీఐ కూడా ఈ బాధ్యత నుండి తప్పించుకోలేదు," అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సంఘటన తర్వాత, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గాయపడిన వారిని ఆసుపత్రిలో సందర్శించి, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఈ ఘటన ఒక పెద్ద విషాదం. తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 33 మంది గాయపడ్డారు. ఇలాంటి సంఘటనలు ఇక ఎప్పుడూ జరగకూడదు. ప్రభుత్వం ఈ విషయంలో తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. మృతుల్లో ఎక్కువ మంది యువకులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, గాయపడిన వారికి ఉచిత చికిత్స అందిస్తుంది," అని తెలిపారు.

## సీఎం, డిప్యూటీ సీఎంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!

18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీ గెలిచింది. దీంతో బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్ చూసేందుకు ఆర్సీబీ అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ విజయోత్సవం విషాదంగా మారింది. స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు. ఈ భయంకరమైన విషాదం నేపథ్యంలో ఇప్పటివరకు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదు. సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , డీకే శివకుమార్ సహా కెఎస్సిఎ అధికారులపై కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజల్లో ఉన్న ఎమోషన్‌ను రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు విధాన సౌధ ముందు ఐపీఎల్ ఆటగాళ్లను సత్కరించడం, చిన్నస్వామి స్టేడియంలో వారి విజయాన్ని జరుపుకోవాలనే తొందరపాటు నిర్ణయం, సరైన భద్రతను నిర్లక్ష్యం చేయడం వలన సుమారు 11 మంది మరణించారు.30 మందికి పైగా గాయపడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషాదానికి కారణమైన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆఫీస్ బేరర్లు మరియు ఇతరులపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 106 కింద కేసు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తొక్కిసలాట విషాదం నేపథ్యంలో న్యాయవాది నటరాజ శర్మ కూడా ఈరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు విధానసౌధ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నారు.


# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ముస్తాబాద్ జూన్ 5 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండలం ఆవునూర్ లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివా|సా. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు.ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు.సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి అపర్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మిరియాల కర్రీ శ్రీనివాస్ , రామ్ రెడ్డి, ఏనుగు వేణు, కాంగ్రెస్ కార్యకర్తలు రెవెన్యూ సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్



సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. ప్రతిష్ఠాత్మక ఫ్రెంచ్ ఓపెన్ 2025 టోర్నీలో సెమీఫైనల్ చేరి ఈ ఘనత సాధించిన అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు. బుధవారం జరిగిన పురుషుల క్వార్టర్ ఫైనల్లో 38 ఏళ్ల వయసున్న నొవాక్ జకోవిచ్ 4-6, 6-3, 6-2, 6-4తో ప్రపంచ మూడో ర్యాంకర్ అయిన అలెగ్జాండర్ జ్వెరెవ్(జర్మనీ)ని ఓడించాడు. ఈ విజయంతో జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్‌లో 100 విజయాలు పూర్తి చేసుకున్నాడు. రఫెల్ నాధల్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా జకోవిచ్ నిలిచాడు. అంతేకాకుండా జకోవిచ్‌కు ఇది 51వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్. ఇది ఒక కొత్త రికార్డు. మూడు గంటల పాటు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ ఆరంభంలో ఇబ్బంది పడ్డాడు. తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన జ్వెరెవ్ 6-4తో సొంతం చేసుకున్నాడు. మొదటి సెట్ కోల్పోయిన తర్వాత జకోవిచ్ తన ఆటను మెరుగుపర్చుకున్నాడు. అద్భుతమైన డ్రాప్ షాట్స్, బలమైన డిఫెన్స్‌తో జ్వెరెవ్‌ను ఇబ్బంది పెట్టాడు. జకోవిచ్ తన అనుభవాన్ని ఉపయోగించి మ్యాచ్‌పై పట్టు సాధించాడు. కీలక సమయాల్లో బ్రేక్ పాయింట్లను మార్చుకోవడంలో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏఎస్‌లతో పాటు 42 విన్నర్లు కొట్టాడు. 29 తప్పిదాలు చేసిన జకోవిచ్.. 35 డ్రాప్ షాట్స్ ఆడి 121 పాయింట్స్ సొంతం చేసుకున్నాడు. మరోవైపు జ్వెరెవ్ 4 ఏస్‌లు, 38 విన్నర్స్ కొట్టాడు. 44 అనవసర తప్పిదాలు చేసిన జ్వెరెవ్.. 12 డ్రాప్ షాట్స్ మాత్రమే ఆడి 101 పాయింట్స్ సాధించాడు. సెమీఫైనల్లో ప్రపంచ నెంబర్ వన్, జాన్నిక్ సిన్నర్(ఇటలీ)తో జకోవిచ్ తలపడనున్నాడు. బుధవారమే జరిగిన మరో క్వార్టర్ ఫైనల్లో సిన్నర్ 6-1, 7-5, 6-0 అలెగ్జాండర్ బుబ్లిక్(కజకిస్థాన్)ను చిత్తు చేశాడు. సిన్నర్ ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క సెట్ కూడా కోల్పోలేదు. జకోవిచ్, సిన్నర్ మధ్య హెడ్-టు-హెడ్ రికార్డు 4-4తో సమంగా ఉంది. అయితే ఈ ఇద్దరి మధ్య జరిగిన గత మూడు మ్యాచ్‌ల్లో సిన్నర్ గెలవడం గమనార్హం. ఈ క్రమంలోనే సెమీఫైనల్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మూడు సార్లు ఫ్రెంచ్ ఓపెన్ సాధించిన జకోవిచ్.. 25వ గ్రాండ్ స్టామ్ టైటిల్‌పై కన్నేసాడు. మరో సెమీఫైనల్లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్, ఇటలీకి చెందిన లోరెంజో ముసెట్టి తలపడుతున్నారు.





# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ములుగు ప్రతినిధి,జూన్ 05(జనంసాక్షి) :**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సూచించారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం రైతు వైదిక లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వెంకటాపూర్ మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు.

ప్రస్తుతం జిల్లాలోని మిగతా 09 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వార్మప్ మ్యాచ్‌లో రికెల్టన్ అర్ధశతకం

2025లో మెరిసిన ముంబై ఇండియన్స్ ఆటగాడు ర్యాన్ రికెల్టన్, ఇప్పుడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025కి ముందు జింబాబ్వేతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అద్భుతంగా అర్ధశతకం సాధించి ప్రోటీస్ జట్టుకు అతను ఎంత కీలకమో మరోసారి రుజువు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సీజన్‌నే ఆడుతూ ?1 కోటి విలువైన రిక్రూట్‌గా ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ ఆర్డర్‌ను నడిపించిన రికెల్టన్, మొత్తం 14 మ్యాచ్‌లలో 388 పరుగులు చేసి మూడు అర్ధశతకాలు సాధించాడు. అత్యధికం గా 62లి స్కోరు నమోదు చేసిన ఈ ఎడమచేతి ఆటగాడు, 30 సగటుతో 150 స్ట్రైక్ రేట్‌తో ఆటను చక్కగా మలచాడు.ఈ ఐపీఎల్ ఫామ్‌ను కొనసాగిస్తూ, లార్డ్స్‌లో జింబాబ్వేపై జరిగిన వార్మప్ మ్యాచ్‌లో కూడా అర్ధశతకంతో మెరిశాడు. ప్రారంభ ప్రారంభంలో క్యాన్ డ్రాప్ అయినా, ఆ ఆనందాన్ని సద్వినియో గం చేసుకున్న రికెల్టన్ 62 పరుగులతో తన నైపుణ్యంతో సమర్థించుకున్నాడు. 28 ఏళ్ల ఈ యువ ఆటగాడు ఇప్పుడు లార్డ్స్‌లో జరగబోయే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి దక్షిణాఫ్రికా కంపెనీ ఓపెనర్‌గా భారీ బాధ్యతను భుజాలపై వేసుకుంటున్నాడు. జూన్ 11 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే ఈ పలు ఆశల పోరులో ప్రోటీస్ తమ తొలి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆస్ట్రేలియా గత సారి భారత్‌ను ఓడించి టైటిల్ గెలుచుకున్న నేపథ్యంలో, టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికా తన తుది సన్నాహకాల్లో భాగంగా క్రికెట్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా నియమించింది. 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన బ్రాడ్, జూన్ 9న లార్డ్స్ వేదికగా ప్రోటీస్ శిక్షణ శిబిరానికి హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరిగాయి.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్, జూన్ 5(జనంసాక్షి) :** భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,చెట్లు మనకు నీడను,ఆక్సిజన్‌ను అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని,వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొరకు పోరాడే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు,ఇతర ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని విద్యార్థి మృతి



**పెద్దవంగర జూన్ 05 (జనంసాక్షి)**

ఉరివేసుకుని విద్యార్థి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం లోని కొరిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొరిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చిరంజీవి, చందన దంపతులకు ఇద్దరు కుమారులు విజయ్, నాని ఉన్నారు. చిరంజీవి తనకున్న కొద్దిపాటి వ్యవసాయం, తాపీ మేస్త్రి పనులు చేసుకుంటూ ఇద్దరు కుమారులను చదివిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పెద్ద కుమారుడు ఎడ్ల విజయ్(18) ఇంటర్ చదువుతున్నాడు. తరచూ కడుపునొప్పి, అనారోగ్యంతో ఇబ్బంది పడడంతో తీవ్ర మనస్తాపం చెంది గురువారం ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడు. గమనించిన ఇంటి పక్క వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి చూసేసరికి ఆయన అప్పటికే మృతి చెంది ఉన్నాడు. చిన్నతనం నుంచి కూలీ పనులు చేస్తూ కుమారులను చదివిస్తున్నానని దంపతులు రోదించడంతో పలువురు కంటతడి పెట్టారు. దీనిపై ఎస్ఐ క్రాంతి కిరణ్ ను వివరణ కోరగా మా దృష్టికి వచ్చిందని ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# ఆపరేషన్ సింధూర్... ఒక భావోద్వేగానికి రూపం

- అంతర్జాతీయ వ్యవహారాల, టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి

**కరీంనగర్ బ్యూరో, జూన్ 05 (జనంసాక్షి) :**

ఆపరేషన్ సిందూర్ అనే పేరుకు ఉన్న అర్థం అత్యంత భావోద్వేగపూరితమైనదని, ఈ పేరును ఎంపిక చేయడంలో భారత ప్రభుత్వం చూపిన సామాజిక స్పర్శ, మానవీయ దృక్పథం, న్యాయం పట్ల ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తాయని, అందుకే ఆపరేషన్ సింధూరం ఒక ఆపరేషన్ కాదని, ఒక భావోద్వేగానికి రూపం, బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం లాంటిదని అంతర్జాతీయ వ్యవహారాల , టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి అన్నారు. ప్రజ్ఞాభారతి, వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ (సీజ్ ఫైర్) అంశంపై కరీంనగర్లోని వైశ్య భవన్లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరు వెనుక ఉన్న గాఢమైన భావనను ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. 'సిందూర్' అంటే భారత సాంప్రదాయంలో ఒక మహిళ భర్త బతికివున్న ప్రతీకకు నిదర్శనం లాంటిదని, అది ఆమె గౌరవానికి, భద్రతకు, భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగావ్యవహరించబడుతుందన్నారు. పహల్గామ్‌లో



ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం వలన, అనేక మంది స్త్రీలు ఒక్కసారిగా వితంతువులయి, సింధూరం కోల్పోయినవారయ్యారన్నారు. అలాంటి దిశలోనే భారత ప్రభుత్వం నడిచిందని, మన శక్తి ప్రపంచానికి తెలిసేలా చాటి చెప్పారన్నారు. యుద్ధం ముగియలేదని ఇది తాత్కాలిక విరామమే న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి అధ్యక్షులు సముద్రాల నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , రాష్ట్ర బాధ్యులు ఎల్ రాజా భాస్కర్ రెడ్డి, సీఏ నిరంజనా చారి , కార్య దర్శి మండల నగేష్ రెడ్డి, వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, సత్యనారాయణ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
6 జూన్ 2025

# అన్నదాతల అరెస్టుపై సర్వత్రా ఖండన



అక్రమ కేసులు ఎత్తివేయాలని తమ అవేదనను తెలుపుతున్న పెద్ద ధన్వాడ రైతులు

## అక్రమ కేసులను ఖండించిన పలుపార్టీల నాయకులు

## ప్రజాపోరాటానికి మద్దతుగా ఉంటామని ప్రకటనలు



*గద్వాల జిల్లా రాజోలిమండలం పెద్దదన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న 60 మందిని అక్రమంగా అరెస్ట్ చేసి, 12 మందిని రిమాండ్‌కు పంపడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ కంపెనీ నిర్మాణానికి తీసుకున్న భూమికి సమీపంలో ప్రభుత్వం దళితులకిచ్చిన భూములు మరియు ఇంటి స్థలాలు ఉండడం వల్ల వివిధ రకాల కాలుష్యం ఏర్పడుతందని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నెలల తరబడి ఆందోళనలు చేస్తున్నారు. గ్రామసభల తీర్మానం, గ్రామపంచాయితీ అనుమతి లేకపోయినా కంపెనీ యాజమాన్యం జేసీబీలు, టిప్పర్లు, కంట్కెనర్లతో పాటు, బయటినుండి కూలీలను తెచ్చి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. దీన్ని వ్యతిరేకించిన రైతులపై, మహిళలు, ప్రజలపై పోలీసులు లాఠీఛార్జీచేసింది. స్థానికంగా రైతుల, ప్రజల ఆమోదం లేకుండా, వారి అనుమతి లేకుండా పరిశ్రమను ఏర్పాటు చేయడం సరైంది కాదు. ఎన్నికల సమయంలో ఇథనాల్ కంపెనీని ఏర్పాటు చేయబోమని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, ప్రస్తుతం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. తక్షణమే రిమాండ్ చేసిన వారిని విడుదల చేసి, అక్రమంగా బనాయించిన కేసులన్నింటినీ ఎత్తివేసి, ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నట్టు ఆ పార్టీ కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు.*

**- రాజోలి, జూన్ 5 (జనంసాక్షి) :**

### రైతులు అడిగిన దాంట్లో న్యాయం ఉంది

**డాక్టర్ దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ**



ఇక గద్వాల్ జిల్లా ధన్వాడలో రైతులపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలోనే రైతులను అణగదొక్కుతున్నారు. పెద్దధన్వాడ ఘటనలో అతిగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. బీఆర్ఎస్ తరపున రైతులకు మద్దతు తెలపడంలో ముందుంటాం. రైతులపై దాడులు చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాడుతాం.

### రైతులపై ప్రభుత్వం దౌర్జన్యమా?

**సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మంత్రి**



జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో రైతులపై ప్రభుత్వ దౌర్జన్యం దారుణం. ఇథనాల్ పరిశ్రమ స్థాపించమబోమని రైతులకు హామీ ఇచ్చి మళ్లీ అక్కడ పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నించడం రైతులను, ప్రజలను మోసం చేయడమే. ప్రభుత్వ మోసాన్ని ప్రశ్నించిన రైతులు, రైతు కుటుంబాల మీద పోలీసుల లాఠీచార్జి హేయం. 40 మంది రైతులను అదుపులోకి తీసుకుని.. 12 మంది మీద కేసులు పెట్టి రిమాండుకు పంపడం దుర్మార్గం. కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యాలను ఎదిరిస్తాం. భవిష్యత్తులో కాంగ్రెస్ కుటిలనీతికి ప్రజలే గుణపాఠం చెబుతారు. ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకించి నిరసన తెలిపిన రైతుల మీద లాఠీచార్జి, అరెస్ట్, రిమాండును ఖండిస్తున్నాం.

### రైతులను విడుదల చేయాలి

**బీఆర్ఎస్ యూత్ వింగ్**



అయిజ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ యువ నాయకులు రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ ఇథనాల్ (ఇథైల్ ఆల్కహాల్) ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు, గాలి కాలుష్యం ఏర్పడి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనికి వ్యతిరేకంగా శాంతియుతంగా 12గ్రామాల రైతులు చేపట్టిన నిరసనను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడమే కాకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు. యాజమాన్యానికి మద్దతు తెలపడం వల్లనే వారు రెచ్చిపోతున్నారు. పోలీసుల సమక్షంలో నిర్మాణ పనులను చేపట్టడం ఏమిటి? అక్రమంగా అరెస్ట్ చేసిన రైతులను భేషరతుగా వెంటనే విడుదల చేయాలి.

### సామాన్య ప్రజలపై కేసులు పెట్టడం సరికాదు : వెంకటస్వామి, సీపీఐ(ఎం)



ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసి రిమాండ్ కు పంపించిన రైతులను వెంటనే విడుదల చేసి కేసులు ఎత్తివేయాలని జిల్లా సిపిఎం కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం గద్వాల జిల్లాకేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం కూడా గ్రామాలలో పోలీసులు రైతులను అరెస్టు చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని ప్రజలను భయభ్రాంతులను గురిచేసే విధంగా పోలీసులు వ్యవహరించడం సరైంది కాదని వెంటనే అరెస్టులను ఆపాలని డిమాండ్ చేశారు.

### ప్రజల అభిప్రాయాలు పట్టవా?

- **పచ్చర్ల శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ రాజోలి మండల అధ్యక్షులు**

ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకొన్నా మాపై మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేదా..? యాజమాన్యానికి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఒకవైపు ఫ్యాక్టరీపై ఇంత వ్యతిరేకత వస్తుంటే ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా పనులు ఎలా మొదలుపెడతారు? అందుకే జనం ఆగ్రహించారు. తిరగబడ్డారు. ప్రభుత్వం ఇకనైనా ఫ్యాక్టరీ మంజూరు అనుమతులను వెంటనే రద్దు చేయాలి.

### పాలమూరు భూములపై పగ ఎందుకు?

**కురవ పల్లయ్య, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు, గద్వాల జిల్లా కోఆర్డినేటర్**



రైతులను రిమాండ్ చేయడం దుర్మార్గం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలమూరు భూములపైన పగ ఎందుకు..? నీవు పాలమూరు బిడ్డవు కాదా..! కార్పొరేట్ కంపెనీ ఈథనల్ ఫ్యాక్టరీ యజమాన్యంతో సర్కార్ కుమ్మక్కైంది. అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ మౌనం వెనుక మతలబు ఏమిటి? రద్దు చేయిస్తామనే మాట ఎటుపోయింది? నేతల ప్రమేయం లేకుండా పనులు సాగుతాయా?

### ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య ధోరణే కారణం : ఎమ్మార్పీఎస్



ఎమ్మెల్సీచల్లా, ఎంఎల్ఏ, మాజీఎంఎల్ఏ సంపత్ కుమార్ నిర్లక్ష్య ధోరణియే ఈ ఘటనకు కారణం. వారు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేదు. నేడు అమాయక ప్రజలు జైళ్ల పాలవుతున్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వంలోనే అనుమతులు వొచ్చాయి, నన్ను ఓడించారని ఒకరు... మేము అధికారంలో లేమంటూ మరొకరు తప్పించుకొనే ప్రయత్నం చేశారు. ఈ సమస్యను రాజకీయ కోణంలో చూస్తున్నారు తప్ప మానవీయ కోణంలో ఆలోచించడం లేదు. అమాయక రైతులపై కేసును వెంటనే ఎత్తివేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకలభీమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పల్లెపాడు మస్తాన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ ఐజ రాజు మాదిగ డిమాండ్ చేశారు.

### జీవన్మరణ వచ్చినప్పడే పాలకుల రంగు బయట పడుతుంది

**పాలమూరు అధ్యయన వేదిక ఘాటు విమర్శ**



అసలైన జీవన్మరణ సందర్భం వచ్చినప్పుడే పాలకుల, రాజకీయపార్టీల, నాయకుల రంగు బయట పడుతుందని పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా, జిల్లా కోకన్వీనర్ హనుమంతు మీడియా సమావేశంలో ఖండించారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక ప్రజా ఉద్యమం పై అమలవుతున్న దమనకాండాను అనుభవిస్తున్నప్పుడు పోరాడే ప్రజలకు అర్థమైందన్నారు. చుట్టూ అనేక గ్రామాల ప్రజల ప్రశాంతంగా జీవించే హక్కుకు ముప్పు కలిగించే అత్యంత ప్రమాదకర విష రసాయనాలు విడుదల చేసే ఇథనాల్ ఫాక్టరీని నిర్మించేలేదన్నారు. 8 నెలలుగా శాంతియుతంగా ఉద్యమిస్తున్న ప్రజల న్యాయబద్ధమైన ఆందోళనలకు ప్రజాస్వామిక వాదులంతా అండగా నిలవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ గుండాలా హింసాత్మాక దాడులు తిప్పి కొట్టే ఉద్యమానికి రాజ్యాంగ బద్ధ న్యాయపోరాటానికి పార్లమెంటరీ పార్టీలన్నీ సంసిద్ధమవడం ద్వారా తమకు ఓటేసి గెలిపించే ప్రజలను ఆదుకోవడంలో తమ బాధ్యతను నిరూపించుకోవాలనీ, కార్పొరేట్ కంపెనీల ముడుపులకు మరిగి ప్రజలు చేస్తున్న నిజాయితీ పోరాటాలకు ద్రోహం చేస్తే గ్రామీణ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. చరిత్రలో హీనులుగా మిగలక తప్పదని హెచ్చరిస్తూ, దాడులకు పాల్పడిన గుండాలను శిక్షించాలన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పరిసర గ్రామాల వేలాది ప్రజలకు రక్షణ కల్పించి, విషతుల్య రసాయనాలను విరజిమ్మే ఇథనాల్ ఫ్యాక్టరీ ని వెంటనే శాస్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ములుగులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ

- **క్యాబినెట్ కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క**



**ములుగు ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి) :** ములుగు జిల్లా ఇంచర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం 12 ఎకరాలు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా పరిసర ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగు తో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వెనకబడ్డ జిల్లా ములుగు పారిశ్రామికీకరణకు క్యాబినెట్ నిర్ణయంతో ముందడుగు పడిందని వెల్లడించారు. ములుగు జిల్లా అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, క్యాబినెట్ సహచరులందరికీ ములుగు జిల్లా ప్రజల పక్షాన మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

## వియత్నాంలో వేగంగా బైకు నడుపుతూ గోడకు ఢీ

- **ప్రమాదంలో ఆసిఫాబాద్ మెడికల్ విద్యార్థి మృతి**
- **విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**

**ఆదిలాబాద్, జూన్5 (జనంసాక్షి) :** వియత్నాంలోని కాన్ థో నగరంలో జరిగిన ఓ ప్రమాదంలో తెలంగాణకు చెందిన విద్యార్థి మృతిచెందాడు. మృతుడిని కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన అర్షిద్ అశ్రిత్‌గా అక్కడి అధికారులు గుర్తించారు. అర్షిద్ అక్కడ ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో అర్షిద్ నడిపిన బైకు వేగంగా రావడంతో అది అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాద సమయంలో అతనితోపాటు ఉన్న అతని స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ వేగంగా వెళుతుందని, అదుపుతప్పి నేరుగా గోడను ఢీకొనడంతో ఇద్దరూ పైకి ఎగిరిపడిన దృశ్యాలు దగ్గరలోని సిసిటివీ కెమెరాలో రికార్డయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోలో మొదట ఓ ప్రశాంతంగా ఉన్న వీధి కనిపిస్తుంది. అలా ఉన్న సమయంలో రోడ్డుపై వేగంగా వచ్చిన ఓ బైకు గోడను చాలా గట్టిగా గుద్దుతుంది. ఢీకొట్టే వేగం ఎంతగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, ఢీ కొట్టిన తర్వాత ఇద్దరూ గాల్లోకి ఎగిరిపోతూ కనిపించారు. ఇకపోతే మృతి చెందిన అర్షిద్ తల్లిదండ్రులు అర్జున్, ప్రతిమలు ఆసిఫాబాద్‌లో బట్టల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వారి కుటుంబంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాదకర సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు స్పందించారు. మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబానికి సంతాపం తెలియజేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించే ప్రక్రియ వేగంగా జరగాలంటూ విజ్ఞప్తి చేశారు.

## సౌదీలో గుండెపోటుతో బిఆర్ఎస్ కార్యకర్త మృతి

- **కెటిఆర్ చొరవతో సొంతూరుకు మృతదేహం రాక**

**హైదరాబాద్, జూన్5 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసానిచ్చే కేటీఆర్, దేశం కాని దేశంలో గుండెపోటుతో మరణించిన కార్యకర్త మృతదేహాన్ని కుటుంబసభ్యుల చెంతకు చేర్చడంలో అండగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకర్గంలోని హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యకు బీఆర్ఎస్ పైనా, కేసీఆర్ పైనా అంతులేని అభిమానం. ఓవైపు గులాబీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే బతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకునేవారు. సాగుబడి కష్టంగా మారడంతో సొంతూర్లో ఉండలేక బతకుదెరువు కోసం సంవత్సరం క్రితం సౌదీ అరేబియాకు వెళ్ళారు. దురదృష్టవశాత్తు గత నెల 27 నాడు తీవ్రమైన గుండెపోటు– రావడంతో అక్కడే చనిపోయారు. సౌదీలో ఉండే కఠిన నిబంధనలతో మృతదేహాన్ని సొంతూరుకు రప్పించడంలో కుటుంబసభ్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.

## ఎసిబికి దొరికిపోయిన ఆర్ఐ

**నిర్మల్, జూన్5 (జనంసాక్షి) :** కొత్త ఇంటి నిర్మాణం కోసం అసెస్మెంట్ నెంబర్ కేటాయించ డానికి సంబంధిత ఇంటి యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేసిన ఆర్ఐ ఎసిబికి దొరికిపో యాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షోయబులు ఇంటి నిర్మాణం కోసం యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ఎసిబిని సంప్రదించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా వారిద్దరిని ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370